తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కర్నూలు  fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-10-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 252 పేజీలు: 10+4 వెల: 6.50

దీపావళికి అయోధ్యలో 2 లక్షల దీపాలు 5లో

ఒడిశాలో ప్రభుత్వ భవనాలకు 'కాషాయం'

# డిసెంబర్‌లో విశాఖ రైల్వేజోన్

## శంకుస్థాపన చేయనున్న ప్రధాని మోడీ

## పోలవరం తొలిదశ పూర్తికి ఆమోదముద్ర

## 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి స్థాయిలో సహకారం లభిస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రపంచ బ్యాంకు ద్వారా నిధుల సమకూర్చడానికి పోలవరం తొలిదశ పనులు పూర్తి చేయడానికి ఇప్పటికే ఆమోదముద్ర ను కేంద్రం వేసిందన్నారు. విభజన హామీల్లో ముఖ్యమైన రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం నిర్మాణానికీ అంగీకరించింది. డిసెంబరులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా విశాఖపట్నంలో దీనికి శంకుస్థాపన జరగనుంది. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీయే కూటమి ఎంపీలతోను, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రుల సమావేశంలో మాట్లాడారు. ఈ వాగ్దానాలు తక్షణ అమలు కోసం. కేంద్రంపై వత్తిడి తేవాలని సూచించారు. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆయా శాఖల మంత్రులు, అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. చంద్రబాబు అమరావతి, పోలవరం నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వ సాయం, వైజాగ్ స్టీల్ ప్లాంట్ సమస్యకు శాశ్వత పరిష్కారం ఇటీవల సంభవించిన వరదల కారణంగా జరిగిన నష్టాన్ని సరిదిద్దడానికి కేంద్ర సాయం గురించి చర్చించారు. కేంద్రప్రభుత్వ వికసితభారత్-2047విజన్ డాక్యుమెంట్ >>2



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీకి జ్ఞాపికను అందచేస్తున్న సిఎం చంద్రబాబు



## పోలవరానికి రూ.2800 కోట్ల నిధులు విడుదల చేసిన కేంద్రం 2లో

## అమరావతికి అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ 2లో





# హర్యానా మళ్లీ బిజెపిదే

## 48 సీట్లతో మూడోసారి అధికారంలోకి

## 37 సీట్లతో సరిపెట్టుకున్న కాంగ్రెస్

## జెకెలో కూటమి ఆధిక్యం

## నేషనల్ కాన్ఫరెన్స్‌కు 42, కాంగ్రెస్‌కు 6

## 26 స్థానాలకే బిజెపి పరిమితం

## సిఎంలుగా మళ్లీ నాయబ్‌సింగ్, ఒమర్‌లే

| రాష్ట్రం | బిజెపి | కాంగ్రెస్ | ఐఎన్ఎల్డీ | జెజెపి | ఆప్ | ఎన్‌సి | పిడిపి | ఇతరులు |
|---|---|---|---|---|---|---|---|---|
| హర్యానా | 48 | 37 | 2 | | | | | 3 |
| జమ్ముకాశ్మీర్ | 29 | 6 | | | 1 | 42 | 3 | 9 |

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ఎన్నికలు జరిగిన రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తారుమారయ్యాయి. హర్యానాలో ఇండియా కూటమికే అధికారం అని ప్రత్యేకంగా ఢంకా బజాయించి మరీ చెప్పిన సర్వేలకు హర్యానా ఓటర్లు చెక్‌పెట్టారు. అలాగే జమ్ముకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమిదే అధికారం అని చెప్పింది. అయితే జమ్ములో గతంకంటే బిజెపి అనూహ్యంగా బలం పెంచుకుని 29స్థానాల్లో గెలిచింది. జమ్ములో కాంగ్రెస్ పార్టీకి పట్టుబాగా పెరిగిందనిఅత్యధికస్థానాలు వస్తాయని భావించినా జమ్ముకాశ్మీర్‌ప్రజలు 370వ అధికరణం రద్దుపై తీవ్ర ఆగ్రహాన్ని తమ ఓట్లరూపంలో వెలిబుచ్చారు. కాశ్మీరీ పండిట్లు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా ఆపార్టీకి అంతగా కలిసిరాలేదు. పైగా కేంద్రపాలనలో ఉన్న జమ్ముకాశ్మీర్‌లో మిలిటెంట్లపేరిట అక్రమ అరెస్టులని ప్రతిపక్షాలుచేసిన ప్రచారం బిజెపిని దెబ్బతీసిందనే చెప్పాలి. మొత్తం 90 స్థానాలుంటే గవర్నర్ కోటాలో ఐదు నామినేటెడ్ స్థానాలు కూడా ఉన్నాయి. మ్యాజిక్ ఫిగర్ 48 కాగా ఎన్సీ, కాంగ్రెస్ కూటమి ఆ ఫిగర్ దాటేసింది. సిపిఎం ఒకస్థానం దక్కించుకోగా ఆమ్ ఆద్మీపార్టీకూడా జమ్ముకాశ్మీర్‌లో బోణీ చేసింది. దోడా అసెంబ్లీ స్థానంనుంచి ఆప్ అభ్యర్థి మెహరాజ్ మాలిక్ గెలుపొందారు. ఇక జమ్ముకాశ్మీర్ తదుపరి ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లాప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆయన తండ్రి మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా స్వయంగా సీఎం అభ్యర్థిని ప్రకటించారు. మరోపక్క నిర్ణయాత్మకంగా నిలుస్తామని ప్రకటించిన పిడిపి కేవలం మూడు సీట్లకే పరిమితం అయింది. బ్రిజ్‌బెహరా స్థానంనుంచి పోటీ చేసిన పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ కూడా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇక హర్యానాపరంగా చూస్తే అనూహ్యంగా బిజెపి దూసుకు >>2

# భౌతికశాస్త్రంలో ఇద్దరికి నోబెల్

## అమెరికా, కెనడాకు చెందిన జె.హోప్‌ఫీల్డ్, హింటన్‌కు అత్యున్నత పురస్కారం



జె.హోప్‌ఫీల్డ్



హింటన్

స్టాక్‌హోం, అక్టోబరు 8: భౌతిక శాస్త్రంలో విశేష కృషిచేసినందుకు ఈ ఏడాది ఇద్దరికి నోబెల్ బహుమతి లభించింది. జాన్ జె హోప్‌ఫీల్డ్, జెఫ్రీ, ఈ హింటన్‌లు ఈ పురస్కారం అందుకోనున్నారు. ఆర్టిఫిషియల్ న్యూరల్‌నెట్‌వర్క్ లతో మెషిన్‌లెర్నింగ్ ఆవిష్కరణలకు ఈ అత్యున్నత పురస్కారం వరించింది. స్టాక్‌హోంలో ఉన్న కరోలిన్స్కా ఇన్‌స్టిట్యూట్‌లోని నోబెల్ బృందం ఈ పురస్కారాలు ప్రకటించింది. గత యేడాది భౌతిక శాస్త్రంలో ఈ పురస్కారం ముగ్గురిని వరించింది. పరమాణువుల్లోని ఎలక్ట్రాన్ల కదలికలను శోధించిన ఫ్రాన్స్ శాస్త్రవేత్త పియర్‌అగోస్తి, >>2

# 14 నుంచి పల్లె పండుగ

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. గ్రామాల్లో మంచిరోడ్లు, విద్యుత్తు సదుపాయాలు, ఆధునీక సాంకేతికత, అంతర్జాలం వంటి కీలక సదుపాయాలుంటాయన్నారు. ప్రతి గ్రామంలో పట్టణాలకు దీటైన సదుపాయాలుంటాయన్నారు. ఆయన మంగళవారం. కలెక్టర్లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర సచివాలయం నుంచివీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తుంచిన ఆయన వివిధ జిల్లాల కలెక్టర్లు జిల్ల ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ నెల 14వ తేదీ నుంచి రాష్ట్రంలోని పంచాయతీల్లో నిర్వహించే పల్లెపండుగ కార్యక్రమంపై కీలక సూచలను చేశారు. కాగా ప్రతిగ్రామంలో అభివృద్ధి పనులు సత్వరమే మొదలుపెట్టాలని కూటమి పాలన మొదలుపెట్టాక పంచాయతీలకు నిధుల సమస్య లేకుండా చేశామని ఇప్పటికే పవన్ కల్యాణ్ స్పష్టం చేసిన విషయం విదితమే పాలన మొదలైన తొలి వంద రోజుల్లోనే 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1987 కోట్లు, ఎన్ఆర్ ఈజీఎస్. ద్వారా రూ.4500 కోట్లు నిధులు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించినందున నిధుల సమస్య ఉత్పన్నం కాదన్నారు. అక్టోబర్ 14 వ తేదీ నుంచిన ప్రతి పంచాయతీలో అభివృద్ధి పనులను మొదలు పెట్టాలని అధికారులను గతంలోనే ఆదేశించారు. గ్రామ సభలలో ఆమోదించిన పనులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే పనుల ప్రారంభం గురించి ఈ సమావేశంలో చర్చించారు. 13326 పంచాయతీల్లోనూ ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారని, ఆ మేరకు చేపట్టే పనులు పని దినాల వివరాలను అధికారులు తెలిపారు. ఇక ఈ నెల 14వతేదీ నుంచి వారం రోజులపాటు పనుల ప్రారంభాన్ని ఒక పండగలా చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. 20వ తేదీ వరకూ పంచా యతీల్లో పనుల ప్రారంభానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేసారు. ఫార్మ్‌పాండ్లు, గోకులాలు ఏర్పాటుకు అధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. నాణ్యతా ప్రమాణా లతో రూఫ్ టాప్ హార్వెస్టింగ్ కట్టడాలను నిర్మించాలన్నారు. ఇప్పటికే ప్రారంభించిన పనుల్లో భాగంగా సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, బిటీ రోడ్లు సంక్రాంతి నాటికి పూర్తి చేసి మళ్ళీ ఘనంగా పల్లె పండుగ నిర్వహించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్, కమీషనర్ కృష్ణ తేజ తదితరులు పాల్గొన్నారు.

**బాలికపై అఘాయిత్యం అమానుషం:** పిఠాపురం పట్టణానికి చెందిన మైనర్ బాలికపై మాధవపురం చెత్త డంపింగ్ వద్ద నిన్న సాయంత్రం అఘాయిత్యం జరిగిందని తెలిసి చాలా బాధ కలిగింది. ఆ సమయంలో అప్రవిత్తమైన స్థానికులు నిందితుణ్ణి పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో ఈ అఘాయిత్యం వెలుగులోకి వచ్చింది. లేనిపక్షంలో నిందితుడు తప్పించుకోవడానికి ఆస్కారం కలిగేది. ఈ >>2



## గ్రామసీమల సంపూర్ణ అభివృద్ధికి వినూత్న కార్యక్రమం

## కలెక్టర్లకు డి.సిఎం పవన్ కీలక సూచనలు



సుంకర జ్యోత్స్న (ఫైల్)

# న్యాయవాదుల విహార యాత్రలో విషాదం

## సుంకర జ్యోత్స్న మృతి

## మరో 11 మందికి తీవ్రగాయాలు

**విజయవాడ క్రైం, అక్టోబరు 8, ప్రభాతవార్త:** న్యాయవాదుల విహారయాత్రలో పెను విషాదం చోటు చేసుకుంది. సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ భార్య గుళ్ళపల్లి జ్యోత్న బస్సు ప్రమాదంలో మృతి చెందారు. ఈ ఘటనలో సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్ర ప్రసాద్‌తో పాటు మరో 10 మందికి గాయాల య్యాయి. ఐలు జాతీయ నాయకులుగా పనిచేస్తున్న సుంకర రాజేంద్రప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మహిళా >>2



మంగళవారం గరుడ వాహనసేవకు విచ్చేసిన అశేష భక్త జనం

# 'గరుడ'వీక్షణకు లక్షల్లో భక్తులు

## పద్మవ్యూహంలా మారిన తిరుమల

**తిరుమల, అక్టోబరు 8 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం గరుడాద్రిపై కొలువైన తిరుమల శ్రీవేంకటేశ్వరుని గరుడవాహనసేవ వీక్షణకు అశేషభక్తజనం విచ్చేశారు. మంగళవారం ఉదయం నుండే ఎటుచూసినా భక్తులు తండోపతండాలుగా చేరారు. వేంకటాచలంలో వేంకటపతికి జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో ఐదవ రోజు రాత్రి గరుడవాహనసేవ పవిత్రత, విశిష్టతతో కూడుకుంది. ఈ గరుడవాహనాన్నివీక్షిస్తే ముల్లోకాల్లో భక్తుల పాపాలు పటాపంచలవుతాయని పురాణవిశ్వాసం. మధ్యాహ్నం 12గంటలకే తిరుమల, ఆలయ మాఢవీధులు పద్మవ్యూహంలా మారిపోయాయి. భారీ సంఖ్యలో భక్తులు రావడంతో మాఢవీధులు గ్యాలరీలు నిండిపోవడం...ఆపై వచ్చిన భక్తులు రోడ్లపైనే తిరుగుతూ కనిపించారు. ఆర్టీసి బస్టాండు నుండి ఆనందనిలయంవరకు చేరుకునే కల్యాణకట్ట, ఆస్థానమండపం, రాంభగీచా, ఎస్వీమ్యూజియం మార్గాల్లో గేట్లన్నీ మధ్యాహ్నానికే మూసివేశారు. ఎటుచూసినా తాళాలు వేసిన గేట్లు భక్తులకు కనిపించడంతో ఎటువెళ్ళాలో తెలియక సతమతమయ్యారు. రాంభగీచా అతిధిగృహాల్లో బసచేసిన భక్తులు, కళాబృందాలు, మీడియాప్రతినిధులు ఎక్కడికక్కడే బందీలుగా మారారు. తిరుమలకొండ ఎటుచూసినా బందీఖానాలా మార్చేశారు. గ్యాలరీలోకి వెళ్లే భక్తులు ఆయా నిర్ధేశిత >>2





మంగళవారం న్యూఢిల్లీలో బిజెపి కార్యాలయం వద్ద బిజెపి కార్యకర్తల సంబరాల దృశ్యం

# హర్యానా మళ్లీ బిజెపిదే

>> వచ్చింది. ఏకైక అతిపెద్ద పార్టీగా 48 స్థానాలు గెలుచుకుంది. వెంటవెంటనే గట్టిపోటీ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీ 37 స్థానాలకే పరిమితి అయింది. ఎ్నకల్లో మాజీ ఉపప్రధాని దేవీలాల్ స్థాపించిన ఐఎన్ఎల్డీ రెండుస్థానాలకే పరిమితం అయింది. కాగా ఇతరులు మూడుస్థానాల్లో గెలిచినా ఆమ్ ఆద్మీపార్టీ హర్యానాలో అన్ని స్థానాలకు పోటీచేసినా ఒక్కటి కూడా బోణీచేయలేకపోయింది. హర్యానాలో ఎన్నికలు ప్రకటించినప్పటినుంచే బిజెపి తన వ్యూహాలను అమలుచేసింది. స్థానిక నాయకత్వానికే పెద్దపీటవేస్తూ పూర్తిస్వేచ్ఛనిచ్చింది. ఇపుడు దేశంలో 13వ రాష్ట్రంగా హర్యానా బిజెపి చేతికి చిక్కింది. బిజెపి ఇచ్చిన ఎన్నికల హామీలపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది. ఒబిసి వర్గానికి చెందిన నాయిబ్‌సింగ్ సైనీకి సీఎం పదవి ఇవ్వడం కూడా ఆసామాజికవర్గాల ఓట్లు రాబట్టింది. మహిళలకు ప్రాధాన్యతనిచ్చి ఆవర్గాలను ఆకర్షించింది. అగ్నివీర్‌లకు ప్రభుత్వ ఉద్యోగాల్లో పదిశాతం రిజర్వేషన్లు ప్రకటించడం, 24 పంటలకు గిట్టుబాటుధరలను ప్రకటించడం వంటివి ప్రభుత్వ వ్యతిరేకతను పూర్తిగా తగ్గించేసాయి. అంతేకాకుండా అగ్నివీర్‌లకు సరళీకృత బ్యాంకురుణాలు ఇస్తామని, సిఫారసులతో ఉద్యోగాలుఇచ్చే వ్యవస్థకు చెల్లుచీటీ అని చెప్పడంతో యువత, క్రీడారంగం మొత్తం బిజెపివైపు నడిచింది. నీరజ్‌చోప్రాతోనే హర్యానా క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహానికి యువ క్రీడాకారులంతా కమలంవైపు నడిచారు. దీనితో అనూహ్యంగా హర్యానాలో మూడోసారి గెలిచి బిజెపి హ్యాట్రిక్ సాధించింది. మరోసారి నాయిబ్‌సింగ్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టనున్నట్లు ఆపార్టీ సంకేతాలువదిలింది.

# న్యాయవాదుల విహార యాత్రలో విషాదం

>> సామాజిక సమస్యలపై నిరంతరం పనిచేసే జ్యోత్న విద్యార్థి దశ నుండి చురుగ్గా ఉద్యమాల్లో పనిచేశారు. మహిళా సంఘంలో నగరంలో అనేక సంవత్సరాల పాటు పనిచేసారు. సారా ఉద్యమం,మహిళలపై వేధింపులకు వ్యతిరేకంగా మహిళలను సమీకరించలో కృషి చేశారు. మహిళా న్యాయ సలహా సంఘాన్ని కూడ ఏర్పాటు చేసి మహిళలెదుర్కొంటున్న న్యాయమైన సమస్యలకు ఆమె తన వంతు సహకారం అందించేవారు.అమరావతి బాలోత్సవం ప్రారంభం నుండి ఇప్పటి వరకు పిల్లల పండుగ నిర్వహణలో ఆమె కీలక పాత్ర పోషించేవారు. తరుణీ తరంగాలు ద్వారా మహిళా ఫెస్టల నిర్వహణలో స్టెప్ ఎ హెడ్ ఫర్ ఈక్వాలిటీ సంస్థ ఏర్పాటు చేసి దానికి అధ్యక్షురాలిగా వ్యవహరించారు. ఐద్వా విజయవాడ సిటీ అధ్యక్షురాలిగా కూడ ఆమె పనిచేశారు. సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తున్న తరుణంలో జ్యోత్నతో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. వీరిద్దరు వివాహం చేసుకున్నారు. వివాహం అయిన తర్వాత జ్యోత్న విజయవాడ ఐద్వా సిటీ అధ్యక్షులుగా,రాష్ట్ర కమిటీ సభ్యులుగా పనిచేశారు. చిన్నప్పటి నుండి వామపక్ష భావాలతో మమేకమైన ఆమె నిరంతరం మహిళా సమస్యలపై,సామాజిక అంశాలపై మహిళా సాధికారత కోసం కృషి చేశారు. రాజస్థాన్‌కు బెజవాడ న్యాయవాదులు సుమారు 80 మంది బెజవాడ బార్ అసోసియేషన్ నుండి రెండు బస్సుల ద్వారా రాజస్థాన్ రాష్ట్రం లోని పలు ప్రాంతాల,విహారయాత్రలకు వెళ్ళి మంగళవారం ఉదయం తెల్లవారుజామున రాజస్థాన్ రాష్ట్రం లోని జోథ్‌పూర్ హైవేపై సుమారు 3.30 గంటలకు బస్సు ఆగి ఉన్న ట్రక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో జ్యోత్న అక్కడికక్కడే మృతి చెందారు. ఆమె భర్త అయిన సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్‌తో పాటు మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరు జైపూర్ దగ్గర లోని బార్విలో చికిత్స పొందుతున్నారు.ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. బుధవారం ఉదయం విమాన మార్గం ద్వారా విజయవాడకు చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో పలువురు సిపిఎం నాయకులు,సీనియర్ జూనియర్ న్యాయవాదులు సుంకర రాజేంద్రప్రసాద్ ఇంటికి చేరి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# డిసెంబర్‌లో విశాఖ రైల్వేజోన్

>> రూపొందిస్తున్నామని ప్రధానితో చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం శతవసంతాలు నిర్వహించుకునే 2047నాటికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయికి, తలసరి ఆదా యాన్ని 43 వేల డాలర్ల స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ లక్ష్య సాధనం కోసం కేంద్రం నుంచి తగిన సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థి తులు ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. రాష్ట్రాభివృద్ధికి అతి ముఖ్యమైన జాతీయ రహదారులు ప్రాజెక్టులను మంజూరు చేయాలని కోరారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజనను ఆంధ్రప్రదేశ్‌లో మరింత మందికి విస్తరించేందుకు వీలుగా చేయూతనందించాలని విజ్ఞప్తి చేశారు రాజధాని అమరావతిలో మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు సాయంచేయడానికి ప్రధాన సానుకూలంగా స్పందించినట్లు సీఎం ఓ సోమవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ నైపుణ్యాలు, డిజిటల్ అక్షరాస్యత పెంపొందించడానికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏర్పాటు చేయండి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సెమీకండక్టర్ పరిశ్రమలను ఏపీకి రప్పించడానికి అనుకూలమైన వాతావరణం కల్పించండి. ఉన్నతశ్రేణి ఉద్యోగాల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల వాటా పెంచడానికి వీలుగా ఫ్యాబ్రికేషన్ సౌకర్యాలను ఏపీకి తీసుకురండి . అంతర్జాతీయ సౌజన్యంతో రాష్ట్రం లో డేటా రాయబార కార్యాలయం ఏర్పాటు చేయండి. డ్రోన్, సీసీటీవీ టెక్నాలజీలను ప్రోత్సహించే విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని స్టార్టప్‌లకు మద్దతివ్వండి. 2034 కల్లా పేదరికం లేని రాష్ట్ర లక్ష్యాన్ని చేరుకోవడానికి మీ శాఖపరంగా చేయూతనివ్వండి అని మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# పోలవరానికి రూ.2800 కోట్ల నిధులు విడుదల చేసిన కేంద్రం

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రూ.2800కోట్ల నిధుల విడుదల చేసింది. ఒక విధంగా ఇది ఏపీకి మంచిక బురు.ఏ పద్దు కింద ఈ మొత్తాన్నివిడుదల చేసిందో స్పష్టమైన సమాచారం రాలేదు. పాత బిల్లుల రీయింబర్స్‌మెంట్ కింద రూ.800 కోట్లు, అడ్వాన్సుగా పనులు చేపట్టేందుకు రూ.2000 కోట్లు ఇచ్చినట్లుగా ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. 2014 లో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం నిధులు రీయింబర్స్ చేస్తూ వస్తోంది. అంటే తొలుత రాష్ట్రప్రభుత్వం నిధులు, ఖర్చుచేసి పనులు చేయిస్తే ఆ బిల్లులు పంపించాక కేంద్ర పరిశీలించి దశల వారీగా నిధులు విడుదల చేస్తూ వస్తోంది. జగన్ ప్రభుత్వంలోనూ అడ్వాన్సుగా నిధులు ఇవ్వాలని పదేపదే కోరినా ఆ ప్రయత్నాలు ఫలించలేదు . అడ్వాన్సుగా ఇచ్చేందుకు తొలిసారిగా అంగీకారం మోదీ ప్రభుత్వం ఆ మాట నిలబెట్టుకుంది. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రాజెక్టు సాకారం దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. రూ.30436 కోట్లతో ప్రాజెక్టు కొత్త డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వం నెల రోజుల కొందటే ఆమోదించింది. దీంతో గతంలో ఇచ్చిన నిధులు పోనూ రూ.12157 కోట్లు కేంద్రం నుంచి అదనంగా పొందేందుకు వీలు చిక్కింది. తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించి ఈ నిధులు అడ్వాన్సుగా ఇచ్చేందుకు అంగీకరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.6వేల కోట్లు వచ్చే ఏడాది రూ.6157 కోట్లు మంజూరు చేసేందుకు కేంద్ర పచ్చజెండా ఊపింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లోనే రూ. 7 వేల కోట్ల వరకు అవసరమని పోలవరం అధికారులు చెబుతున్నారు. పోలవరంలో చేసిన పనులకు సంబంధించి కేంద్రం నుంచి రూ.1615.47కోట్ల బకాయిలు రాష్ట్రానికి రావాల్సి ఉంది.అయితే ప్రభుత్వం రూ.1615.47 కోట్ల విలువైన పనులు చేసినప్పటికీ అందులో కాంట్రాక్టులు చెల్లించిన మొత్తం రూ.800 కోట్లే , పైగా పాత డీపీఆర్ ప్రకారం ఆ నిధులు ఇచ్చేందుకు నిధులు తీసుకునేందుకు వెసులుబాటు కలిగింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చెల్లించి,బిల్లులు కూడా సమర్పించిన రూ.800కోట్లు రీయింబర్స్ చేసినట్లు తెలుస్తోంది.అలాగే రూ.2000కోట్లు తక్షణమే అడ్వాన్స్‌గా కావాలని అడిగినందున ఆ మొత్తం ఇచ్చి ఉంటారని పోలవరంఅధికారులుభావిస్తు న్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ప్రారం భమయ్యాక కేంద్రం ఇంత వేగంగా నిర్ణయాలు తీసుకోవడం, నిధులు మంజూరుకావడం ఇదే తొలిసారని జలవనరులశాఖ అధికారులు చెబుతున్నారు.

## రాజస్థాన్ ముఖ్యమంత్రితో మాట్లాడిన సీఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజస్థాన్ ముఖ్యమంత్రి బజన్ లాల్ శర్మతో ఫోన్‌లో మాట్లాడిన ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు. రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదానికి గురైన విజయవాడ నుంచి వెళ్లిన న్యాయవాదుల బృందం బస్సు. ప్రమాద ఘటనపై ఆ రాష్ట్ర సీఎంతో మాట్లాడిన చంద్రబాబు బాధితులకు అవసరమైన సాయం అందించాలని కోరిన సీఎం. ప్రమాదంలో విజయవాడకు చెందిన ప్రముఖ అడ్వకేట్ సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి జోత్స్న మృతి పలువురికి తీవ్ర గాయాలు. ఘటనపై రాజస్థాన్ సీఎంతో మాట్లాడి ప్రమాద బాధితులకు మెరుగైన సాయం అందించాలని కోరిన చంద్రబాబు. అడ్వకేట్లు తిరిగి ఇంటికి రావడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 437182
2nd Prize Rs.7000/- 66372
3rd Prize Rs.3500/-
00263 08136 14295 28673 50310
57731 67720 71687 80205 81961
4th Prize Rs.200/-
2155 2876 3022 4808 5227
8225 8315 8437 9176 9204
5th Prize Rs.100/-
2302 2662 3035 4185 4728
4751 7303 7503 9023 9901
6th Prize Rs.50/-
0027 1394 2763 4664 6749 8621
0083 1454 2766 4945 6959 8639
0385 1625 2843 5083 6974 8787
0465 1819 2874 5213 7043 8806
0534 1937 3211 5277 7218 8959
0542 2038 3417 5367 7275 9075
0650 2094 3453 5458 7378 9103
0742 2095 3651 5466 7383 9162
0743 2286 3696 5490 7404 9279
0930 2305 3812 5683 7762 9281
0945 2310 4080 5920 7764 9329
0946 2440 4107 5972 7819 9427
0954 2509 4112 5980 7959 9615
1097 2527 4279 5985 7967 9767
1179 2703 4301 6116 8005 9836
1329 2730 4313 6449 8056
1343 2750 4453 6747 8138

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 260292
2nd Prize Rs.7000/- 42615
3rd Prize Rs.3500/-
01514 20857 24749 48020 73357
73787 81873 84190 89920 95275
4th Prize Rs.200/-
1042 2786 2788 3318 4021
4107 6872 9050 9712 9950
5th Prize Rs.100/-
0263 1350 1750 2017 2484
2507 4003 5989 9001 9302
6th Prize Rs.50/-
0138 2131 3785 5600 7092 8136
0168 2160 3897 5632 7131 8184
0300 2198 3955 5754 7201 8269
0307 2363 4568 5792 7408 8398
0538 2369 4837 5851 7424 8436
0592 2377 4857 5912 7458 8858
0662 2672 4963 5990 7490 8864
0689 2779 4975 5992 7516 8983
0748 2840 5110 6073 7549 9248
1342 2855 5162 6091 7654 9714
1404 2911 5190 6135 7785 9727
1626 2926 5235 6239 7816 9732
1637 3098 5259 6422 7863 9754
1865 3248 5412 6779 7892 9802
1927 3503 5457 6913 7948 9831
1928 3538 5531 7020 8006
1933 3726 5554 7055 8110

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 296436
2nd Prize Rs.7000/- 93623
3rd Prize Rs.3500/-
01566 12055 21587 26215 27925
36136 38551 43722 66794 74232
4th Prize Rs.200/-
0452 2136 2938 3253 3387
3630 4780 7287 8706 8959
5th Prize Rs.100/-
1016 2890 3256 4939 6104
6269 7883 8569 8801 9918
6th Prize Rs.50/-
0157 2552 4480 6261 7662 8537
0182 2582 4622 6350 7713 8576
0245 2691 4965 6454 7894 8682
0274 2795 5069 6571 7896 8732
0393 2885 5074 6787 7903 8827
0449 3063 5249 6831 7908 9032
1188 3294 5292 6925 7934 9041
1330 3529 5401 7102 8087 9070
1366 3606 5407 7128 8090 9276
1586 3897 5478 7163 8128 9358
1836 3971 5565 7207 8171 9546
1939 4013 5581 7266 8283 9638
1974 4161 5625 7310 8323 9750
2002 4305 5716 7566 8363 9784
2301 4318 5961 7603 8416 9917
2319 4334 6015 7629 8419
2422 4417 6138 7658 8494

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 647945
2nd Prize Rs.7000/- 38292
3rd Prize Rs.3500/-
10488 15657 17205 41030 50053
51604 56543 62899 77063 79166
4th Prize Rs.200/-
0979 2769 3407 3630 6241
6961 8134 8648 8662 8680
5th Prize Rs.100/-
0289 0360 4325 4803 4995
5235 7596 7732 9366 9681
6th Prize Rs.50/-
0005 1838 3721 5284 7309 8813
0035 1863 3790 5304 7466 8856
0050 1943 3841 5481 7578 8881
0155 2187 3936 5497 7585 8924
0269 2262 4057 5549 7633 9091
0308 2418 4132 5565 7803 9184
0980 2425 4266 5605 7906 9467
1027 2459 4373 5745 7982 9504
1343 2556 4491 5852 8072 9508
1363 2602 4507 5929 8097 9525
1482 2685 4797 6160 8238 9600
1512 2856 4843 6327 8392 9751
1643 3106 4961 6643 8520 9783
1774 3175 4962 6702 8728 9966
1801 3316 5029 7033 8740 9969
1826 3366 5193 7050 8772
1827 3443 5232 7195 8784

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 664366
2nd Prize Rs.7000/- 34199
3rd Prize Rs.3500/-
02204 02530 22567 51736 55383
63685 66411 70953 81384 93941
4th Prize Rs.200/-
0308 0336 1540 3460 4849
5784 6576 7046 7632 8994
5th Prize Rs.100/-
2334 2901 3062 4330 6331
6364 7380 7649 8376 9210
6th Prize Rs.50/-
0050 2115 3440 5522 7207 8807
0407 2199 3649 5593 7269 8930
0464 2256 3744 5615 7402 9026
0494 2385 3789 5927 7541 9087
0911 2515 3795 5972 7874 9147
0924 2618 3811 6061 7959 9227
1049 2632 3848 6088 8071 9300
1197 2724 3935 6237 8089 9457
1261 2729 4304 6243 8385 9611
1319 2769 4372 6545 8516 9645
1395 2957 4742 6551 8578 9659
1452 3099 4822 6689 8605 9701
1499 3133 5010 6791 8622 9748
1586 3176 5163 6886 8687 9837
1619 3327 5229 7028 8744 9910
1697 3384 5333 7055 8747
1912 3419 5502 7167 8793

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 513181
2nd Prize Rs.7000/- 87834
3rd Prize Rs.3500/-
01705 02323 19865 24298 32390
59211 79045 90524 95524 97351
4th Prize Rs.200/-
2309 3891 6173 6346 7950
8029 8663 8878 8954 9316
5th Prize Rs.100/-
0167 1255 2416 3194 3275
4588 5521 5918 8309 9387
6th Prize Rs.50/-
0195 1392 2866 4181 6124 8054
0306 1448 2969 4199 6214 8596
0381 1609 3064 4202 6280 8616
0433 1954 3312 4293 6415 8667
0463 2044 3487 4408 6418 8738
0726 2073 3513 4501 6552 8798
0839 2103 3545 4665 6682 8886
0849 2152 3632 4765 6985 8959
0882 2176 3663 4942 7104 9154
1047 2263 3688 5358 7211 9270
1106 2284 3791 5435 7217 9471
1122 2312 3974 5538 7338 9497
1210 2462 3978 5794 7581 9501
1224 2696 4047 5863 7693 9612
1231 2701 4098 5993 7713 9932
1264 2753 4109 5999 7728
1325 2772 4169 6068 7980

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 425650
2nd Prize Rs.7000/- 22840
3rd Prize Rs.3500/-
01210 12517 34903 36638 37012
46185 50838 92749 98925 99366
4th Prize Rs.200/-
1134 2108 5719 5955 6466
6678 7753 8459 9574 9907
5th Prize Rs.100/-
1225 3988 4306 5102 5637
8227 8344 8357 8490 9787
6th Prize Rs.50/-
0100 2673 4606 6419 7626 8577
0158 2780 5094 6451 7660 8624
0291 2797 5139 6493 7722 8635
0448 2909 5155 6499 7820 8783
0585 2987 5430 6558 7822 9088
0594 3659 5479 6572 7840 9214
0770 3706 5508 6628 7868 9216
0884 3802 5510 6724 7964 9334
1010 3846 5580 6737 7974 9388
1117 4006 5640 6836 8129 9408
1147 4176 5701 6915 8226 9677
1565 4268 5863 6933 8307 9732
2078 4272 5907 6947 8320 9793
2381 4360 5944 7246 8432 9906
2398 4369 5960 7332 8447 9917
2544 4470 6289 7597 8470
2637 4543 6310 7598 8573

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 857332
2nd Prize Rs.7000/- 43171
3rd Prize Rs.3500/-
04359 09310 25494 32957 36301
41025 43303 46202 59728 69176
4th Prize Rs.200/-
0112 0269 1142 3995 5183
5762 8131 9046 9537 9593
5th Prize Rs.100/-
0261 0628 1552 3482 5157
6176 6207 7611 7761 9372
6th Prize Rs.50/-
0198 1729 3561 5267 7142 9126
0342 2247 3570 5333 7372 9168
0343 2296 3579 5453 7388 9190
0353 2369 3605 5620 7555 9300
0413 2569 3691 5693 7621 9322
0473 2668 3708 5750 7804 9389
0601 2811 3827 6162 7891 9538
0738 2888 4110 6220 7944 9539
0742 2948 4133 6258 7966 9559
0749 2984 4312 6294 8241 9645
0768 2998 4317 6296 8277 9675
0815 3002 4346 6311 8295 9746
1136 3039 4380 6380 8453 9791
1259 3207 4391 6404 8490 9885
1360 3245 4683 6754 8645 9965
1610 3333 4846 6811 8717
1696 3341 4904 7056 8940

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 174328
2nd Prize Rs.7000/- 25998
3rd Prize Rs.3500/-
01915 02453 13698 17914 26732
26792 38908 47283 78218 83566
4th Prize Rs.200/-
0565 1154 1328 1386 1564
4914 5166 7673 8710 8991
5th Prize Rs.100/-
0602 2248 3490 5292 5621
6625 7971 8349 9259 9333
6th Prize Rs.50/-
0007 1806 3024 4975 6052 8056
0081 1891 3097 5031 6066 8310
0097 1957 3184 5045 6315 8324
0320 2034 3215 5090 6322 8767
0393 2085 3260 5189 6590 8808
0429 2179 3295 5198 6618 8813
0437 2269 3346 5381 6662 8888
0453 2320 3597 5395 6825 9060
0909 2376 3858 5467 6845 9117
1109 2405 3860 5516 6857 9129
1246 2464 3929 5596 7012 9206
1332 2541 4018 5657 7197 9226
1354 2587 4236 5725 7256 9444
1391 2605 4313 5731 7639 9869
1431 2623 4401 5772 7732 9903
1546 2928 4432 5790 7756
1569 2997 4618 5872 7928

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 933799
2nd Prize Rs.7000/- 47968
3rd Prize Rs.3500/-
12619 13550 40706 58318 58715
65382 69730 79030 87375 99398
4th Prize Rs.200/-
0551 0598 1269 2089 2627
2767 4416 6244 6999 9174
5th Prize Rs.100/-
1355 1592 4506 4642 5526
5691 7557 8600 9678 9857
6th Prize Rs.50/-
0120 2536 3902 5007 6775 8743
0160 2549 3976 5162 6825 8867
0214 2564 4009 5197 7369 8983
0419 2604 4112 5361 7478 9090
0456 2765 4133 5371 7720 9141
0683 2840 4175 5485 7754 9190
0891 2926 4180 5716 7762 9211
0916 3032 4191 5734 7956 9234
0929 3051 4260 5767 8072 9258
1104 3106 4393 5902 8196 9323
1135 3295 4402 6268 8242 9388
1392 3313 4596 6384 8317 9424
1458 3470 4651 6406 8526 9443
1720 3496 4660 6518 8528 9444
2220 3644 4677 6528 8566 9815
2492 3788 4678 6642 8595
2514 3821 4821 6741 8680

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 321733
2nd Prize Rs.7000/- 46841
3rd Prize Rs.3500/-
16835 27458 39741 41232 54073
55937 68707 88808 91250 97766
4th Prize Rs.200/-
2380 2626 3334 3476 5031
5232 7675 7810 8453 9863
5th Prize Rs.100/-
1359 3416 3937 4716 6637
6765 8066 8345 8810 9010
6th Prize Rs.50/-
0074 2564 3637 5339 6746 8774
0314 2775 3731 5398 7052 9009
0349 2822 3801 5532 7072 9042
0362 2917 4400 5653 7153 9115
0657 2935 4416 5788 7259 9190
0828 2979 4449 5821 7343 9201
0846 3069 4530 5942 7421 9294
1030 3092 4589 6064 7579 9306
1161 3132 4647 6124 7631 9311
1279 3156 4761 6165 7732 9373
1487 3186 4808 6315 7831 9506
1784 3386 4839 6329 8013 9709
1879 3387 4994 6349 8222 9763
1910 3422 5023 6353 8241 9962
2067 3469 5173 6369 8365 9965
2498 3495 5257 6498 8573
2550 3618 5312 6616 8734

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 742124
2nd Prize Rs.7000/- 76593
3rd Prize Rs.3500/-
13560 15859 24868 39996 45902
54637 61210 63491 79945 86723
4th Prize Rs.200/-
0723 1186 4206 4926 4944
5727 6495 8301 8428 8533
5th Prize Rs.100/-
0769 1778 3222 5957 7090
7576 7885 8694 9087 9988
6th Prize Rs.50/-
0039 2198 4166 5843 7217 8558
0040 2405 4286 5934 7306 8685
0187 2764 4549 5956 7372 8831
0197 2801 4583 6036 7447 8952
0256 3170 4673 6037 7571 9021
0316 3189 4725 6194 7585 9262
0442 3396 4798 6207 7651 9276
0495 3447 4802 6255 7671 9327
0762 3653 4828 6300 7686 9462
0835 3681 4964 6430 7718 9517
1060 3729 5080 6457 7743 9635
1073 3960 5083 6539 7933 9669
1476 3977 5093 6561 8297 9778
1568 3981 5241 6710 8361 9947
1634 3998 5256 6738 8388 9991
1639 4086 5313 6846 8460
1642 4147 5479 7133 8499

# కేంద్ర మంత్రి కుమారస్వామితో చంద్రబాబు భేటీ

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రెండు రోజుల దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు వరుస సమావేశాలతో బిజీబిజీగా ఉన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయిన చంద్రబాబు తాజాగా కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో సమావేశమయ్యారు. దిల్లీలోని తన అధికారిక నివాసానికి వచ్చిన కేంద్రమంత్రిని చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. సెయిల్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనంపై కీలక చర్చ జరిగినట్లు తెలుస్తోంది.



మంగళవారం కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ కార్యకర్తల సంబరాల దృశ్యం

# అమరావతికి అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ

## కేంద్రమంత్రి గడ్కరీని కోరిన సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా మంగళవారం కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు . ఈభేటీలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. రాజధాని అమరావతికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ, అమరావతి హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే అమరావతి రాయలసీమ జిల్లాల కనెక్టివిటీ సహా రాష్ట్రంలోని పలు ఇతర జాతీయ రహదారుల గురించి చర్చించారు. ఇపిలో అమరావతి ఔటరు రింగ్‌రోడ్డుతో సహా పలు కీలక ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సముఖతను వ్యక్తం చేసింది.అమరావతి– హైదరాబాద్ మధ్య ఆరు వరసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి అనుమతినిచ్చింది.రాష్ట్రంలో ఔటర్‌రింగ్ రోడ్డుతో సహా పలు కీలక రహదారుల ప్రాజెక్టులకు కేంద్రం అనుమతినిచ్చింది.ఈ అంశాలన్నింటిపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కీలక సమాచారాన్ని తెలిపారు.ఈ సమాచారమంతా మీడియాకు ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయం అధికార యంత్రాంగం వెల్లడించింది.ఎక్స్ వేదికలో చంద్రబాబు రోడ్ల ప్రాజెక్టులకు, రాష్ట్రంలోని అన్ని కీలక రహదారుల అనుమతి లభించిన విషయాన్ని వెల్లడిం,ఆనేజ.సీఎం చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించి ప్రధాని నరేంద్రమోడీతో సహా పులువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర అభివృద్ధి సహకరించాలని కోరారు.ఈ క్రమంలోనే ఆయన పలు రహదారుల ప్రాజెక్టులను కేంద్రం ముందు ఉంచినట్లు వెల్లడించారు.జాతీయరహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో జరిపిన చర్చల్లో ప్రభుత్వ ప్రతిపాదనలకు అనుమతి లభించింది. సీఎం చంద్రబాబు సమాచారాన్ని అనుసరించి అమరావతి ఓఆర్ఆర్ ప్రాజెక్టును భూసేకరణ సహా మొత్తం రూ.20–25వేల కోట్లుకుపైగా నిర్మాణ వ్యయాన్ని భరించేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అమరావతి, హైదరాబాద్ మధ్య మెరుగైన అనుసంధానం కోసం ఇప్పుడున్న జాతీయ రహదారికి ప్రత్యామ్నాయంంగా 60–70కిమీటర్లు దూరం తగ్గే విధంగా సిక్స్ లైన్లు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి కేంద్రం ప్రాథమికంగా అనుమతినిచ్చింది.శ్రీసత్యసాయి జిల్లాలోని కొడికొండ నుంచి మేదరమెట్ల వరకు తలపెట్టిన ఎక్స్‌ప్రెస్‌వేని అమరావతితో అనుసంధానిస్తూ ,మేదరమెట్ల –అమరావతి మధ్య 90 కి,మీ పొడవైన గ్రీన్‌ఫీల్డ్ హైవేని నిర్మించాలన్న ప్రతిపాదనపై అనుకూలరీతిలో కేంద్రం స్పందించింది. ఓఆర్ఆర్ సహా ఈ రహదారుల నిర్మాణం ఆరంభమయితే రెండు,మూడు ఏళ్ళలోనే పలు మార్పులు వస్తాయి. రాజధాని అమరావతితో పాటు,మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో కొత్తదనం శోభిస్తోంది. మౌలిక వసతుల కల్పన కుడా వేగంగా ముందు సాగుతాయి.,అభివృద్ధి వేగవంత అవుతుంది. ఆర్థిక కార్యకలాపాలు బలీయమై,ముందుకు సాగుతాయి.అమరావతికి మెరుగైన అనుసంధాన ఏర్పడితే, పెట్టుబడిదారులు వరుసలు కడతారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.లక్షల సంఖనయలో ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. ఇన్నర్ రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్) ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ విరమించుకుంది.విజయవాడ – హైదరాబాద్ మధ్య ప్రస్తుతం 270.7కిమీటర్లు పొడవైన జాతీయ రహదారి ఉంది.దాన్ని ఆరు వరుసలకు విస్తరించేందుకు కేంద్రం అంగీకారం తెలిపింది.అమరావతి–హైదరాబాద్ మధ్య దూరం తగ్గించేందుకు,నేరుగా కనెక్టివిటీ ఏర్పడేందుకు,గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దేశంలో ప్రస్తుతా రూ.వేల కోట్ల వ్యయంతో 20కిపైగా ఎక్స్‌ప్రెవేల నిర్మాణం జరుగుతుంది. హైదారాబాద్, అమరావతి మధ్య ఎక్స్‌ప్రెస్ హామీ విభజన చట్టంలోను ఉంది.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు.ఇది కార్యచరణకు నోచుకుంటే ఇప్పుడున్న హైవేపై వత్తిడి తగ్గుతుంది. అమరావతి– హైదారాబాద్ మధ్య దూరం 60–70 కిలో మీటర్లు వరకు తగ్గుతుంది.విజయవాడ తూర్పు బైపాస్ రహదారి ప్రతిపాదనకు కేంద్రాన్ని అనుమతినివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.విజయవాడ వెస్ట్‌వైపు నుంచి చిన్న అవుటపల్లి నుంచి కాజా వరకు 47,8 కిలో మీటర్లు ఆరులైన్లు రహదారి నిర్మాణ దాదాపుగా తుదిదశకు వచ్చింది.ఈ క్రమంలో విజయవాడ ఈస్ట్ బైపాస్ రోడ్డు ప్రతిపాదనకు ఆమోదం తెలపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.ముప్పవరం – అమరావతి మధ్య 90కిలో మీటర్లు రహదారి నిర్మాణ ప్రతిపాదనకు సముఖత వ్యక్తమైంది.వీటిన్నంటికి కేంద్రం అంగీకరించింది.సంబంధింత అంశాలు కార్యచరణకు వస్తే రాష్ట్రం పురోగతి దిశలో ముందుకు దూసుకుని పోతుందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అమరావతి రాజధాని నిర్మాణానికి మద్దతు అందిస్తున్నారు అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. మరోవైపు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవతో సమావేశంపై కూడా ఎక్స్‌లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మరో పోస్టు పెట్టారు. డిసెంబర్‌లో వైజాగ్ రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తామని ఏపీలో రైల్వే శాఖ 73743 కోట్ల రూపాయల పెట్టుబడుల పెడుతోంది. హౌరా చెన్నై నాలుగు లైన్ల ప్రాజెక్టులో ఇది భాగం 73 రైల్వేస్టేషన్లో ఆధునికరిస్తారు. మరిన్ని స్థానిక రైళ్లను నడుపుతారు.

# 14 నుంచి పల్లె పండుగ

>> అమానుష చర్యను సభ్యసమాజం లోని ప్రతి ఒక్కరు ఖండించాలి. ఇటువంటి సంఘటనల పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలి. ఈ దుస్సంఘటన గురించి తెలిసిన వెంటనే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలా బాధితురాలిని, వారి కుటుంబ సభ్యులకు సహాయసహకారాలు అందజేస్తాము. ముద్దాయికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాము. ఇటువంటి ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. స్థానిక జనసేన నాయకు లను కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి సహాయం అందించాలని స్పష్టం చేశాము.

# 'గరుడ' వీక్షణకు లక్షల్లో భక్తులు

>> మార్గాల్లో తప్ప ఇంకెక్కడా ప్రవేశించడానికి వీలులేకపోయింది. చాలావరకు భక్తులు పోలీసులతో గొడవకు దిగారు. **తిరుమలలో 23ఎల్ఇడి స్క్రీన్లు:** గ్యాలరీల్లోకి చేరుకోలేని భక్తులకు గరుడవాహనసేవను వీక్షించేందుకు ఆలయ మాఢవీధుల్లో ,భక్తుల రద్దీ వున్న ఇతరప్రాంతాల్లో 23పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటుచేశారు. తిరుమలలో అన్ని ప్రధాన కూడళ్లలో పెద్దపెద్ద స్క్రీన్లు ఏర్పాటుచేయడంతో గరుడసేవపై స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.ఐజి శ్రీధర్, అనంతపురం డిఐజి షిమోషి బాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుమల ఏఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ అవగాహనతో భక్తులకు కొంత కష్టాలు లేకుండా చూశారు. పూర్తిస్థాయిలో భారీ పోలీసుభద్రత నడుమ భక్తులు. గరుడుడు సాగడంతో ప్రశాంతంగా ముగిసింది.

# భౌతికశాస్త్రంలో ఇద్దరికి నోబెల్

>> హంగేరియన్ సంతతి వ్యక్తి ఫెరెంక్ క్రౌజ్, ఫ్రాన్స్ స్వీడన్ శాస్త్రవేత్త యాన్ ఎల్ హ్యూలియర్‌లు ఆ పురస్కారం అందుకున్నారు. మొత్తంగా 1901 నుంచి ఇప్పటివరకూ 117 సార్లు భౌతిక శాస్త్రంలో నోబెల్ ప్రకటించారు. వైద్యవిభాగంతో మొదలయిన నోబెల్ పురస్కారాలు ఈనెల 14వ రకూ కొనసాగుతుంది. సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను ప్రకటించగా నేడు భౌతిక శాస్త్రంలో నోబెల్‌గ్రహీతల పేర్లను వెల్లడించారు. బుధవారం రసాయనశాస్త్రం, గురువారం సాహిత్యం విభాగాల్లో విజేతలను ప్రకటిస్తారు. శుక్రవారం రోజున నోబెల్ శాంతిబహుమతి అక్టోబరు 14నఅర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 09-10-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
షష్ఠి, మ.12.15
మూల తె.5.14,
వర్జ్యం : తె.3.34-5.14
దు.ఉ.11.39-12.26
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.7.00-8.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** విలువైన ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. వివాహ, ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆచితూచి అడుగువేయండి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కర్కాటకం :** బంధువులతో అనవసరంగా మాటపడాల్సిన సమయం, జాగ్రత్త అవసరం.

**సింహం:** ఉద్యోగాలలో స్థానచలనం వుంటుంది. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఆనందం కలుగుతుంది.

**కన్య :** సంతానం నుండి కీలక సమాచారం అందుతుంది. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**తుల :** రాజకీయ, కళారంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. పనులు నత్తనడకన సాగుతాయి.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలు ఎదురైచికాకులు పెట్టినా అధిగమిస్తారు. అనుకున్న దొకటి జరిగేది వేరొకటిగా ఉంటుంది.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సాయం అందుతుంది.

**మకరం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వం నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కుంభం:** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం :** ఊహించని బాధ్యతలు పెరుగుతాయి. వాటిని సమర్థవంతంగా వ్యాపిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



పెన్మత్స రామచంద్రరాజుకు నియామక పత్రం అందజేస్తున్న డాక్టర్ గజల్ శ్రీనివాస్

## 3వ ప్రపంచ తెలుగు మహాసభల ముఖ్య సంచాలకునిగా పెన్మత్స రామచంద్రరాజు

**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరులో జరుగనున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల ముఖ్య సంచాలకునిగా పెన్మత్స రామచంద్రరాజు నియమితులయ్యారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంటూరులో 2026 జనవరి 3,4,5 తేదిల్లో 2026న మూడవ ప్రపంచ తెలుగుమహాసభలు జరుగుతాయని శ్రీనివాస్ తెలిపారు,.ఈ సభలకు సహ సమన్వయకర్తగా వాసిరెడ్డి విద్యాసాగర్‌లు వ్యవహరిస్తారని తెలిపారు.పెన్మత్స, వాసిరెడ్డిలకు మీడియా సమక్షంలోనే నియామక పత్రాలను గజల్ శ్రీనివాస్ అందజేసారు.ఈ సందర్భంగా వారు ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించేందుకు తమ వంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.డాక్టర్ కడిమిళ్ళ వరప్రసాద్ సహస్రావదాని, రెడ్డప్ప దవేజి,సింగం లక్ష్మీనారాయణ, వడ్లమాని రవి, బాబుశ్రీ, అడ్డాలవాసు,అన్నాప్రగడ రవి, లఖ్కంరాజు సునీత, కంచర్ల ఆంజనేయులు,మేడికొండ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొండపై 'గరుడ' కష్టాలు!



**పి.పద్మనాభమ్‌తిరుమల:** అనూహ్యారీతిలో ఒక్కసారిగా బ్రహ్మోత్సవాల సమయంలో పెరిగిన అశేషసంఖ్య భక్తులతో తిరుమల ఆలయ మాఢవీధులు గ్యాలరీలు మంగళవారం మధ్యాహ్నానికి పూర్తిగా నిండిపోయాయి. అసలు భక్తులు కొండపై ఎటువెళ్ళాలో....ఎక్కడకు చేరుకోవాలో దిక్కుతోచని పరిస్థితిగా మారింది. గరుడవాహనసేవకు భక్తుల రద్దీని ముందే ఊహించిన టిటిడి ఆ దిశగా ఏర్పాట్లు చేసినా,ఉదయం 11గంటల నుండి భక్తులను గ్యాలరీల్లోకి వరుసక్రమంలో పద్దతిగా అనుమతించడంతో మధ్యాహ్నాం 1గంటకు పూర్తిగా భక్తులు చేరారు. ఎండను కూడా లెక్కచేయకుండా ఎంతో విశిష్టత ఉన్న ఏడుకొండస్వామి గరుడవాహనాన్ని వీక్షించి ముక్తిని పొందాలని తపనతో గంటలతరబడి వేచిఉన్నారు. ప్రతి సంవత్సరం తిరుమలలో తొమ్మిదిరోజులు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన....108వైష్ణవ దేశాలలో ఎంతో ప్రాధాన్యత ఉన్న గరుడసేవకు భక్తులు అశేషంగా తరలిరావడం పరిపాటి. దసరా సెలవులు కూడా కలిసి రావడంతో మంగళవారం రాత్రి జరిగిన గరుడవాహనసేవకు దక్షిణాదిరాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. మాఢవీధుల్లోని 200 గ్యాలరీల్లోనే దాదాపు 2లక్షలమంది భక్తులు కూర్చున్నారు. తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం కూడా కలిసి రావడంతో సుమారుగా 3.50లక్షలమంది భక్తులు తిరుమలకు చేరుకున్నారు. గరుడసేవపై సర్వాలంకార భూషితుడైన మలయప్పును వీక్షించి తమ కోర్కెలు చెబుదామని విచ్చేసిన భక్తులతో మధ్యాహ్నాం 1గంటకే తిరుమల మాఢవీధులు భక్తులతో నిండిపోయాయి. బ్రహ్మోత్సవాలకు శుభ ముమూర్తం ఖరారైన రోజుల్లోనే గరుడసేవ రద్దీ నె ల లో జు ల ముందుగానే ఊహించిన టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మాం, సిఇ సత్యనారాయణ, సివిఆర్ఒ డాక్టర్ తలారి రవి ఇతర అధికారులు ఆ దిశగా అన్ని చర్యలు ,ఏర్పాట్లు చేపట్టారు. కొందరు అధికారులు అనుభవజ్ఞులు ఉండటంతో మాఢవీధుల్లోకి భక్తులు చేరుకునేలా ప్రవేశ మార్గాల గేట్లను సూచిస్తూ బోర్డులు ఏర్పాటుచేయడం, ప్రసారసాధనాల ద్వారా ఎప్పటికప్పుడు విష యాలు ప్రకటించడం జరిగింది. అనూహ్యాంగా వచ్చిన భక్తుల సంఖ్యతో మాఢవీధులు పూర్తిగా నిండిపోయాయి. మాఢవీధుల వెలుపల ఉన్న భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడానికి పోలీసులతో రాంభగీచా విశ్రాంతి గృహాలు, లేపాక్షి కూడలి, వరాహస్వామి గేట్, పడమరమాఢవీధి గేట్‌ల వద్ద కొంత అసౌకర్యానికి గురయ్యారు. వాగ్వాదానికి దిగాల్సి వచ్చింది.

**అశేషంగా తరలివచ్చిన భక్తులతో మధ్యాహ్నానికే నిండిన గ్యాలరీలు**

**1గంటకు మాడవీధుల గేట్లకు తాళాలు**

సుమారు మరో లక్ష మందివరకు భక్తులు తిరుమలలోనే పలు చోట్ల వెలుపల వేచివున్నారు. సాయంత్రం 5గంటల సమయంలో మాఢవీధుల్లోని గ్యాలరీలను టిటిడి, పోలీసు అధికారులు పరిశీలించి, వేచివున్న భక్తులను పలకరించి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో దాదాపు ఐదువేలమంది పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ముందుగానే 7లక్షల లడ్డూలు సిద్దం చేసి నిల్వవుంచుకోవడంతో భక్తులకు లడ్డూప్రసాదాల కొరత రానీయలేదు. అల్పా హారంగా ఐదులక్షలకుపైగా పులిహోర ప్యాకెట్లు, పాలు, కాఫీ, సుండల్, కిచిడీ పంపిణీ చేశారు. దాదాపు 1,500మంది శ్రీవారిసేవకులు, టిటిడి విజిలెన్స్, పోలీసులు, ఉద్యోగులు అందరూ భక్తుల సేవలో తరించారు.

**-అలిపిరి వద్ద ఆగిపోయిన వాహనాలు:** గరుడసేవరోజు తిరుమలకు పూర్తిగా ద్విచక్రవాహనాలను నిషేధించిన టిటిడి, పోలీసు అధికారులు సాయంత్రం 3గంటలకే నాలుగుచక్రాల వాహనాలను కూడా అలిపిరి వద్ద ఆపివేశారు. తిరుమలలో 23ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయం 7వేల వాహనాలకు మాత్రమే సరిపోయింది.

ఈ కారణంగా సుదూర ప్రాంతాల నుంచేగాక తిరుపతి పరిసరాల్లోని భక్తులు కూడా తమతమ వాహనాలను అలిపిరిలోనే ఆపివేసి ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి తిరుమలకు చేరుకోవాల్సి వచ్చింది. తిరుమలలో పలుప్రాంతాల్లో భక్తులకు వీలుగా జర్మన్‌షెడ్లు ఏర్పాటుచేసి ఎల్ఇడి స్క్రీన్లు ద్వారా గరుడసేవ వీక్షించేలా వసతులు కల్పించారు. ఈ ఏడాది అదనంగా మరో 50వేలమంది భక్తులకు ఆలయం ఎదురుగా వున్న గ్యాలరీల్లో, తూర్పు మాఢవీధి గ్యాలరీల్లోనికి భక్తులను రాత్రి 9గంటల తరువాత అనుమతించి వాహనసేవ వీక్షించేలా పోలీసులు చక్కగా సేవలందించారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు

## గరుడాద్రివాసునికి గరుడవాహనసేవ

### - 3లక్షలమంది భక్తుల వీక్షణం

**తిరుమల,అక్టోబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠంలో ఏడుకొండలు ఏడులోకాలకు ప్రతీతి. ఇందులో గరుడాద్రి(వేంకటాద్రి)పర్వతంపై కొలువైన తిరుమల శ్రీవేంకటేశ్వరునికి అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడవాహనసేవ మంగళవారం రాత్రి భక్తుల గోవిందనామస్మరణల మధ్య సాగింది. సాయంత్రం 6.30గంటలకు గరుడవాహనంపై అధిరోహించి భక్తకోటిని ఏడుకొండలవాడు కటాక్షించాడు.



సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత విశేషసర్వాలంకభూషితుడైన శ్రీనివాసుడు కనువిందుచేస్తూ గరుడవాహనాన్ని అధిరోహించాడు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య ఆలయమాఢవీధుల్లో ఊరేగాడు. పౌరాణిక నేపధ్యంలో 108 వైష్ణవదివ్యదేశాల్లో గరుడసేవ అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగవదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మాం, అర్చకులు పాల్గోన్నారు.

**- ఘాట్‌లో సాఫీగా కదలిన వాహనాలు:** రాత్రి గరుడవాహనసేవను వీక్షించిన భక్తులు మెల్లమెల్లగా తిరుపతికి వెనుదిరిగారు. ద్విచక్రవాహనాలు పూర్తిగా నిషేధించడంతో భక్తులు తమతమ సొంతవాహనాల్లో, ఆర్టీసి బస్సుల్లో తిరుగుప్రయాణమయ్యారు. ఒక్కసారిగా వాహనాలు తిరుమల నుండి తిరుపతికి రాత్రి 8గంటల నుండి బయలుదేరడంతో సాఫీగా కదిలాయి. ఘాట్‌లో అక్కడక్కడా ట్రాఫిక్ స్తంభించింది. అడుగడుగునా పోలీసులు వాహనాలను క్రమబద్ధీకరించడంతో భక్తులకు ట్రాఫిక్ తంటాలు తప్పాయి.

## 'కమనీయం శ్రీకాంతునిరూపం'

**తిరుమల,అక్టోబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుని కమనీయచిరుదరహాస రూపం అద్భుతం...అనిర్వచనీయం. అంతటి మాయామోహనరూపంతో మలయప్పస్వామిసాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు మంగళవారం ఉదయం శృంగారరసాధి దేవతగా మోహినీరూపంలో భక్తులకు మోక్షంకలిగించాడు. ఉదయం దంతపు పల్లకిపై చేతిలో మలయప్ప స్వామి బంగారపుచిలుకను ధరించి మరోరూపం



లో పక్కనే శ్రీకృష్ణుడు అలంకృతుడై కన్నులపండువగా ఆలయంముందుకు విచ్చేశారు. "పుంసాంమోహసరూపాయ" అన్నట్లు శ్రీమహావిష్ణువు ఏరూపం ఎత్తినా,పురుషులకు కూడా సమ్మోహకుడవుతాడు. గజాలు,అశ్వాలు ముందుకు కదులుతుండగా భక్తుల కోలాటాలు, డ్రమ్స్ వాయిద్యాలు,ఇతర కళాప్రదర్శనల నడుమ ఊరేగింపు అత్యంత రమణీయంగా జరిగింది. తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరని ఈ మోహినీ రూపం ద్వారా తెలియజేశాడు.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మాం, అర్చకులు పాల్గోన్నారు.

## కాత్యాయని అలంకారంలో జ్ఞానప్రసూనాంబ అమ్మవారి దివ్యదర్శనం

### నవరాత్రి ఉత్సవాలతో ఆలయాల్లో సందడి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. మంగళవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జ్ఞాన ప్రసూనాంబ దేవిని కాత్యాయని అలంకారం నిర్వహించారు.ఈ అలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకునేటట్లు తీర్చి దిద్దారు. ఇక్కడ వెలసిన దేవేరి శివయ్యకొసం తపస్సు చేసి జ్ఞానాన్ని పొందిందికాబట్టి జ్ఞాన ప్రసూనాంబగా వెలసి భక్తుల మనోరధాన్ని తీర్చుతున్నారు. మంగళవారం మధ్యాహ్నాం రాహుకాల సమయంలో దేవి ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి. నకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయానికి వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. పట్టణ నలుమూలల నుంచి మహిళలు ముత్యాలమ్మ గుడివీధి, పిట్టలవారి సందు మార్గంలోంచి కొండపైకి చేరుకున్నారు. అమ్మ వారికి మొక్కులు చెల్లించుకున్నారు. పిండి పాలను వెలగించారు. అమ్మవారికి విశేష అలంకారాలు జరిపారు. ఈ ఏడాది ఉత్సవాలకు సంబందించి శాసనసభ్యుదు వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ అధికారులు, సిబ్బంది, అర్చకులకు స్పష్టమైన ఆదేశాలు జారి చేసారు. వచ్చిన భక్తులు దర్శనం చేసుకునేందుకు వీలు కల్పించటమే కాకుండా సకల సదుపాయాలు కల్పించాలన్నారు. ఆలయంలోనే కాకుండా అనుంబంధంగా కూడా పలు ఆలయాలు వెలసి ఉన్నాయి. ఇక్కడ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు. పోటీలు పడి అలంకారాలు జరుపుతున్నారు. ఆలలయానికి అనుబంధంగా ముత్యాలమ్మ ఆలయం ఏడు గంగమ్మల ఆలయం అలాగే కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయాలు ఉన్నాయి.



కాత్యాయిని అలంకారంలో జ్ఞానప్రసూనాంబ

## నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన వివరాలపై నివేదిక

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** నిషేదిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములకు సంబంధించిన వివరాల నివేదికను అందజేయాలని సిసిఎల్ఏ జాయింట్ సెక్రటరీ జయలక్ష్మి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో సోమవరాం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన హాజరయ్యారు. నిషేదిత భూముల జాబితా నుంచి చట్టబద్దంగా రిజిస్ట్రేషన్ జరిగినవి, చట్టాన్ని ఉల్లంఘించిన వాటి పూర్తి వివరాలను నివేదికలో స్పష్టంలో అందజేయాలని సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీ వివరించారు. ఇప్పటికే సమర్పించిన వివరాలను పునఃపరిశీలించాలని ఆమె సూచించారు. రిజిస్ట్రేషన్ జరిగిన భూముల వివరాలను నివేదికలో పొందుపరచాలన్నారు. నివేదికలో ప్రతి అంశం కచ్చితంగా నమోదు చేయాలన్నారు.ఎటువంటి సందేహాలకు అవకాశం లేకుండా సమాచారం ఉండాలన్నారు. ఎటు వంటి అవకతవకలకు తావుండ కూడదన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో భూ సేకరణ కార్యాదికారి దుర్గాప్రసాద్ ఉన్నారు.

## వాకాటి ఫిర్యాదుపై దర్యాప్తు ముమ్మరం

**నెల్లూరు క్రైం, అక్టోబర్ 8, ప్రభాతవార్త** మాజీ ఎమ్మెల్యే వాకాటి నారాయణరెడ్డిని సిబిఐ అధికారుల పేరుతో రూ. 15 కోట్లు ఇవ్వాలని బెదిరిస్తూ మానసి క్షోభకు గురిచేసిన కేసులో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు నెల్లూరు పోలీసులు తెలిపారు. వాకాటి బ్యాంక్ అకౌంట్ ద్వారా అక్రమ లావాదేవీలు జరిగాయంటూ కొందరు సైబర్ నేరగాళ్ల పోలీసుల వేష ధారణలో వాకాటి నారాయణరెడ్డికి ఫోన్ చేసి వేధించిన సంఘటనపై సోమవారం రాత్రి ఫిర్యాదు అందుకున్న నెల్లూరు వేదయపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పి కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఈ కేసు పై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు వేదాయపాలెం ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు తెలిపారు.

# రైల్వే సిబ్బంది ఖాతాల్లో బోనస్ జమ

### - కేవలం ఒక్క రోజులో బోనస్ ప్రక్రియ పూర్తి చేసిన తొలి రైల్వే డివిజన్‌గా గుంతకల్లు రికార్డు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ రైల్వే కార్మికులకు బోనస్ ప్రక్రియను కేవలం ఒకే ఒక్క రోజులో పూర్తి చేసి మరోసారి జోనల్ లోనే రికార్డు నిలిపింది. డివిజన్ పరిధిలో పని చేస్తున్న అర్హులైన నాన్-గెజిటెడ్ సిబ్బందికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బోనస్‌ను గురువారం కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేయడంతో, శుక్రవారం రైల్వే బోర్డు, జోనల్ అధికారులు బోనస్ చెల్లింపులకు సంబంధించిన ఆదేశాలను జారీ చేయడం, గుంతకల్లు డిఆర్ఎం ఎం. విజయ్ కుమార్, అదనపు డిఆర్ఎం యం. సుధాకర్‌ల ఆదేశాల మేరకు సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం పగడాల వి.రామిరెడ్డిలు తమ తమ కార్యాల యాల్లోనే ఉండి పర్యవేక్షిస్తు కార్మికుల బోనస్ చెల్లింపులకై ప్రత్యేక ఏర్పాటు చేసిన విభాగాల సిబ్బంది రైల్వే డివిజన్‌లో పని చేస్తున్న దాదాపు 14,850 మంది సిబ్బందికి, ఒక్కొక్కరికి రూ.17,951ల చొప్పున మొత్తం 24 కోట్ల, 33 లక్షల, 30వేల, 242 రూపాయలకు పైగా బోనస్‌ను సోమవారం రాత్రికి కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమా చేశారు. బోనస్‌కు సంబంధించి పై అధికారుల ఆదేశాలు వెలువడగానే పర్సనల్, అకౌంట్స్ విభాగాల అధికారులు ప్రత్యేకంగా సెల్స్ ఏర్పాటు చేసి రేయింబవళ్లు పనిచేసి నిర్ణీత గడువు లోనే కార్మికుల బ్యాంకు ఖాతాల్లో బోనస్ జమా చేసిన తొలి రైల్వే డివిజన్‌గా గుంతకల్లు డివిజన్ మరోసారి తన రికార్డును నిలుపుకోవడం విశేషం.

## నేడు మహాసరస్వతి దేవిగా దుర్గమ్మ



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 8, ప్రభాత'వార్త' :** విద్యలన్నిటికి ఆటపట్టు, సకల వేదాలసారం, సకల శాస్త్రాలకు మూలం, శరన్నవరాత్రి ఉత్సవాల్లో శ్రీ అమ్మవారి జన్మనక్షత్రం మూలా నక్షత్రం సందర్భంగా అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి దుర్గమ్మవారు శ్రీ మహాసరస్వతి దేవిగా బుధవారం అనుగ్రహించనున్నారు.

సకల దారిద్ర్యాలకు మూలమైన అవిద్యను రూపుమాపి జ్ఞాన మనే వెలుగును ప్రసాదించే శ్రీ మహాసరస్వతి అమ్మవారిగా దుర్గమ్మను దర్శించుకుంటే సృష్టి, సి ్థతి, లయలతో కొట్టుమిట్టాడుతున్న జీవాత్మకు పరమాత్మ సాక్షాత్కారం లభించి ఐహికబంధాలనుండి విడివడి జీవన్ముక్తి లభిస్తుందని వేదోక్తి.

## గంగ నీరందిస్తేనే పంట..లేకుంటే తంటా

**తొట్టంబేడు, అక్టోబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని వ్యవసాయం వరుణుడి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి సాగుతోంది.ఈ ప్రాంతాల్లో శాశ్వత సాగునీటిని అందించే ప్రాజెక్టులు లేవు. స్వర్ణముఖిపరీవాహక ప్రాంతమైనా కొన్ని గ్రామాలకే పరిమితం. తొట్టంబేడులో వ్యవసాయానికి తెలుగుగంగ ఆసరాగా ఉంది. పూర్వం ఈ ప్రాంతాన్ని పరిపాలించిన రాజులు ముఖ్యంగా శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఊరూరా చెరువులును



పంటభూములను దుక్కులు దున్ని వదిలేసిన దృశ్యం

తవ్వించారు. ఈ చెరువులు వర్షం నీటితోనే నిండాలి. సాధారణంగా జూలై నుంచి ఆడపాదడపా అక్టోబర్ వరకు వర్షపునీటితోనే నిండాలి. అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో భారీ వర్షాలు కురుస్తాయి. ఈప్రాంతాల్లో సాధారణ సగటు వర్షపాతం 1320మి.మీ కాగా ఈప్రాంతాల్లో తూర్పు మండలాల్లో ప్రధాన వ్యవసాయ ప్రాంతమైన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అన్నదాతలు వరుణుడి జాడకోసం ఎదురుచూస్తున్నారు. వర్షాభావ పరిస్థితులు తలెత్తడంతో ప్రస్తుత రబీసీజన్ ప్రారంభమయ్యేనాటికి దుక్కులుదున్ని నార్లుపోస్తారు. అయితే ఈఏడాది వరుణుడి జాడలేకపోవడం, పక్కనే ఉన్న తెలుగుగంగ కాలువలో నీళ్ళు ఉన్నా పంటపొలాలకు ఉపయోగించరాదన్న అధికారులు ఆంక్షలు అన్ని కలపి అన్నదాతలను కుంగదీస్తున్నారు. .మండలంలో ప్రస్తుత రబీ సీజన్‌లో వరి 5వేల హెక్టార్లలోను, వేరుశనగ 200హెక్టార్లుతోను సాగుచేస్తున్నారు. ఇక చెరకు పంటతో పాటు ప్రత్యామ్నాయ పంటలు సాగుచేస్తున్నారు. ప్రస్తుతం అన్నదాతలను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళించేందుకు వ్యవసాయాధికారులు దృష్టిసారించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల సాధారణ వర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**తెలుగుగంగ ఉన్నా ఉపయోగం శూన్యం:** వ్యవసాయభూములకు ప్రధాన కాలువగా తెలుగగంగ కాలువను చెప్పుకోవచ్చును. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఎంతో మహోన్నత ఆశయంలో అటు అన్నదాతలకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపకల్పన చేసిన తెలుగుగంగ కాలువ ఒక్కతొట్టంబేడు మండలంలోనే కాకుండా కెవిబిపురం, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం, సత్యవేడు మండలాల్లోని వేలాది ఎకరాలకు సాగునీటిని అందిస్తోంది. అంతేకాకుండా తమిళనాడు,తిరుపతి ప్రజల దాహార్తిని తీర్చుతోంది. అయితే గత వారం రోజుల క్రితం గంగ కాలువలో నీటిని విడుదల చేశారు. దీంతో పంటలు వేసుకుంటామనుకున్న అన్నదాతలకు నిరాశ ఎదురవుతోంది. గంగ కాలువలో నీరు పంటలకు కాదని, తమిళనాడు ప్రజల దాహార్తిని తీర్చేందుకు మాత్రమే ప్రభుత్వం 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం గంగ కాలువలో 700క్యూసెక్కులకు పైగా నీరు ప్రవహిస్తోంది. ఎక్కడ అన్నదాతలు ఈనీటిని పంటపొలాలకు మళ్ళిస్తారో అని గంగ అధికారులు కాలువగట్లపై నిఘా వేశారు.

# ధర్మవరం సిఐ తల్లి స్వర్ణకుమారి దారుణ హత్య

### అదృశ్యమైన పదిరోజులకు వీడిన మిస్టరీ

### హత్యచేసి శ్మశానంలో పాతశవం కింద పూడ్చిన వైనం

**మదనపల్లె, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో పది రోజుల క్రితం అదృశ్యమైన ధర్మవరం సిఐ తల్లి స్వర్ణకుమారి (62) దారుణహత్యకు గురైన సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. హత్యచేసిన స్వర్ణకుమారిని అయోధ్యనగర్ వెనుక వున్న స్మశానంలో పాతశవం వున్న గుంతలోనే గొనెసంచిలో పెట్టి పూడ్చేశారు. తాలుకా పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణశివారులోని జగన్‌కాలనీలో నివాసం వున్న స్వర్ణకుమారి ఒంటరిగా జీవనం కొనసాగిస్తోంది. ఈమె కుమారుడు ధర్మవరంలో సిఐగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒంటరిగా మదనపల్లెలో వుండే స్వర్ణకుమారికి దైవభక్తి ఎక్కువ కావటంతో తరచూ ఆలయాలకు వెళుతూ వుంటుంది. ఈ క్రమంలో గత నెల 28న తన ఇంటి సమీపంలో వున్న వెంకటేష్ ఆలయంకు తీసుకెళ్తానని చెప్పటంతో అతనితో కలిసి ఇంట్లో నుంచి వెళ్లింది. 11 గంటల సమయంలో స్వర్ణకుమారి స్నేహితురాలు ఫోన్ చేయగా, ఫోను పనిచేయలేదు. సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. ఆలయాలకు వెళ్లే అలవాటు వున్న స్వర్ణకుమారి ఎక్కడికైన పూజకు వెళ్లివుంటుందని అనుకున్నారు. ఎక్కడికి వెళ్లిన 1వ తేది ఫంచన్ కోసం వచ్చే అమె ఈనెల 1వ తేది రాకపోవటంతో స్థానికులకు అనుమానం కలిగింది. ఈ విషయంను ధర్మవరంలో వున్న కుమారుడు నాగేంద్రప్రసాద్‌కు తెలిపారు. వెంటనే మదనపల్లెకు చేరుకున్న నాగేంద్ర ప్రసాద్ తల్లి అదృశ్యమైనట్లు తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించారు. దర్యాప్తులో స్వర్ణకుమారికి సంబంధించిన నగలు ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో వున్నట్లు గుర్తించారు. వాటిని అమె అదృశ్యమైన రోజే రూ.4.5లక్షలకు కుదవ పెట్టినట్లు తెలిసింది. స్వర్ణకుమారిని ఇంట్లో నుంచి తీసుకెళ్లిన వెంకటేష్ శనివారం, ఆదివారం ఇంటి వద్దనే వుండి అనంతరం పరార్ కావటంతో పోలీసులు వెంకటేష్‌పై అనుమానం కలిగింది. దీంతో అతని కోసం పలుచోట్ల గాలించగా మంగళవారం బెంగళూరులో వున్నట్లు గుర్తించారు. అతని అదుపులోకి తీసుకుని స్వర్ణకుమారి గురించి విచారించగా, అమెను హత్యచేసి పూడ్చేసినట్లు తెలిసింది. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు అయోధ్యనగర్‌లోని స్మశానవాటికలో పాతశవం వున్న గొతిలోనే పూడ్చినట్లు గుర్తించి, మృతదేహంను వెలికి తీశారు. గొనెసంచిలో కట్టి గుంతలో పడేశారు. మృతదేహం కొద్దిగా కుళ్లినట్లు వుండటంతో స్మశానంలోనే శవపరీక్షలు పూర్తిచేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు. అదృశ్యం కేసును హత్యకేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పీ కొండయ్య, సిఐ కళావెంకటరమణలు తెలిపారు.



నిందితుడు వెంకటేష్



స్వర్ణకుమారి పాతచిత్రం

## పిఠాపురంలో మైనర్ బాలికపై అత్యాచారం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** 16 ఏళ్ల బాలికపై టిడిపి నేత అత్యాచారానికి ఒడికట్టా డు. పిఠాపురం పట్టణా నికి చెందిన ఆటో డ్రైవర్ దుర్గాడ జాన్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దుర్గాడ విజయలక్ష్మి భర్త. సోమవారం డ్రైవర్ జాన్ మరో మహిళతో కలిసి స్థానిక స్టేట్ బ్యాంకు వద్ద బాలికను ఆటోలో ఎక్కించుకున్నారు.

మాదాపురం డంపింగ్ యార్డ్‌కు తీసుకెళ్లి మహిళను కాపలా పెట్టి బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని బాలికను వైద్య పరీక్షలు ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. నిందితులను అదుపులో తీసుకుని పోలీసులు విచారణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నం.5(1-3)/TO/ఆదోని/2024-25 తేది: 05.10.2024
కర్నూలు జిల్లా ఆదోని (R&B) డివిజన్‌లో 3నం॥ అద్దె వాహన పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. అంచనా విలువ : 3 వాహనాల కొరకు రూ.6.30 లక్షలు. డాక్యుమెంట్‌ల డౌన్‌లోడింగ్‌కు చివరి తేది: 14.10.2024 మ.2.00గం. వరకు. తదుపరి వివరాలకు https://tender.apeprocurement.gov.in వీక్షించండి.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, ఆదోని.
DIPR.NO. 14238/CL/ADVT/1/1/2022-23 తేది: 08.10.2024

చెడును వేలెత్తిచూపడం కాదు. ఆ స్థానంలో మంచిని ప్రతిష్టించటమే అసలైన సంస్కరణ.

-జి.ముర్రే

# తలకిందులైన అంచనాలు!

అంచనాలను తల్లకిందులు చేస్తూ రెండురాష్ట్రాల్లోప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. ఎన్నికలకు ముందు వచ్చిన సర్వేలు కూడా తారుమారయ్యాయి. హర్యానాలో ఇండియా కూటమి వస్తుందని ఏకైక అతిపెద్దపార్టీగా నిలుస్తుందని చేసిన సర్వేలను ఓటర్లు తిప్పికొట్టారు. అదేవిధంగా అధికరణం రద్దుతర్వాత జరిగిన మొదటి ఎన్నికల్లో కూడా ప్రజలు బిజెపిని తిప్పికొట్టారు. ఓటరు నాడిని రాజకీయ పార్టీలు పసికట్టలేకపోయాయనే ఈ ఎన్నికల ఫలితాలు రుజువుచేసాయి. కేంద్రంలో మోడీ హ్యాట్రిక్ సాధించినట్లే ఇపుడు హర్యానా కూడా బిజెపి పరం అయింది. 49స్థానాల్లో విజయభేరి మోగించిన బిజెపి మిగిలిన స్వతంత్రులు ముగ్గురు, ఐఎన్ఎల్డికి చెందిన ఇద్దరిని కూడా కలుపుకునే అవకాశాలున్నాయి. వారు కలిసిరాకపోయినా ప్రభుత్వం ఏర్పాటుచేసే స్థాయికి చేరుకుంది. దశాబ్దకాలం తర్వాత జరిగిన జమ్ముకాశ్మీర్ ఎన్నికలపై పొరుగుదేశాలతోపాటుప్రపంచదేశాలు కూడా ఎక్కువ ఆసక్తిని కనబరిచాయి. 370వ అధికరణం రద్దు తర్వాత జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో రాష్ట్రప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. బిజెపి, ఎన్డీయేపై ఉన్న వ్యతిరేకతను ఓట్లరూపంలో స్పష్టంచేసారు. ఓవైపు మిలిటెంట్ల కదలికలను కట్టడిచేస్తూనే పటిష్టమైన బందోబస్తుతో ఎన్నికలు నిర్వహించగలిగినప్పటికీ గత ఎన్నికల తరహాలోనే జమ్ములో మాత్రమే బిజెపి తన పట్టును చూపించుకోగలిగింది. ఇతరప్రాంతాల్లో పూర్తిగా వెనుకబడింది. వాస్తవానికి హర్యానాకంటే జమ్ముకాశ్మీర్ వైపే బిజెపి ఎక్కువ దృష్టిపెట్టింది. ఖచ్చితంగా గెలుస్తామన్న ధీమాతో ఉన్నా ప్రజల్లో వ్యతిరేకత ఆపార్టీకి కలిసిరాలేదు. దీనితో జమ్ముకాశ్మీర్‌లో కాంగ్రెస్, ఎన్సీ కూటమి మెజార్టీ మార్కును చేరుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థాయికి చేరింది. ఎన్నికల్లో ఏపార్టీ గెలిచినా నిర్ణయాత్మకంగా నిలుస్తామని ప్రకటించిన మెహబూబా ముఫ్తీ పిడిపి కేవలం మూడు స్థానాలకే పరిమితం అయింది. తొలిసారి పోటీచేసిన మాజీ సీఎం మెహబూబా కుమార్తె సైతం ఓటమి చవిచూసింది. హర్యాన ఎన్నికల పరంగా చూస్తే జాట్ ఓటుబ్యాంకును బిజెపి కాపాడుకోగలిగింది. అలాగే దళితుల్లో కీలకంగా నిలిచిన జాతవ్ ఓటు బ్యాంకును కూడా సమిష్టిగా సమీకరించుకుంది. ఎన్నికలకుముందే అన్ని జాగ్రత్తలు తీసుకుంది. సీఎం పదవినుంచి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను తప్పించి ఒబిసి కేటగిరికి చెందిన నాయబ్‌సింగ్ సైనీకి సీఎం పదవి కట్టబెట్టింది. సిట్టింగ్‌ల్లో వ్యతిరేకత ఉన్న సుమారు 50శాతం అభ్యర్థులను మార్చేసింది. వీరికి తోడుగా అగ్రకులాలు పంజాబీలు బిజెపికే మద్దతు పలికారు. అగ్నివీర్ వ్యతిరేకతను అధిగమించేందుకు పది శాతం రిజర్వేషన్లు ప్రకటించింది. రాష్ట్రానికే చెందిన నీరజ్‌చోప్రా క్రీడల్లో రాణించిన తర్వాత రాష్ట్రంలోక్రీడా సంస్కృతిని ప్రోత్సహించింది. అదే యువతలో ఎక్కువ ముద్రవేసింది. టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీం వంటివి బిజెపికి బాగాకలిసి వచ్చాయి. మహిళలే లక్ష్యంగా ఎన్నికల్లో విజయమే పరమావధిగా కాంగ్రెస్ కూటమి పనిచేసింది. ప్రతి 50 ఓట్లకు ఒక ఉద్యోగం అని కేంద్రం చాపకింద నీరులా ప్రచారంచేసింది. ప్రతిగా సిఫాంసులతో కొలువులొస్తాయన్న బిజెపి ప్రచారం ఆపార్టీకి కలిసివచ్చింది. మెరిట్ యువత అంతా బిజెపి వెంటేనడచారు. ఎన్నికలకు ముందే హటాత్తుగా జన్‌నాయక్ జనతాపార్టీ మద్దతును ఉపసంహరించినా ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ప్రభుత్వాన్ని కాపాడుకోగలిగింది. ఈప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై చూపించకుండా జాగ్రత్తలుతీసుకుంది. అసమ్మతి పెరిగిన సిట్టింగ్‌లకు టికెట్లు నిరాకరించి సగానికిపైగా అభ్యర్థులు కొత్తవారికే ప్రాధాన్యం ఇచ్చింది. ఎన్నికల ప్రచారం చేయడంతో ఆపార్టీకి మహిళా ఓటుబ్యాంకు మద్దతుగా నిలిచింది. రైతు ఆందోళనలతో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొన్న బిజెపి హర్యానాలో 24 పంటలకు గిట్టుబాటుధరలు ప్రకటించి ప్రభుత్వ వ్యతిరేకతను తగ్గించుకోగలిగింది. పది పారిశ్రామిక కారిడార్లహామీతో నిరుద్యోగ యువతను సంతోషపెట్టింది. 50వేల ఉద్యోగాలు వస్తాయన్న ఆశలు యువతలో పెంచేలా చేసి వారి ఓటుబ్యాంకు సాధించుకోగలిగింది. ఇక జమ్ముకాశ్మీర్ విషయానికి వస్తే చొరబాట్లు, మిలిటెన్సీలను వ్యతిరేకిస్తూనే ప్రజలు అధికరణం రద్దుపై ఆగ్రహావేశాలతో ఉన్నట్లు ఎన్నికల ఫలితాలు స్పష్టం చేసాయి. గత ఎన్నికల్లో పిడిపితో పొత్తుతోప్రభుత్వం ఏర్పాటు చేసినా ఈసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసే స్థానాలు రాబట్టుకోలేకపోయింది. కాశ్మీరీ పండిట్లలో పెరిగిన అభద్రతాభావం, చొరబాట్లు మిలిటెన్సీ, తమ స్వయంప్రతిపత్తిని హరించివేసిందన్న అక్కసు అక్కడి ఓటర్లలో స్పష్టంగా కనిపించింది. 29స్థానాలకు మించి అక్కడ గెలవలేకపోయింది.జమ్ము బెల్ట్‌లో అధికంగా వస్తాయని భావించిన బిజెపి అక్కడ కూడా కాంగ్రెస్ ఎన్సీ కూటమి విజయాలు సాధించడంతో జమ్ములో తమపట్ల వ్యతిరేకత పోలేదని స్పష్టం చేసుకుంది. ఇండియా కూటమిలో భాగం అయిన ఆప్ పోటీచేసి ఖాతా తెరిచింది. ఎన్సీకాంగ్రెస్‌లపరంగా మళ్లీ ఓమర్ అబ్దుల్లాయే ముఖ్యమంత్రి పగ్గాలుచేపట్టేదిశగా ఆ కూటమి కసరత్తులు కూడా ముమ్మరంచేసుకుంది. ఈ ఎన్నికలు కేంద్రంలోని ఎన్డీయేకు ఒక మంచి అనుభవం అని చెప్పవచ్చు. బిజెపికి పట్టున్న రాష్ట్రంగా నిలిచిన హర్యానాను నిలబెట్టుకున్నప్పటికీ జమ్ముకాశ్మీర్‌లో విజయం తథ్యమని భావించింది. కానీ ఎన్డీయేకు అనుగుణంగా ప్రజాతీర్పురాలేదు. 370వ అధికరణం రద్దుచేయడాన్ని తాము అంగీకరించడంలేదని జమ్ముకాశ్మీర్‌ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. అంతేకాకుండా జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరణకే ప్రజలు ఎక్కువశాతం మొగ్గుచూపించారు.

డబ్బు సంపాదనలో విజయం సాధించినంత మాత్రాన జీవితంలో విజయం సాధించినట్టు కాదు. డబ్బు సంపాదన నిజమైన విజయానికి కొలమానం కాదు.



బైరన్

ధైర్యంతో కూడిన ప్రయత్నం అర్ధ విజయంతో సమానం. ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు.



జి ఇలియట్

# జైళ్లలో కులవివక్షపై సుప్రీం చరిత్రాత్మక తీర్పు

**జైళ్లలోషెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, డినోటిఫైడ్ తెగలు సహా అట్టడుగు వర్గాల పట్ల వేళ్లూనుకున్న వివక్షాపూరిత పద్ధతులను ప్రస్తావిస్తూ కుల ఆధారిత పక్షపాతాలను ఎదుర్కోవడానికి, డీనోటిఫైడ్ తెగసభ్యుల ఏకపక్ష అరెస్టులను నిరోధించడానికి అర్నేష్‌కుమార్ వెర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్- 2014, అమానతుల్లా ఖాన్ వర్సెస్ పోలీసు కమిషనర్ ఢిల్లీ-2024 కేసులను ఉదహరిస్తూ వీటిలో నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని బెంచ్ పిలుపునిచ్చింది. డీనోటిఫైడ్ తెగల సభ్యులు పుట్టుకతోనే నేరస్తులుగా పరిగణించబడే వర్గీకరణ వారి గౌరవంగా జీవించే హక్కుకు హామీ ఇచ్చే ఆర్టికల్ 21 స్ఫూల ఉల్లంఘన అని పేర్కొంది. ఈ తీర్పులో సూచించిన విధంగా కుల ఆధారిత వివక్ష లేదా వివక్షాపూరిత పద్ధతులు ఇప్పటికీ జైళ్లలో జరుగుతున్నాయో లేదో గుర్తించేందుకు 2016 మోడల్ ప్రిజన్ మాన్యువల్ కింద ఏర్పడిన జిల్లాలీగల్ సర్వీసెస్ అధికారులు, సందర్శకుల బోర్డు సంయుక్తంగా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది.**

డి.జె.మోహన రావు

కుల వివక్ష కంపుతో కునారిల్లు తున్న రంగమే లేదంటే అది అతిశయోక్తే! కాని పుట్టిన ప్రతివారు మరణం తరువాత మట్టిలో కలిసిపో వడమో లేదా అగ్నికి ఆహుతవ్వవల సిందే. చివరికి తప్పు చేసి జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను కూడా ఈ కులజాడ్యం వదల్లా! కులవ్యవస్థ దేశానికి ఒక శాపం. సంస్కృతి, నాగ రికత పెరిగినప్పటికీ నేటికీ సమాజంలో కీలక పాత్ర పోషించేది కులమే. జ్ఞానం ఉన్నఎవ్వరూ కుల వివక్షతను ప్రోత్సహించరు. మనదేశంలో పుట్టిన శిశువుకు వెంటనే లభించే మొట్టమొదటి గుర్తింపు పత్రం కులం. వాళ్లు పెద్దయ్యాక నచ్చితే మతం మార్చుకోవచ్చేమో కానీ కులం మాత్రం మార్చుకోవ డానికి వీలు లేదు. డబ్బుకంటే ఎక్కువ విలువ కులానికి ఇస్తున్న రోజులివి. డబ్బు సంపాదించి కోటీశ్వరుడు కావచ్చు కానీ ఏమీ చేసినా కులం మాత్రం మారదు. సమాజంలో ప్రతీ వ్యవస్థలో కులవివక్ష కూరుకుపోయింది. పాఠశాలలో ప్రవేశ దరఖాస్తులో అధికారికంగా కులం నమోదు మొదలవుతుంది. ఆ సమయంలో ఏమీ తెలియని పసిపిల్లలు 'కులం అంటే ఏమిటి?అని అడిగితే సమాధానం మన దగ్గర ఉండదు. కులంపేరుతో ఏ ఒక్క భారతీయుడూ వివక్షతకు గురికాకూడదు. కుల వివక్షతకు గురికాకుండా మన రాజ్యాంగం మనలను రక్షిస్తుంది. కొంత మంది తమ స్వార్థం కోసం కుల వివక్షతను పెంచి పోషిస్తున్నారు. రాజ్యాంగం మనకు ఎంత రక్షణ ఇస్తున్నా కూడా అధికారికంగా కొన్ని కులాలు ఇప్పటికీ వివక్షకు గురవుతూనే ఉన్నాయి. ఖైదీలకు జైలు మాన్యువల్స్‌లోని నిబంధనలలో కొన్ని రాజ్యాంగ ఆర్టికల్స్ 14,15,17,21,23లను ఉల్లంఘించే విధంగా ఉన్నాయని, జైలు బ్యారక్‌లలో ఖైదీల్లో కుల ఆధారిత వివక్ష ఉందని జర్నలిస్టు సుకన్య శాంత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పే దీనికి తార్కాణం. అగ్రకుల ఖైదీలకు మాత్రం వంటచేసే పనులు, అట్టడుగు వర్గాల వారికి మాత్రం తుడవడం,ఊడ్చడం, మురుగు కాలువలు, ట్యాంకులను శుభ్రం చేసే లాంటి పనులను బలవంతంగా చేయించడమా? ఇది రాజ్యాంగ ఉల్లంఘన కాదా? ఇటువంటి కులవివక్షతకు తావులేదు! ఇప్పటికీ జైలు మాన్యువల్ నిబంధనలలో కులం ఆధారంగా పనుల కేటాయింపులు జరగడం కులవివక్షతే అని ఇవి రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,15 ఉల్లంఘన కిందకు వస్తుందని మండిపడుతూ సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది.



రాజ్యాంగం కులవివక్షతను నిషేధించినప్పటికీ ఇంకనూ జైలులో ఖైదీలకు కులవివక్ష కొనసాగుతోందని, ఖైదీలకు గౌరవం ఇవ్వకపోవడం, వలసవాద పూర్వ యంత్రాంగాల అవశేషాలని, ఖైదీల గౌరవం, సమానత్వం, వివక్షతలేని హక్కును ఉల్లంఘించినందుకు వివిధరాష్ట్రాల జైలు మాన్యువల్స్‌లోని కొన్ని నిబంధనలను 'రాజ్యాంగ విరుద్ధం' అని పేర్కొంటూ జైళ్లలో కుల ఆధారిత వివక్షకు సుదీర్ఘకాలంగా ఉన్న ఆచారానికి ముగింపు పలకాలని సుప్రీంకోర్టు ఘాటుగా చెప్పింది. తక్షణమే సంస్కరణలు చేయాలని ఆదేశించింది. కులాన్ని బట్టి ఖైదీలకు పని కేటాయింపులు చేయవద్దని, అందరికీ సమానంగా బ్యారక్లు ఉండాలని తెలిపింది. అండర్ ట్రయల్, శిక్షపడిన ఖైదీల రిజిస్టర్లలోని కులం అనే కోలం తొలగించాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని జైళ్ల సిబ్బందిని ఆదేశించింది. కుల ఆధారిత వివక్షత పరిష్కారాలపై సమగ్ర సంస్కరణను కోరుతూ మాన్యువల్ స్కావెంజింగ్‌ను నిషేధించే 2013 చట్టాన్ని 2016 మోడల్ ప్రిజన్ మాన్యువల్లో పొందుపరచలేదని విమర్శించింది. జైళ్లలో కుల ఆధారిత విభజనను పూర్తిగా తొలగించడంలో విఫలమైందని కోర్టు పేర్కొంది. మూడునెలల్లో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ జైళ్ల మాన్యువల్‌లలో ఉన్న వివక్షాపూరిత నిబంధనలను సవరించాలని ఆదేశించింది. కుల ప్రాతిపదికన ఖైదీలను వేరు చేయడం కులభేదాలు శత్రుత్వాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొంది. జైళ్లలో క్రమశిక్షణను కొనసాగించడానికి ఖైదీలను కుల ప్రాతిపదికన వేరు చేయాలని చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. కుల ఆధారిత వివక్ష వ్యక్తిగత ఎదుగుదలకు, అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని ఆర్టికల్ 21 పరిధిని గుర్తుచేసింది. అట్టడుగు వర్గాల ఖైదీల కుల దురభిమానాలను అధిగమించేందుకు జైలు వ్యవస్థలు తప్పనిసరిగా అనుమతించాలని, సమానత్వం గౌరవించే వాతావరణాన్ని అందించాలని తీర్పుచెప్పింది. జైళ్లలోషెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, డినోటిఫైడ్ తెగలు సహా అట్టడుగు వర్గాల పట్ల వేళ్లూనుకున్న వివక్షాపూరిత పద్ధతులను ప్రస్తావిస్తూ కుల ఆధారిత పక్షపాతాలను ఎదుర్కోవడానికి, డీనోటిఫైడ్ తెగసభ్యుల ఏకపక్ష అరెస్టులను నిరోధించడానికి అర్నేష్‌కుమార్ వెర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్- 2014, అమానతుల్లా ఖాన్ వర్సెస్ పోలీసు కమిషనర్ ఢిల్లీ-2024 కేసులను ఉదహరిస్తూ వీటిలో నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని బెంచ్ పిలుపునిచ్చింది. డీనోటిఫైడ్ తెగల సభ్యులు పుట్టుకతోనే నేరస్తు లుగా పరిగణించబడే వర్గీకరణ వారి గౌరవంగా జీవించే హక్కుకు హామీ ఇచ్చే ఆర్టికల్ 21 స్ఫూల ఉల్లంఘన అని పేర్కొంది. ఈ తీర్పులో సూచించిన విధంగా కులఆధారిత వివక్ష లేదా వివక్షాపూరిత పద్ధతులు ఇప్పటికీ జైళ్లలో జరుగుతున్నాయో లేదో గుర్తించేందుకు 2016 మోడల్ ప్రిజన్ మాన్యువల్ కిందఏర్పడిన జిల్లాలీగల్ సర్వీసెస్ అధికారులు, సందర్శకుల బోర్డు సంయుక్తంగా క్రమంతప్పకుండా తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ●

# 'మహిళా విజయం'తోనే దేశ సంక్షేమం

బి.మధుపాళి

రెండువేల నలభైయేడు నాటికి వికసిత్ భారత్ స్వప్నాలను సాకారం చేసుకోవడానికి దేశ సమ్మిళిత సుస్థిరాభివృద్ధితోపాటు అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా బలపడడం అనివార్యం అని తెలుసుకోవాలి. ఉద్యోగ ఉపాధుల కల్పనలో పురుషులతోపాటు మహిళలు కూడా విజయం సాధిస్తేనే సులభంగా భారత ప్రభుత్వ లక్ష్యాలు సిద్ధిస్తాయి. భారత ప్రభుత్వ గణాంక, కార్యక్రమ అమలు మంత్రిత్వశాఖ వివరాల కోసం 15యేళ్లు పైబడిన మహిళల లేబర్ పార్టిసిపేషన్ రేట్ 2017-18లో 24.6శాతం ఉండగా 2022-23లో 41.5శాతానికి పెరగడం కొంత ఊరటను ఇస్తున్నది. పట్టణ మహిళల ఎల్ఎఫ్‌సిఆర్ 2017-18లో 20.4 శాతం నమోదు కాగా 2022-23లో 25.4 శాతం వరకు చేరడం గమనించారు. 2022-23లో గ్రామీణ పురుషుల్లో ఎల్ఎఫ్‌పిఆర్ 80.2 శాతం ఉండగా, పట్టణ పురుషుల్లో 74.5 శాతం ఉండడం గమనించారు. గ్రామీణ మహిళల్లో 74 శాతం వరకు వ్యవసాయం లేదా వ్యవసాయ ఆధారిత రంగంలో మాత్రమే పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలతోపాటు విద్య (4.1శాతం), రిటైల్ వ్యాపారాలు (3.4 శాతం), వస్త్ర పరిశ్రమ తయారీ రంగాలు (3.1 శాతం) నిర్మాణ రంగాల్లో (2.5 శాతం) గ్రామీణ మహిళలు పనిచేస్తున్నారు. పట్టణ మహిళలు అధికంగా విద్యారంగం (12.6 శాతం) గృహ పనులు (11.6 శాతం), రిటైల్ వ్యాపారాలు (10.7 శాతం), వ్యవసాయ అనుబంధ రంగాలు (9.6 శాతం) రెడీమేడ్ వస్త్ర పరిశ్రమల్లో (8.5 శాతం) పనిచేయడం గమనించారు. గత ఆరు యేళ్లుగా గ్రామీణ మహిళలు స్వయం సహాయక బృందాలు హెల్ప్ (గ్రూప్స్) ద్వారా కొంత వరకు ఊరటను పొందడం జరిగింది. జాతీయ ఎల్ఎఫ్‌పిఆర్‌తో పోల్చితే 13 రాష్ట్రాల ఎల్ఎఫ్‌పిఆర్ తక్కువగా ఉండడం గమనించారు. దేశంలోనే యూపి, అసాం, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో దాదాపు 44 శాతం గ్రామీణ మహిళలు ఉన్నట్లు తేలింది. 2022-23లో నమోదైన పిఎల్ఎఫ్ఎస్ వివరాల ప్రకారం డిగ్రీ లేదా ఆపై పట్టాలు పొందిన మహిళలతో (గ్రామీణం 26 శాతం, పట్టణ మహిళలు 29 శాతం పని పొందగా) పోల్చితే ఒకేషనల్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు 37శాతం ఉద్యోగ ఉపాధులు దొరుకున్నట్లు స్పష్టం అవుతు న్నది. డిగ్రీపట్టా పొందిన మహిళల కన్న డిప్లమా పొందిన మహిళలు తక్కువగా ఉండడంతో ఉద్యోగ ఉపాధుల కల్పనలో సానుకూల ప్రగతి సాధించడంలో విఫలం కావడం జరుగుతున్నది. ఉద్యోగ ఉపాధుల కల్పనకు నేటి యువతకు యూనివర్సిటీ డిగ్రీలతోపాటు వృత్తిరంగాల్లో శిక్షణ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలను పెంచడం అనివార్యమని తెలుస్తున్నది. ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ అనుబంధ రంగాలు, ఫుడ్ ప్రాసెసింగ్, రెడీ మేడ్ వస్త్ర పరిశ్రమలు, డిజిటల్ కామర్స్,నాణ్యత పరీక్షలు, ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్, ప్యాకింగ్ లాంటి రంగాలకు సంబంధించిన శిక్షణలు ఇవ్వడానికి స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను సంస్థలను పెంచవలసిన అగత్యం ఏర్పడింది.ఈ క్రమంలో తెలంగాణ లాంటి రాష్ట్రాలు స్కిల్‌యూనివర్సిటీలను, ఒకేషనల్ సంస్థలను నెలకొల్పడం ఆహ్వానించదగిన పరిణామని గమనించాలి. ఇదే క్రమంలో కేంద్రప్రభుత్వం 2024-25 సంవత్సరానికి వెయ్యి ఐటిఐలను ఆధునీకరించడానికి, 500 లకుపైగా పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేయించడానికి నిధులు కేటాయించడం సంతోషదాయకం. భారత మహిళలు ఉద్యోగ, ఉపాధుల్లో చేరడానికి పని ప్రదేశాల్లో పిల్లల సంరక్షణ కేంద్రాలను (బేబీ కేర్ సెంటర్స్) ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎక్కువగా ఉన్నది. దేశ మహిళల్లో అధిక శాతం గృహ సంబంధ విధుల్లోనే ( 52 శాతం గ్రామీణ, 57 శాతం పట్టణ మహిళలు) మగ్గుతున్నారని తేలింది. దేశ మహిళల్లో 80శాతానికిపైగా పిల్లల పెంపకబాధ్యతలు,గృహ నిర్వహణ విధుల్లోనే తమ జీవితాలను గడుపుతున్నారనే కఠినవాస్తవం మహిళల దుస్థితిని తెలుపుతూ, స్త్రీ సమాజాన్ని అధికంగా వేధిస్తున్నది.ప్రతిరోజు సగటున మహిళలు ఐదు గంటలు, పురుషులు 1.5 గంటలు గృహ సంబంధ పనిలో నిమగ్నం అవుతున్నారని ఒప్రభుత్వ సర్వే వివరిస్తున్నది. కుటుంబ సభ్యులకు సేవలు లాంటి డొమెస్టిక్ పనుల్లోనే గడుపుతున్నట్లు మన అనుభవం స్పష్టం చేస్తున్న ది. ఇలాంటి ప్రధాన కారణాలతో భారతీయ మహిళలు ఇంటికి మాత్రమే పరిమితం అవుతూ సామాజిక, ఆర్థికప్రగతి బాటలకు దూరం అవుతున్నారు. పని కల్పనలో పురుషులకు ధీటుగా మహిళాలోకాన్ని కూడా జాగృత పరిస్తేనే పని ప్రదేశంలో లింగవివక్ష తగ్గి ఆర్థికప్రగతి వేగంపుంజుకుంటుంది. పని కల్పనలో లింగసమానవత్వం సాధిస్తేనే సమ్మిళిత అభివృద్ధినమోదై వికసిత భారత స్వప్నం సాకారం అవుతుంది. 2024నాటికి వికసిత్ భారత్‌గా రూపొందడానికి భారతీయ స్త్రీలను ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములను చేయాలి. ●

# ప్రజావాక్కు



### కొనలేం, తినలేం

మార్కెట్లో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. దసరా,దీపావళి పండుగల వేళ నిత్యావసరాలు, కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు అన్ని కూరగాయలూ సెంచరీ మార్క్‌కు చేరువ అవుతున్నాయి. పెరిగిన ధరలతో సామాన్యులు తిప్పలు పడుతున్నారు. తాజాగా కేంద్రప్రభుత్వం విదేశీ వస్తు దిగుమతులపై దిగుమతి సుంకాన్ని పెంచిన నేపథ్యంలో నిత్యావసర వస్తువులపై పెరిగినధరలు అమల్లోకి వచ్చాయి. ఈ ప్రభావంతో వంట నూనెధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఎక్కువమంది ఉపయోగించే పామాయిల్, పొద్దుతిరుగుడు నూనె ధరలు పైపైకి చేరాయి. ఈఔమధ్య కాలంలో వాతావరణ పరిస్థితులకు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పంటలు బాగా దెబ్బతిన్నాయి. ఇదే అదునుగా కొన్ని వర్గాలు నిత్యావసర వస్తువులను అనధికారికంగా నిల్వ చేస్తూ కృత్రిమ కొరత సృష్టించడం ద్వారా అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నర్

### ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి

ప్లాస్టిక్ కవర్ల వాడకం పూర్తిస్థాయిలో తగ్గలేదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ప్లాస్టిక్ కవర్‌ల వాడకం తగ్గాలంటే ముందుగా ప్లాస్టిక్‌ను తయారు చేసే కంపెనీలను పూర్తిగా నిషేధించాలి. వాటి స్థానంలో బట్టసంచుల, జూట్ బ్యాగులుతయారు చేసే ఫ్యాక్టరీలను ఎక్కువగా ప్రోత్సహించాలి.అలాగే మహిళా సంఘాలద్వారా బట్టసంచులు తయారు అగుటకు ప్రోత్సహించాలి. ప్లాస్టిక్ వాడే దుకాణాలపై చర్యలు తీసుకోవాలి, జరిమానా విధించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### బిఎస్ఎన్ఎల్ మరింత విస్తరించాలి

రిలయన్స్‌జియో, ఎయిర్‌టెల్, వాడోఫోన్, ఐడియాతో సహా భారతదేశంలోని ప్రైవేట్ టెలికాం కంపెనీలు గత నెలలో తమ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ రీచార్జ్‌ల ప్లాన్‌ల ధరలను భారీగా పెంచాయి. టారీఫ్ ధరలు పెంచడంతో ఇప్పుడు చాలామంది కస్టమర్లు బియస్ఎన్ఎల్‌వైపు మళ్లుతున్నారు. కావున కేంద్రప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరించాలి. ఎక్కువ టవర్లను ఏర్పాటు చేయాలి. అందరికి అందుబాటులో ఉంచాలి.

-డి. వెంకటరెడ్డి, బెంగళూరు

### ఎవరూ తగ్గడం లేదు

రష్యా,ఉక్రెయిన్ యుద్ధంలో ఎవరూ వెనక్కి తగ్గుతున్నట్లు కనిపించడం లేదు. దాడులు ప్రతిదాడులు ఎక్కువైపోయాయి. ఇక చావో, రేవో తెల్చుకునే స్థాయికి వచ్చాయి. ఉక్రెయిన్ కూడా రష్యాపై భీకర దాడులు చేస్తోంది. తాజాగా ఉక్రెయిన్, రష్యాలోని ఓ చమురు గిడ్డంగిపై దాడి చేసి తన ఉనికిని కాపాడుకుంది. మేమేమి తక్కువ కాదు అని, యుద్ధం ముగింపుకు వచ్చిందని, తమదే విజయమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కి పేర్కొనడం గమనార్హం. యుద్ధం వినాశనానికి దారి తీస్తుం ది. పైచేయికోసం అవి దాడులు చేసుకుంటున్నాయి. అంతేకాని యుద్ధ విరమణకు ముందుకు రావడం లేదు. మొత్తానికి చూస్తే ఎవరూ తగ్గడం లేదు. మరి ఈ యుద్ధానికి ఎప్పుడు ముగింపు ఉంటుందో కాలమే సమాధానం చెప్పాలి.

-కనుమ ఎల్లారెడ్డి, హైదరాబాద్

### మంచి తీర్పు

సుకన్య శాంత కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సంతోషకరమే.జైళ్లలో ఎక్కువసంఖ్యలో దళిత గిరిజన వర్గాల ప్రజలు ఏళ్లుగా ఉండిపోతున్నారు అన్నది ఎంత వాస్తవమో అక్కడ కేటాయించే పనుల విషయంలో కూడా తక్కువ కులం ఎక్కువ కులం కోణంలో పనుల కేటాయింపు సరికాదు. ఇది ప్రాథమిక హక్కులలోఉన్న అధికరణ 21,14,19కి వ్యతిరేకం అని పేర్కొనడం ద్వారా స్వేచ్ఛ సమానత్వం జీవించే హక్కుల కు వ్యతిరేకమని పౌరుల ప్రాథమిక హక్కులను నొక్కి వక్కాణించినట్టు అయింది. ఇదే అంశం ఇంతే చొరవ పుట్టుస్వామి కేసులోను, చంపకం దొర్రై రాజన్ కేసులో సంచార స్వేచ్ఛ గురించి మేనకా గాంధీ కేసులోను చెప్పినట్టు అయింది.

-భారత అవినాష్, జనగామ

### టిక్కెట్స్ బ్లాక్ వద్దు

నగరంలో క్రికెట్ సందడి మొదలైంది. 12న హైదరాబాద్‌లో జరిగే క్రికెట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతోంది. లక్షల మందిప్రేక్షకులు ఈ ఆటను చూడ్డానికి దేశం నలుమూల నుండి వస్తారు. టికెట్లు భారీ ధరలు పలుకుతాయి. సామాన్యులకు ఈ టిక్కెట్లు దొరక్క తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. కావునా ప్రభుత్వం బ్లాక్ టికెట్స్ అమ్మేవారిని గుర్తించి శిక్షించాలి. అందరికీ అందుబాటులో టికెట్స్ ధరలు ఉంచాలి. అలాగే పార్కింగ్ కూడా తగిన విధంగా ఉంచే ఏర్పాటు చేయాలి. అలాగే వచ్చే భారీ జనాలకు తగిన వసతులు కల్పించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

# పాలకులకు కనిపించని ప్రయాణికుల అవస్థలు

జి. అనురాధ

ప్రతిరోజు కోట్లాదిమందిని దేశమంతటా తీసుకెళ్లి, ప్రజలకు సేవలు అందించే అతి పెద్దరంగం భారతీయ రైల్వే. దేశంలో అత్యంత కీలక సేవారంగం అయిన భారతీయ రైల్వే వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నట్లుగా కనిపిస్తున్నది. దీనిని సహజ మరణానికి గురిచేసేందుకు సిద్ధం అయినట్లు అనిపిస్తుంది. కరోనా కాలంలో రద్దు చేసిన అనేక ప్యాసింజర్, సూపర్ ఫాస్టు రైళ్లు పునరుద్ధరించకపోగా కొన్ని ప్యాసింజర్ రైళ్లను సూపర్ ఫాస్టులుగా పేరు మార్పిడి చేసిన రైల్వే అధికారులు అదనపు చార్జీలు తీసుకుంటున్నారు. అత్యధిక మంది ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగపడుతున్న రైల్వేరంగం ఎడల కేంద్ర ప్రభుత్వానికి ఎంత మాత్రం శ్రద్ధ కనిపించటం లేదు. కోట్లాది మంది వినియోగించుకుంటున్న రైల్వేను, కేంద్ర ప్రభుత్వానికి ఎప్పుడు వదిలించుకోవాలనే కోరిక, సర్వం బడా కార్పొరేట్ శక్తులకు అప్పగించాలనే శ్రద్ధ మాత్రమే ఉన్నట్లు అర్థమవుతోంది. బడుగు, బలహీన వర్గాలు, పేదప్రజల అవసరాలను తీర్చే వైపున కాకుండా సంపన్నులు మాత్రమే ప్రయాణించే విధంగా రైళ్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా కనిపిస్తున్నది. వందేభారత్ ట్రెన్లు, ఏసీ రైళ్లను పెంచటం ద్వారా సాధారణ ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేకుండా పోయింది. అత్యధికమంది ప్రజలు వినియోగించుకొనే అవకాశాన్ని లేకుండా చేయటం భారతీయ రైల్వే వ్యవస్థను నిర్వీర్యం చేయటమే కాకుండా రైల్వేలను దివాలా తీయించి అప్పుడు పూర్తిగా ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లుగా కనిపిస్తున్నది. ప్రైవేటురంగంలో వందేభారత్ లాంటి రైళ్లను అధికంగా ప్రవేశపెట్టడం తెలంగాణ ఆంధ్రరాష్ట్ర పరిధిలో సరిపడే విధంగా రైళ్లు లేకపోవటం వల్ల ప్రజలు పడుతున్న అవస్థలను పాలకులు పట్టించుకున్న పాపాన పోవటం లేదు. రైల్వే వ్యవస్థను మెరుగుపరచటానికి రైళ్లను పెంచాలి. దూరప్రాంతాలకు వెళ్లే రైళ్లలో జనరల్ బోగీలను పెంచాలి. అంతర్గత ప్రాంతాలలో ప్యాసింజర్ రైళ్ల సంఖ్యను పెంచాలి. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజల అవసరాలు అధికంగా ఉంటున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం మరింత మెరుగైన చర్యలు తీసుకోవటం ద్వారా రైల్వేలకు ఆదాయాన్ని పెంచటానికి పూనుకున్నట్లు అవుతుంది. దక్షిణ భారతదేశంలో గొప్పగా జరుపుకునే పండుగలలో ముఖ్యమైన పండుగగా ఉన్న విజయదశమి, దీపావళి, సంక్రాంతి లాంటి పండుగల సమయంలో ప్రజల రద్దీ అధికంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో తగిన విధంగా రైళ్లను పెంచి రవాణా సౌకర్యాలు మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవటంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదుతో పాటు వివిధ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థుల విద్యాసంస్థలకు దసరా సెలవులు ఇవ్వటంతో సొంతఊర్లకు, బంధువుల ఇండ్లకు పోతుంటారు. ఉపాధి కోసం వచ్చినవారు, ఉద్యోగాలు చేసేవారు ఈ సమయంలో ఆంధ్ర నుంచి తెలంగాణకు, అక్కడి నుండిఇక్కడికి వెళ్లటం, దక్షిణ భారతదేశంలో వివిధ రాష్ట్రాలకు లక్షల సంఖ్యలో ప్రజల ప్రయాణాలు అధికంగా ఉంటున్నాయి. రైళ్లు ఈ సమయంలో కిక్కిరిసిపోతుంటాయి. దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రవాణా సంస్థ అయిన రైల్వేరంగం రోజు కోట్లాదిమంది ప్రజలను



గమ్యస్థానమునకు చేరవేస్తూ, సౌకర్యాలను తీరుస్తున్న భారతీయ రైల్వే కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉంది. ప్రస్తుత పండుగల సందర్భంలో రైళ్లను పెంచి, ప్రజలకు సరిపడా సౌకర్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం, భారతీయ రైల్వే అధికారులు ఎంత మాత్రమూ ఆలోచన చేసినట్లుగా కనిపించటం లేదు. అంతేకాకుండా ప్రస్తుతం నడుస్తున్న రైల్వేలలో ధనవంతుల సౌకర్యం కోసం ఏసీ బోగీలు ఉండే రైళ్లను నడుపుతున్నారు. అందులో జనరల్ బోగీలను ఒకటి రెండు మాత్రమే ఏర్పాటు చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నది. అంతేకాకుండా వందేభారత్ లాంటి రైళ్లు మరిన్ని పెంచే వైపు కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదే తప్ప, పేదలు వినియోగించుకునే ప్యాసింజర్ రైళ్లు పెంచటం,దూరపు ప్రయాణానికి జనరల్ బోగీలు తగిన సంఖ్యలో ఏర్పాటు చేసే వైపున ఆలోచించటం లేదు. పేదలు ఎక్కటానికి ఎంత మాత్రం అవకాశం లేని రైలుకు గరీబ్ రథ్ అని నామకరణం చేసి, పేదలకు మేలు చేసినట్లు ఆనందపడటం తప్ప, అందువల్ల పేదలకు ఒరిగిందేమీ లేదు. అంతేకాకుండా ఇటీవల రైల్వే మెయింటెనెన్స్ ట్రాక్ లైన్‌లో ఏర్పాట్ల పేరుతో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కాజీపేట జంక్షన్ మీదుగా సాధారణ ప్రజలు ప్రయాణించే అనేక రైళ్లను రద్దు చేయటం, దారి మళ్లించటంతో సికింద్రాబాద్ నుండి ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే, అటునుంచి తెలంగాణ వైపు వచ్చే ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. గత వారం రోజులుగా సికింద్రాబాదు నుంచి విజయవాడ వెళ్ళే రైళ్లు అన్నీ కిక్కిరిసిపోతున్నాయి. కేవలం రెండు జనరల్ బోగీలు ఉంటే దాని కోసం వందల సంఖ్యలో ప్రయాణికులు ఎగబడుతున్న పరిస్థితి. అందులో కాలుపెట్టే జాగాలేని పరిస్థితి నెలకొంది. ప్రయాణం కోసం పూటలు పూటలు స్టేషన్‌లో ప్రజలు పడిగాపులు పడుతున్నారు. అంతేకాకుండా ప్రతి రిజర్వేషన్ డబ్బాకు ఇద్దరు ముగ్గురు టిసిలు, పోలీసు సిబ్బంది ఉండి, రిజర్వేషన్ల డబ్బాలలో వయోవృద్ధులు,అనారోగ్యాలతో బాధపడుతూ ఉండేవారు,చిన్న పిల్లల తల్లులను మానవీయకోణంలో కూడా చూడకుండా అడ్డుకుంటున్నారు. ఇలాంటి ఇబ్బందులు గమనించే పరిస్థితి రైల్వేశాఖ అధికారులకు గాని, కేంద్ర ప్రభుత్వం గాని ఎంత మాత్రం లేదు. కేంద్ర ప్రభుత్వం సంపన్నుల కోసం మధ్యతరగతి వారి కోసమే కాకుండా దినకూలీలు, పేదవాళ్లకు ఉపయోగపడే విధంగా రైల్వేలను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకంగా ఇప్పుడు జరుపుకునే విజయదశమి (దసరా), దీపావళి, సంక్రాంతి లాంటివిప్రజలు అధికంగా జరుపుకునే పండుగల సందర్భంలో మరిన్ని రైళ్లను పెంచాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం కాజీపేట ప్రాంతంలో రైల్వేలో మూడో లైన్ ఏర్పాటు చేస్తున్న సమయంలో శాతవాహన, కృష్ణ, ఇంటర్సిటీ, గోల్కొండ లాంటి ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్టులు, పలు ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయటం వలన ఉద్యోగులు, వివిధ రకాల పనులకు వెళ్లి బ్రతుకుతున్నవారు, సాధారణ ప్రయాణికులు, అత్యధికంగా రైళ్లను వాడుతున్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను పడుతున్నారు. ప్రస్తుత సమయంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రాంతంలో ప్రజలు ఇంకా తీవ్రంగా అవస్థలను పడుతున్నారు. అందువలన ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ అధికారులు,కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో అదనంగా రైళ్లను వేయాలి. కరోనా కాలంలో రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను అన్నింటినీ పునరుద్ధరించాలి. ప్యాసింజర్ రైళ్లనే సూపర్ ఫాస్టులుగా పేరు మార్చి చార్జీలను రెట్టింపు చేసి, వసూలు చేస్తున్నారు. దీనికి పాత పద్ధతిలోనే ప్యాసింజర్ రైళ్ల చార్జీలను పెట్టాలి. సూపర్ ఫాస్టు, ఎక్స్‌ప్రెస్‌లలో అదనంగా జనరల్ బోగీలను ముందు, వెనుక పెంచాలి. పండుగ సమయంలో ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# యుఎస్ ప్రెసిడెంట్‌గా గెలిస్తే పుతిన్‌ను కలవబోను

## డెమోక్రటిక్ అభ్యర్థి, ఉపాధ్యక్షురాలు కమలాహారిస్



**వాషింగ్టన్, అక్టోబరు 8:** అమెరికాలో వచ్చే నెల అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆమె రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే రష్యా-ఉక్రెయిన్‌ల శాంతి చర్చల్లో భాగంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కలవబోనని ప్రకటించారు. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో వారి మధ్య శాంతి చర్చల్లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కలుస్తారా అని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆమె ఈ మేరకు బదులిచ్చారు. 'ఉక్రెయిన్ లేకుండా ద్వైపాక్షిక చర్చలు కావు. ఉక్రెయిన్ భవిష్యత్తుపై ఆ దేశమే చెప్పాలి' అని ఆమె పేర్కొన్నారు. ఇక, ఉక్రెయిన్‌పై రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విధానాలపై హారిస్ విమర్శలను పునరుద్ఘాటించారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఉండి ఉంటే పుతిన్ ప్రస్తుతం ఉక్రెయిన్‌లోని కీవ్‌లో అధికారాన్ని సాధించేవారన్నారు.

**ట్రంప్ అధ్యక్షుడయ్యే వరకు వెన్నంటే ఉంటా: మస్క్**

వచ్చే నెల అమెరికాలో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మద్దతు ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ట్రంప్ అధ్యక్షుడయ్యే వరకు తాను వెన్నంటే ఉంటానని మస్క్ వెల్లడించారు. టకర్ కార్ల్‌సన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ట్రంప్ గెలవకపోతే అమెరికాకు ఇవే చివరి ఎన్నికలని మస్క్ అభిప్రాయపడ్డారు. డెమోక్రాట్లు గెలిస్తే ప్రజాస్వామ్యానికి ముప్పని ఆయన ఆరోపించారు. ఇటీవల అమెరికాలో కీలకంగా మారిన వలసదారుల అంశంపై ఆయన స్పందించారు. ఉద్దేశపూర్వకంగా వారిని కొన్ని కీలక రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు తాను నమ్ముతున్నానన్నారు. వారికి పౌరసత్వం లభిస్తే వారు డెమోక్రాట్ల ఓటర్లుగా మారతారని విమర్శించారు. మరో నాలుగేళ్ల అమెరికాను పరిపాలిస్తే చట్ట విరుద్ధమైన చర్యలను అమలు చేస్తారన్నారు. ఫలితంగా స్వింగ్ స్టేట్స్ కనుమరుగవుతాయని విమర్శలు చేశారు.

# యుద్ధం ముగింపునకు భారత్ మద్దతు అవసరం

## ఇజ్రాయెల్ మాజీ ప్రధాని ఎహుద్ ఓల్మెర్ట్ ఆశాభావం



**టెల్‌అవీవ్, అక్టోబరు 8:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతుంది. ఈ ఘర్షణలు ప్రారంభమై ఏడాది పూర్తయింది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ మాజీ ప్రధాని ఎహుద్ ఓల్మెర్ట్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ముగించాలనే పిలుపునకు భారత ప్రధాని నరేంద్ర మోడీ మద్దతు ఇస్తారని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. అంతర్జాతీయ నాయకులలో భారత ప్రధాని ముఖ్యమైన నాయకుడని ఓల్మెర్ట్ పేర్కొన్నారు. 'ఇజ్రాయెల్-హమాస్‌ల సమస్యను పరిష్కరించేందుకు భారత్ నుంచి మద్దతు అవసరం. భారత్ అపారమైన, ముఖ్యమైన అత్యంత గౌరవనీయమైన దేశం. యుద్ధం ముగింపునకు ఆ దేశ నాయకత్వం మాకు, పాలస్తీనియన్లకు అత్యంత అవసరం' అని ఆయన పేర్కొన్నారు. యుద్ధం ముగించాల్సిన సమయం వచ్చిందన్నారు. గాజాలో యుద్ధాన్ని ఆపాలని ఇజ్రాయెల్ నిర్ణయించుకుంటుందని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. 'మేము హమాస్ సైనిక శక్తిని విచ్ఛిన్నం చేశాం. గాజాలోని అనేక సొరంగాలను ధ్వంసం చేశాం. ఇజ్రాయెల్‌కు చెందిన వారు ఎంతోమంది ఇప్పటికీ హమాస్ చేతిలో బందీలుగా ఉన్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి యుద్ధాన్ని ఆపవలసి వస్తే, అది కచ్చితంగా చేయాలి' అని ఆయన వెల్లడించారు. గత ఏడాది అక్టోబరు 7న హమాస్ దక్షిణ ఇజ్రాయెల్‌పై భీకర దాడులు చేశారు. ఈ దాడుల్లో 1,200మంది మృత్యువాతపడగా, 250 మంది బందీలుగా తీసుకెళ్లారు. ఈ దాడులకు ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు ప్రారంభించింది. వీటిలో 42 వేలమందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందగా, రెండు మిలియన్ల మంది నిరాశ్రయులయ్యారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# రేపటి నుంచి లావోస్ పర్యటనకు ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ప్రధాని నరేంద్రమోడతీ రెండు రోజులపాటు లావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. అక్టోబర్ 10,11 తేదీల్లో ఆయన లావోస్‌లో పర్యటించనున్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈ సందర్భంగా మోడీ 21వ ఆసియాన్, ఇండియా సమ్మిట్, 19వ ఈస్ట్ ఏషియా సదస్సులో పాల్గొననున్నారని పేర్కొంది. ప్రస్తుతం ఆసియాన్, ఇండియాకు లావోస్ అధ్యక్షత వహిస్తోంది. ఈ సమావేశాల్లో భారత్ వివిధ దేశాలతో భాగస్వామ్య ప్రాంతీయ ప్రాముఖ్యం కలిగిన అంశాలపై చర్చించే అవకాశముందని మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈ శిఖరాగ్ర సమావేశాల్లో భాగంగా మోడీ ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక విషయాలకు సంబంధించిన సమావేశాల్లోనూ పాల్గొననున్నారని సమాచారం. భారతదేశంలో యాక్ట్‌ఈస్ట్ పాలసీ వచ్చి దశాబ్దకాలం అవుతోంది. ఈ పాలసీ ఇండో, పసిఫిక్ అభివృద్ధికి కీలక స్తంభం వంటిది అని విదేశాంగశాఖ పేర్కొంది. కాగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వేళ ప్రధాని నరేంద్ర మోడీ ఇరుదేశాలను సందర్శించి యుద్ధం ముగింపు విషయంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన ఇటలీ, అమెరికాలోనూ పర్యటించారు. ప్రస్తుతం మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు భారత పర్యటనలో ఉన్నారు. ఇందులో భాగంగా ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోడీతో విస్తృతస్థాయిలో సమాలోచనలు జరిపారు.

# జమ్మూకశ్మీర్ తదుపరి సిఎంగా ఒమర్ అబ్దుల్లానే

## నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా వెల్లడి



**శ్రీనగర్, అక్టోబరు 8:** ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ దూసుకెళుతోంది. ఎన్నికల ముందే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న ఈ పార్టీ తాజాగా వెలువడుతున్న ఫలితాల్లో గెలుపు, ఆధిక్యాల్లో మ్యాజిక్ ఫిగర్‌ను దాటింది. దీంతో తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుమారుడు ఒమర్ అబ్దుల్లానే ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని తెలిపారు. పదేళ్ల తరువాత ప్రజలు తమ తీర్పును తెలియజేశారు. ఆగస్టు 5 నాటి నిర్ణయాన్ని తాము అంగీకరించడంలేదని స్పష్టంగా చెప్పారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు మా కూటమి నిరంతరం పోరాడుతుంది అని ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ప్రస్తుతం మధ్యాహ్నం 2 గంటల వరకు వెలువడిన ఫలితాల ప్రకారం నేషనల్ కాన్ఫరెన్స్ ఆధిక్యం, విజయం కలిపి 41స్థానాలతో దూసుకెళుతోంది. బిజెపి 29 స్థానాలకు పరిమితమైంది. పిడిపి 4, కాంగ్రెస్ 5, ఇతరులు 11 స్థానాల్లో కొనసాగుతున్నారు. ఇక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 46 స్థానాలు అవసరం.

# ఎన్నికలను తేలికగా తీసుకోవద్దు..

## హర్యానా ఫలితాలవేళ కేజ్రీవాల్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** హర్యానా అసెంబ్లీ ఎన్ని కల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర వ రాజ యా న్ని మూటగట్టు కుంది. ఒంటరిగా బరిలోకి దిగి చతి కిలబడింది. ఈ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఎన్నికల్లో అతివిశ్వాసం పనికి రాదని వ్యాఖ్యానించారు. ఎన్నికలు సమీపిస్తు న్నాయి. వాటిని మనం తేలిగ్గా తీసుకోకూడదు. ఎప్పుడూ అతివిశ్వాసంతో ఉండకూడదనేది ఈ ఎన్నికలు నేర్పిన పాఠం. ప్రతి ఎన్నిక, ప్రతి స్థానం కఠినమైనదే. విజయం కోసం కష్టపడి పనిచేయాలి. అంతర్గత పోరు ఉండకూడదు అని పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. ఆయన సొంత రాష్ట్రం హర్యానాలో ఆప్ ఖాతా తెరవలేదు. హర్యానాలో బిజెపి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పయనిస్తోంది. ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆప్ ఈ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడం వల్ల ఓట్లు చీలడం బిజెపికి లాభించిందనే చెప్పాలి. ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసివస్తుందని అంచనా వేసిన హస్తం పార్టీ ఆశలు తలకిందులైనాయి. చివరకు ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తారుమారయ్యాయి. ఇక త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ ఫలితాలతో ఆప్ అప్రమత్తంగా వ్యవహరించనుంది.



# హర్యానా ఇవిఎంలపై అనుమానం

### ఓట్లలెక్కింపులో అవకతవకలు:

### కాంగ్రెస్‌నేతలు జైరామ్‌రమేష్, పవన్‌ఖేరా

**న్యూఢిల్లీ,అక్టోబరు 8:** హర్యానాలో అసెంబ్లీ ఓట్ల లెక్కింపు సక్రమంగా జరగలేదని, ఎన్నికల ఓట్ల లెక్కింపు వివరాలను సకాలంలో అప్‌డేట్ చేయలేదని కాంగ్రెస్‌సీనియర్ నాయకులు జైరామ్ రమేష్, పవన్‌ఖేరాలు అనుమానాలు వ్యక్తం చేసారు. హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను తాము అంగీకరించడంలేదని వారు స్పష్టం చేసారు. ఈవిఎంలలో అవకతవకలు జరిగాయని ప్రజల అభీష్టాన్ని బిజెపి తారుమారుచేసిందని ఆరోపించారు. మధ్యాహ్నంవరకూ తాను ఈసీతో టచ్‌లో ఉంటూమూడు జిల్లాల్లోని ఈవిఎంలపై ఫిర్యాదు చేసినట్లు జైరామ్‌రమేష్ చెప్పారు. హర్యానాలో ఫలితాలు పూర్తిగా అనూహ్యంగా ఆశ్చర్యకరంగా ఉన్నాయని రమేష్ అన్నారు. క్షేత్రస్థాయికపరిస్థితికి పూర్తి విరుద్ధంగా ఉన్నాయన్నారు. ప్రజాభీష్టాన్ని తారుమారు చేయడమేనని ప్రజాస్వామ్య ప్రక్రియను నాశనం చేయడమేనని విమర్శించారు. మంగళవారం ఉదయమే ఈసీ వెబ్‌సైట్‌లో ఫలితాల సరళి అప్‌డేట్ సక్రమంగా జరగలేదంటూ జైరామ్ రమేష్ ఫిర్యాదు చేసారు. దీనిపై స్పందించిన ఈసీ కాంగ్రెస్ ఆరోపణలు బాధ్యతా రాహిత్యం అని పేర్కొంది. మరో కాంగ్రెస్ నేత పవన్‌ఖేరా కూడా హర్యానా ఫలితాలు అనూహ్యంగా ఉన్నాయన్నారు.

# ఒడిశాలో ప్రభుత్వ భవనాలకు కాషాయరంగు : అధికారుల ప్రకటన



**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ఒడిశాలోని బిజెపి ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, కార్యాలయాలను కాషాయం, ఎరుపు రంగుల్లోకి మార్చాలని నిర్ణయించింది. ఈ మేరకు ఓ అధికార ప్రకటనను సైతం విడుదల చేసింది. మరమ్మతులు, పునరుద్ధరణ పనుల్లో భాగంగా రాష్ట్రంలోని అన్ని కొత్త ప్రభుత్వ భవనాలకు అలాగే ప్రస్తుత భవనాలకు ఏకరీతిన రంగు వేయాలని నిర్ణయించాం. దీన్ని అనుసరించేందుకు ప్రభుత్వ ఆమోదాన్ని తెలియజేయాలని కోరాం అని ప్రజాపనులశాఖ స్పెషల్ సెక్రటరీ లక్ష్మీకాంత పాడి పేర్కొన్నారు. ఇక, భవనాల బయటి గోడలకు ఎరుపురంగు అంచులతో కాషాయం రంగు వేయనున్నట్లు అందులో వెల్లడించారు. వర్షాకాలం అనంతరం ఈ పెయింటింగ్ పనులు మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు వివిధ విభాగాల ఇంజనీర్లకు సైతం లేఖలు అందచేశారు. వివిధ శాఖలతో చర్చలు జరిపిన అనంతరం ప్రభుత్వ భవనాలకు ఏకరూప రంగు ఖరారు చేసినట్లు రాష్ట్ర మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ సైతం విలేకరులతో వెల్లడించారు.

# వైద్యుల ఆందోళనకు మద్దతుగా 50 మంది రాజీనామా

**కోల్‌కత్తా, అక్టోబరు 8:** బెంగాల్‌లోని కోల్‌కత్తా ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యవిద్యార్థిని హత్యాచారం ఘటనలో మరో కీలకపరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో రాష్ట్రప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూనియర్ వైద్యులుచేపట్టిన నిరాహార దీక్షకు సీనియర్ వైద్యులు, ఫ్యాకల్టీ సభ్యులు మద్దతుప్రకటించారు. మంగళవారం ఉదయం 15 మంది సీనియర్ వైద్యులు జూడాల నిరాహార దీక్షకు సంఘీభావంప్రకటించగా తాజాగా ఆర్జీకర్ ఆసుపత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు బోధనా సిబ్బంది మూకుమ్మడి రాజీనామాలు చేసారు. వీరంతా రాజీనామా పత్రంపై సంతకాలు చేస్తున్న విడియోలు వైరల్ అయ్యాయి. గత ఆగస్టు 9వ తేదీ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారం ఘటన దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తిమేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు.



తమ డిమాండ్లను నెరవే ర్చేందుకు రాష్ట్రప్రభుత్వం హామీ ఇవ్వ డంతో 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గతనెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఈక్రమంలోనే తమ భద్రతకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం నుంచి సానుకూల కార్యాచరణ లేదని చేపట్టిన నిరవధికదీక్ష మంగళవారానికి నాలుగోరోజుకు చేరింది. మంగళవారం సాయంత్రం పెద్ద ఎత్తున ఆసుపత్రి ఎదుట నిరసన ప్రదర్శన కూడా నిర్వహించారు.

# 'పట్టు' పట్టిన వినేశ్ ఫొగాట్: హర్యానా ఎన్నికల్లో విజయం

**చండీగఢ్, అక్టోబరు 8:** కుస్తీ యోధురాలు, కాంగ్రెస్ నాయకురాలు వినేశ్ ఫొగాట్ హర్యానా ఎన్నికల్లో విజయం సాధించారు. జులానా నియోజకవర్గం నుంచి గెలుపొందారు. పారిస్ ఒలింపిక్స్ వేదికగా తృటిలో పతకాన్ని చేజార్చుకున్న ఆమె ఎన్నికల సమరంలో మాత్రం ఓటమిని దరి చేరనివ్వలేదు. ఈ స్థానంలో బరిలో నిలిచిన బిజెపి అభ్యర్థి యోగేశ్‌కుమార్, ఆప్ అభ్యర్థి కవితా రాణి ఆమె చేతిలో పరాజయం పాలయ్యారు. గెలుపు అనంతరం వినేశ్ మీడియాతో మాట్లాడారు. ప్రజల ప్రేమ ఫలితాల్లో కనిపించింది. ఇది ప్రజల పోరాటం. అందులో వారు గెలిచారు. నేను వారి ప్రతినిధిని మాత్రమే. రాబోయే అయిదేళ్లపాటు ప్రజల అంచనాలు అందుకోవడానికి కృషి చేస్తా. ఈ దేశం నాకు ఇచ్చిన ప్రేమ, నమ్మకాన్ని నిలబెట్టుకుంటా అని తెలిపారు. వినేశ్ విజయంపై రెజ్లర్ బజరంగ్ పునియా అభినందనలు తెలుపుతూ పోస్టు పెట్టారు. విజయం సాధించిన భారత పుత్రిక వినేశ్ ఫొగాట్‌కు అభినందనలు. ఇది జులానా సీటుకు సంబంధించిన పోటీ కాదు. అలాగే ఏదో మూడు నాలుగు స్థానాలు, పార్టీల మధ్య పోరు అసలే కాదు. ఈ పోరు బలమైన అణచివేత శక్తుల మధ్య జరిగింది. అందులో వినేశ్ గెలిచింది అని ఆమె ఫొటోను షేర్ చేశారు. తన సమీప బిజెపి ప్రత్యర్థిపై ఆరువేల ఓట్ల తేడాతో ఆమె గెలుపొందారు. అక్టోబర్ 5న హర్యానాలో ఎన్నికలు జరగ్గా ఈ రోజు ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ రాష్ట్రంలో బిజెపి మూడోసారి అధికారాన్ని చేపట్టేదిశగా పయనిస్తోంది. తొలుత కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించినా తర్వాత కమలం ధాటికి నిలవలేక రెండో స్థానానికి పరిమితమైంది. ఇటీవల జరిగిన పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌లో వినేశ్ ఫొగాట్ అనర్హతకు గురైన సంగతి తెలిసిందే. 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఖాళీ చేతులతో ఆమె స్వదేశానికి చేరుకోవాల్సి వచ్చింది. ఆ పరిణామం యావత్ భారతావనిని బాధించింది. అనంతరం భవిష్యత్ కార్యాచరణను ప్రకటించిన ఆమె కాంగ్రెస్ చేరి రాజకీయ ప్రయాణాన్ని ఆరంభించింది.



# ముందస్తు సర్వేలు తలకిందులు!

## హర్యానాలో బిజెపి హ్యాట్రిక్

**చండీఘర్, అక్టోబరు 8:** లోక్‌సభ ఎన్నికల్లో జరిగిన నష్టం నుంచి బిజెపి గణనీయంగా కోలుకోగలిగింది. 90 నియోజకవర్గాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఏకైక అతిపెద్దపార్టీగా అవతరించింది. బిజెపి హర్యానాలో 48 స్థానాలు గెలుచుకుని మూడోసారి ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధంచేసుకుంటుంటే ఎన్నికల ముందస్తు సర్వేలను అనుసరించి కాంగ్రెస్ కూటమిదే హర్యానా అన్న ఫలితాలు తారుమారయ్యాయి. ఓటర్ల నాడిని రాజకీయ పార్టీలు పసిగట్టలేకపోయాయి. అందరి అంచనాలను తల్లకిందులు చేస్తూ ప్రభుత్వ వ్యతిరేకతను సైతం అధిగమించి హర్యానాలో బిజెపి ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి పగ్గాలుచేపడుతోంది. కేంద్రంలో బిజెపి హ్యాట్రిక్ సాధించినట్లే, హర్యానాలో కూడా బిజెపి హ్యాట్రిక్ సాధించింది. 37 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకుంది. ఐఎన్ఎల్‌డి రెండుస్థానాలు, ఇతరులు మూడుస్థానాలు గెలిచారు. కాగా అన్ని స్థానాలకు పోటీచేసిన ఆప్ బోణీచేయలేకపోయింది. అలాగే జన్‌నాయక్ జనతాపార్టీకూడా ఫలితాలు సాధించలేకపోయింది. హిందీ హార్ట్‌ల్యాండ్‌లోభాగంగా నిలిచిన హర్యానాలో పట్టునిలుపుకున్న పార్టీకి కొండంత బలం చేకూరింది. హర్యానా విజయంతో బిజెపి ఖాతాలోకి 13వ రాష్ట్రం చేరింది. 2029 ఎన్నికలకు సన్నాహాలను ఉత్సాహంగా ప్రారంభించాలన్న ప్రత్యర్థుల ఆశలపై నీళ్లుచల్లినట్లయింది. మోడీషా ద్వయాన్ని ఓడించడం అంత తేలికకాదన్న సంకేతాలు పంపించింది. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తల్లకిందులుచేసింది. ప్రభుత్వవ్యతిరేకతను సులువగా అధిగమించింది. జాట్ సామాజికవర్గం కాంగ్రెస్ వైపు వెళుతోందని గ్రహించిన బిజెపి ఒబిసి వర్గానికిచెందిన నాయబ్‌సింగ్‌సైనీకి ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టి ఆవర్గాలకు చేరువ అయింది. దీనితో రాష్ట్రంలో జాట్ వర్సెస్ నాన్‌జాట్ అన్న పోరాటం సాగింది. దళితుల్లో బలమైన జాతవ్‌లు కాంగ్రెస్‌పక్షం వహిస్తే మిగిలిన కులాలు బిజెపివైపు నిలిచాయి. అగ్రకులాలు, పంజాబీలు కూడా ఈ ఎన్నికల్లో బిజెపికి కలిసి వచ్చారు. లోక్‌సభ ఎన్నికల నష్టం పూడ్చుకునేందుకు బ్రాహ్మణులకు పార్టీ పగ్గాలు అప్పగించింది. 11సీట్లు ఈ వర్గానికి కేటాయించింది. కాంగ్రెస్‌పరంగాచూస్తే జాట్ దళిత్‌కూటమిని ఏర్పాటుచేసింది. అందుకోసమే సీఎం అభ్యర్థిని ప్రకటించకుండా బిజెపి జాగ్రత్తలు తీసుకుంది. మహిళలే లక్ష్యంగా బిజెపి చేసిన ప్రచారం కలిసొచ్చింది. రైతు ఆందోళనలతో వచ్చిన నిరసననుంచి బయటపడేందుకు 24 పంటలకు కనీస మద్దతుధర ఇవ్వాలని నిర్ణయించింది. ప్రభుత్వ వ్యతిరేకతను ఇలా తగ్గించుకోగలిగింది. నిరుద్యోగ యువతను ఆకర్షించేందుకు పది పారిశ్రామిక కారిడార్లతో 50వేల ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మించగలిగింది. ఇక అగ్నివర్‌లపరంగా కమలం పార్టీ ఎదుర్కొంటున్న ఇబ్బందులు కూడా హర్యానాలో తొలగిపోయాయి. పదిశాతం రిజర్వేషన్లు తోపాటు బ్యాంకు రుణాలు మంజూరు సరళీకృతం చేస్తామని ప్రకటించింది. బల్లెం వీరుడు నీరజ్‌చోప్రా హర్యానాకు చెందినవారే కావడంతో రాష్ట్రంలో క్రీడాసంస్కృతిని ప్రోత్సహిస్తున్నట్లు ఆవర్గానికి బలంగాచేరువకాగలిగింది. టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీం వంటివి కమలానికి కలిసొచ్చాయి. ఒలింపిక్ నర్సరీలు ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించింది. అలాగే ప్రతిభావంతులయిన నిరుద్యోగ యువత బిజెపి వెంటనే నడిచింది. రాష్ట్రనాయకత్వానికే పూర్తిస్వేచ్ఛనిస్తూ బిజెపి హర్యానాలోప్రధానిమోడీ సభలను కూడా కేవలం నాలుగుకే పరిమితంచేసింది. అసమ్మతి ఎక్కువ ఉన్న సగానికిపైగా ఎమ్మెల్యేలను మార్చేసింది. మొత్తం 60 మంది కొత్తవారికి టికెట్లు ఇచ్చింది. ఇక గురుగ్రామ్, రేవారి, మహేంద్రఘఢ్‌ప్రాంతాల్లో ఉన్న అహిర్వాల్ బెల్ట్ బిజెపికి అండగా నిలిచింది. 28 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ అర్బన్ ఓటర్లున్నారు. వారంతా ఈసారి కమలానికే ఓట్లువేసారు. 2019లో మిగిలినచోట్ల సీట్లు తగ్గినా ఈపసారి మాత్రం గతంకంటే ఒకటి ఎక్కువే బిజెపికి వచ్చింది. లోక్‌సభ ఎన్నికల్లో గురుగ్రామ్ రోహ్‌తక్, భివాని మహేంద్రఘఢ్‌లోని 11 అసెంబ్లీ సెగ్మెంట్లలో 10 కమలంతోనే నిలిచాయి.




# కాంగ్రెస్, బిజెపి మధ్యలో జిలేబీ!



**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** హర్యానా ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఇపుడు హర్యానాలో కాంగ్రెస్, బిజెపిమధ్యలో జిలేబి అన్న చర్చ తారస్థాయికి చేరింది. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జిలేబీ ప్రస్తావన తెచ్చారు. గోహనా ప్రాంతంలో మాట్లాడుతూ మాథురామ్ హల్వాయినుంచి తెచ్చిన ఆస్వీట్ల బాక్స్‌ను పట్టుకొని దేశవ్యాప్తంగా విక్రయించాలని ఎగుమతిచేయాలంటూ ప్రసంగించారు. దానివల్ల ఉపాధి పెరుగుతుందన్నారు. 20వేలనుంచి 50 వేలమందికి ఉపాధి లభించవచ్చన్నారు. మాథురామ్ వంటి వ్యాపార వేత్తలు కేంద్రం తెచ్చిన పెద్దనోట్ల రద్దు, జీఎస్టీవల్ల ఇబ్బందులు పడ్డారని అన్నారు. అప్పట్లో బిజెపినేత రవిశంకర్‌ప్రసాద్ కౌంటర్ ఇస్తూ నాకు గోహనా జిలేబీ అంటే ఇష్టం వాటి ఫ్యాక్టరీ అమెరికాలో పెట్టాలని రాహుల్ అంటున్నారు. అసలు వాటిని ఎలా తయారు చేస్తారు. ఎలా అమ్ముతారు అనేవి ఆయన అర్థంచేసుకోవాలి. ఆయనకు ప్రసంగాలు రాసేవారు ఈ విషయాలు స్పష్టంగా వివరించాలని ఎద్దేవాచేసారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో కూడా ప్రధానిమోడీ గోహనా జిలేబిని ప్రస్తాంచారు. కూటమి అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఐదుగురుప్రధానులు వస్తారని, ప్రధాని పదవి ఏమైనా మాతురామ్ జిలేబీయా పంచుకోడానికి అని ఛలోక్తులు వేసారు. ఇపుడు బిజెపి విజయం సాధించడంతో బిజెపి కౌంటర్ ఇస్తూ జిలేబీలకు పెద్ద మొత్తంలో జిలేబీలకు ఆర్డర్ ఇచ్చింది.

# దీపావళికి అయోధ్యలో రెండులక్షల దీపాలు

**అయోధ్య, అక్టోబరు 8:** దీపావళి పండుగరోజున అయోధ్యలో లక్షలాది దీపాలు వెలిగేఏర్పాట్లు జరుగుతున్నాయి. రామాయణయుగాన్ని తలపించే విధంగా అయోధ్య ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నారు. రామ జన్మభూమి ప్రధాన మార్గంనుంచి గర్భగుడ వరకూ భారీ అలంకరణ చేస్తున్నారు. ఈసారి దీపావళికి ఆలయ ప్రాంగణంలో రెండు లక్షల దీపాలు వెలిగించేందుకు సన్నాహాలుచేస్తున్నట్లు శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్టుప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ తెలిపారు. ట్రస్ట్‌చైనా వస్తువులు దీపాలను నిషేధించింది. రెండులక్షల దీపాలు వెలిగించి గిన్నిస్ రికార్డు నెలకొల్పే లక్ష్యంతో ఘనంగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. ట్రస్టుప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ మీడియాతోమాట్లాడుతూ దీపావళినాడు శ్రీరాముడు అయోధ్యకు తిరిగివచ్చే దృశ్యాలను పునశ్చరణచేయడమే లక్ష్యంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. భారత్ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని, మనం అంతా పండుగలను ఎలా ఎప్పుడు జరుపుకోవాలనే వివరాలను పండితులనుంచే తెలుసుకుంటామన్నారు. జన్మాష్టమి వంటి పండుగలను నక్షత్రం, ఆరోజు ఉదయం ఉన్న తిథి ప్రకారం జరుపుకుంటారని తెలిపారు. కాశీ పంచాంగాన్ని అనుసరించి దీపావళి అక్టోబరు 31న వచ్చిందని ఆరోజు రెండులక్షల దీపాలు వెలిగిస్తామన్నారు.



# సఫారీ బస్సులోకి చిరుత!

**బెంగళూరు, అక్టోబరు 8:** జూపార్కులో జంతువులు చూసేందుకు ఎగబడి వెళ్లే పర్యాటకులకు ఒక చిరుత వణుకు పుట్టించింది. సఫారీకోసం బయలుదేరి మినీబస్సులోకి ఎక్కేందుకు ప్రయత్నించి చిరుత బస్సులోని పర్యాటకులను సైతం గజగజ వణికించింది. ఆదివారం సాయంత్రం కర్ణాటకలోని బన్నెరఘట్ట బయోలాజికల్ పార్కులో చోటుచేసుకుంది. ఈఘటనను అదే బస్సులో ప్రయాణిస్తున్న పలువురుతమ కెమేరాల్లో బంధించారు. విడియోలో చిరుతపులి బస్సు కిటికీలోంచి లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించింది. చిరుతపులిని చూసిన పర్యాటకులు భయంతో కేకలు వేయడం విడియోలో కనిపించింది. చిరుతపులి బస్సు కిటికీకి వేలాడుతూ బస్సులోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తూనే ఉంది. అయితే సఫారీల సమయంలో ఇలాంటి ఘటనలు సర్వసాధారణమని బన్నెరఘట్ట బయోలాజికల్‌పార్కు అధికారులు చెప్పారు. ఈఘటనలో ఎవ్వరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

కొన్నిసార్లు చిరుతపులులు సఫారీ వాహనాలపై దూకుడు వైఖరిని ప్రదర్శిస్తాయని డిప్యూటి కన్సర్వేటర్ వెల్లడించారు.





## ఆచార్య రాచపాళెంకు జీవన సాఫల్య పురస్కారం

**అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో** స్పందన అనంత కవుల వేదిక అనంత సాహితీ లోకాన్ని ఆధునిక వైపు నడిపిస్తూ, ఆధునిక కవిత్వానికి దిశా నిర్దేశం చేస్తున్న ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి చం.స్పందన ఆత్మీయ సాహితీ జీవన సాఫల్య పురస్కారంను ప్రకటించింది. స్వర్ణ భారతి సాక్షిగా, పొలి, రెండు ప్రపంచాలు వంటి కవితా సంపుటాలను వెలువరించడంతోపాటు అనేక కవిత్వ విశ్లేషణ వ్యాసాలు రాసిన సుదీర్ఘ కృషికి గుర్తింపుగా స్పందన కన్వీనర్లు ఆచార్య రాచపాళెంను 2023 చం.స్పందన ఆత్మీయ సాహితీ జీవన సాఫల్య పురస్కారానికి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. త్వరలో అనంతపురంలో జరగనున్న జీవన సాఫల్య పురస్కార ప్రధాన సభలో ఆచార్య రాచపాళెంకు నగదు బహుమతితోపాటుగా, జ్ఞాపిక, శాలువతో ఘన సత్కార కార్యక్రమం జరుగుతుందని స్పందన అనంత కవుల వేదిక అధ్యక్షులు తూముచర్ల రాజారామ్, ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్ శాస్త్రి సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆచార్య రాచపాళెంకు చం.స్పందన జీవన సాఫల్య పురస్కారం లభించినందుకు స్పందన సభ్యులు షమీవుల్లా, అంకె శ్రీనివాస్, నందవరం కేశవరెడ్డి, రాధేయ, షేక్ నబి రసూల్, బండి నారాయణస్వామి, రాముడు, మధుర శ్రీ తదితర సాహితీ వేత్తలు హర్షం వెలిబుచ్చారు.

## కాదంబరి ఎవరో తెలియదు..

### వైఎస్సార్సీనేత విద్యాసాగర్ కట్టుకథ అల్లారు:

**వాంగ్మూలంలో సాక్షులు**

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కాదంబరీ జెత్వానీతో మాకు పరిచయం లేదు. ఆమె నుంచి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో 5 ఎకరాల భూమిని కొనుగోలు చేశామనటం అబద్ధం . అందుకు అడ్వాన్సుగా ఆమెకు రూ.5 లక్షలు చెల్లించలేదు. అని బాలీవుడ్ నటి జెత్వానీ కేసులో కీలక సాక్షులైన నాగేశ్వరరాజు భరత్‌కుమార్‌లు న్యాయాధికారి ఎదుట సోమవారం వాంగ్మూలం ఇచ్చారు. జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గత నెలలో ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా పోలీసులు ఇప్పటికే నటితోపాటు మరో సాక్షి శ్రీనివాసరావుల స్టేట్‌మెంట్లను కోర్టులో రికార్డు చేయించారు. సోమవారం విజయవాడలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కృష్ణా జిల్లా మొవ్వ మండలం కోసూరుకు చెందిన చిందా వీరవెంకట నాగేశ్వరరాజు, ఆయన అల్లుడు పెనమలూరు మండలం యనమల కుదురుకు చెందిన బోరుకాటి భరత్‌కుమార్‌ల వాంగ్మూలాలను మేజిస్ట్రేట్ నమోదు చేశారు. మాకు వైకాపా నేత కుక్కల విద్యాసాగర్‌తో పెద్దగా సంబంధాలు లేవు. ఆయన తండ్రి జడ్పీ మాజీ ఛైర్మన్ నాగేశ్వరరావుతో సాన్నిహిత్యం ఉండేది. విద్యాసాగర్ 2014లో వైకాపా తరఫున పెనమలూరు నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పుడే మేం చివరిసారిగా ఆయన్ను చూశాం. ఈ ఏడాది ఫిబ్రవరిలో కాదంబరిపై నమోదైన కేసులో మమ్మల్ని సాక్షులుగా చేర్చారు. జగ్గయ్యపేటలో విద్యాసాగర్‌కు చెందిన 5 ఎకరాల స్థలాన్ని ఆయన సంతకాన్ని ఫోర్జరీ చేసి తన పేరిట బోగస్ పత్రాలు సృష్టించి , మాకు విక్రయించిందని మేం అప్పట్లో స్టేట్‌మెంట్ ఇచ్చామన్నది అబద్ధం, ఈ కేసులోకి మమ్మల్ని అనవసరంగాలాగారు. మా పరువుకు భంగం కలిగించారు. దీనిపై కూచిపూడి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. తప్పుడు కేసు నమోదు చేసేందుకు విద్యాసాగర్ కట్టుకథ అల్లారు అని నాగేశ్వరరాజు భరత్‌కుమార్‌లు వాంగ్మూలంలో పేర్కొన్నారు.

## 800 మంది ప్రత్యేక పోలీసు అధికారులను కేటాయించండి..

### కేంద్రాన్ని కోరిన రాష్ట్ర హోంమంత్రి అనిత

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ వామపక్ష తీవ్రవాద కార్యకలాపాల నిర్మూలనకు భద్రతా సంబంధ వ్యయం పథకంకింద 800 మంది ప్రత్యేక పోలీసు అధికారులను కేటాయించాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి ఆధ్వర్యంలో జరిగిన నక్సల్ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు , మంత్రుల సదస్సులో ఆమె ఈ మేరకు ప్రత్యేక విజ్ఞాపన చేశారు. వామపక్ష ప్రభావం అధికంగా ఉన్న ఖమ్మం, విశఖపట్నం తూర్పుగోదావరి జిల్లాల్లో అదనపు మానవవనరులను మోహరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రత్యేక పోలీసు అధికారుల గౌరవ వేతనానికి సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన రూ.25.69 కోట్లు తిరిగి చెల్లించాలని కోరారు. గత ఏడాది జూన్‌లో వివిధ పనుల కోసం రాష్ట్రం నుంచి తరలించిన 5 కంపెనీల సీఆర్‌పీఎఫ్ బలగాలే అందుబాటులో ఉన్నాయని దీనివల్ల నక్సల్ నిర్మూలన కార్యకలాపాలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని వివరించారు. రాష్ట్రంలో తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలకు కేటాయించిన 346 మొబైల్ టవర్లలో ఇంకా 53 టవర్ల పనులు ప్రారంభించాల్సి ఉందని, వాటిని త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంతాల్లో 1455 కిలోమీటర్ల రహదారులు వంతెనల నిర్మాణం కోసం పంపిన ప్రతిపాదనలకు వెంటనే ఆమోదం తెలిపి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్తవలస మండల రెల్లి వద్ద గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటు కోసం 526 ఎకరాల భూమి గుర్తించామని ఆ ప్రాజెక్టుకు త్వరగా అనుమతివ్వాలని కోరారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల అక్రమరవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో యాంటీ నార్కొటిక్స టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని అనిత కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దాని సామర్థ్య నిర్మాణం, ఇతర రాష్ట్రాలతో కలిసి సంయుక్త టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు కేంద్రం నుంచి సహాయసహకారాలు అందించాలని కోరారు. దీనివల్ల రాష్ట్రంలో గంజాయి సమస్యను అరికట్టడంతోపాటు, నక్సలైట్లకు ఆర్థిక వనరులు సమకూర్చేవారి కార్యకలాపాలు అరికట్టేందుకూ వీలవుతుందని అమిత్‌షాకు వివరించారు. సీఎస్ నీరబ్‌కుమార్‌ప్రసాద్, డీజీపీ ద్వారకాతిరుమల రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కలిసిన నటుడు షాయాజీ షిండే



**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** చలనచిత్రాల్లో ప్రతి నాయక పాత్రదారి షాయాజీ షిండే ఏపీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పవన్‌తో షిండే పలు అంశాలపైన మాట్లాడుతూ ఒక నిబద్ధతతో పదవి బాధ్యతలు నిర్వహిస్తున్నందుకు అభినందించారు.ఆలయాల్లో ప్రసాదంతో పాటు భక్తులకు ఒక మొక్కను కుడా అందిస్తే పచ్చదనం పెరుగుతుందంటూ షిందు తన ఆలోచనను పవన్‌తో వ్యక్తం చేసారు.గతంలో ఇదే అంశంపై షిండే ఇటీవల ఒక మీడియా సమావేశంలో కీలకంగా ప్రకటించారు.తాను భావాలను పవన్ కల్యాణ్‌తో పంచుకుంటానని ఆయన తెలిపారు.అన్నట్లుగానే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యక్తిగత మజిలీ కార్యాలయానికి షిండే వచ్చి,ఆయనతో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.ఆ మేరకు పవన్‌కు షిండే వినతి పత్రం అందజేసారు.ఈ అంశంపై డి.,సీఎం పవన్ స్పందించారు.తప్పకుండా ఈ సూచనను సీఎం చంద్రబాబుతోను,తమ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటానని షిండేకు మాట ఇచ్చారు.ఈ విషయాన్ని జనసేన పార్టీ తన అధికారిక "ఎక్స్" వేదిక వెల్లడించింది.

## వడ్డీలతో పెరిగిపోతున్న దేవస్థానం బకాయిలు

### ఆటుపోటుల మధ్య శ్రీకాళహస్తి మున్సిపాలిటి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పురపాలకసంఘానికి కొందరు చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించకపోవటంతో అప్పులపై వడ్డీలకు వడ్డీలతో రానిబకాయిలు తడిసి మోపెడు లెక్కల్లో చూపుతుంది. అసలు కంటే వడ్డీల లెక్క నాలుగైదురెట్లు పెరిగింది. రాని బకాయిలు కోట్లలో చూపుతుంది. ఇక శ్రీకాళహస్తికి రావాల్సిన దేవస్థానం నుంచి మొత్తాలు వసూలు కావటం లేదు. అయితే చెల్లింపుల్లో దేవస్థానం నిర్లక్ష్యం వహించటంతో మున్సిపాలిటి అభివృద్ధిలో వెనుకబడుతుంది. అయితే అభివృద్ధి పనులు చేపట్టాలంటే పన్నులు వసూలు చేయాల్సిందే. 2016లో ఇక్కడ పని చేసిన ప్రస్తుత విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో పని చేస్తున్న ఇఓ మున్సిపాలిటికి 2004 నుంచి ఇస్తున్న పార్కింగ్ ఫీజులు రూ.30లక్షలకు ఎగనామం పెడుతూ తీర్మానం రాసారు.దాంతో మున్సిపాలిటికి ప్రతి ఏడాది వచ్చే రూ.30లక్షలు ఆదాయం తగ్గింది. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో 20,907 అసెస్‌మెంట్లు ఉన్నాయి. వాటి నుంచి ప్రతి ఏటా పన్నుల డిమాండ్ రూ.11కోట్ల డిమాండ్ ఉంది. అయితే ప్రతి ఏడాది సిబ్బంది పరుగులు తీసి వసూళ్లు చేస్తే 90శాతం వసూలు అవుతుంది. ఇక ప్రభుత్వ కార్యాలయాల నుంచి సుమారు రూ.6 కోట్లు బకాయిలు వసూలు కావాల్సి ఉంది. స్కిట్ కళాశాల రూ.80లక్షలు ఉంది. అయితే ఈ బకాయిలకు సంబంధించి కోర్టులో కేసులు నడుస్తున్నందువల్ల పెండింగ్, ఇక కేంద్ర సంస్థ రైల్వేస్టేషన్ రూ.15లక్షలు బకాయిలు ఉంది. దాంతో ఇక్కడ వసూళ్ళ కోసం కోర్టును ఆశ్రయించారు.ఈ కళాశాలను మూసివేసారు. విడిఓ ట్రైనింగ్ సెంటర్ రూ.12లక్షలు బకాయి ఉంది.ఇలా ప్రభుత్వ కార్యాలయాలకు సంబందించిన బకాయిలు వసూలు అవుతాయా? అని చర్చించుకుంటున్నారు. 2004కు పూర్వం దేవస్థానం కార్‌పార్కింగ్‌తో పాటు మున్సిపల్ పార్కింగ్ ఫీజులను వసూలు చేసే వారు. అయితే పుణ్యక్షేత్రంలో రెండు పార్కింగ్ ఫీజులు కట్టడానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారని భావించి ఒకే ఫీజు వసూలు చేయాలని అప్పటి నాయకులు తీర్మానించారు.

## నల్లమల అడవిలో అలుగును వేటాడిన వ్యక్తులను అరెస్టు చేసిన అధికారులు

**పెద్దదోర్నాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త** నల్లమల అరణ్యం పెద్ద దోర్నాల అటవీ శాఖ రేంజ్ పరిధి చిలకచర్ల బోడుగూడెం అటవీ ప్రాంతంలో అలుగు ను వేటాడి అమ్మకానికి సిద్ధమైన ఐదుగురు సభ్యుల గల ముఠాలో దోర్నాల అటవీ రేంజ్ అధికారులు ముగ్గురిని పట్టుకుని అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారైనట్లు ఫారెస్టు అధికారులు ఎస్‌కే మునీర్, నాయబ్ రసూల్ మగళవారం తెలిపారు. పరారైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అరెస్టు చేసిన వారిలో పెద్దదోర్నాల మండలం కొత్తూరు గ్రామానికి చెందిన మాండ్ల పెద్దన్న, సుందరయ్య కాలనీకి చెందిన మందా బాబురావు, జమ్మి దోర్నాలకు చెందిన చాట్ల దానమయ్యలు ఉన్నారు. పరారైన వారిలో పెద్దరవీడు మండలం ప్రగల్లపాడుకు చెందిన కుడుములు బయ్యన్న, చిలకచర్ల బోడుగూడానికి చెందిన దాసరి బుడ్డన్న ఉన్నట్లు డీఆర్ఓ నాయబ్ రసూలన, ఎఫ్ఎస్ఓ మునీర్ తెలిపారు. పల్లమల అటవిలో వేటాడిన అలుగును దళారుల ద్వారా అమ్మకానికి పెట్టినట్లు పారెస్టు అధికారులు గుర్తించారు. ఈ మేరకుఅందిన సమాచారం మేరకు చిన్న గుడిపాడు వద్ద ఆర్డిటీ కార్యాలయం వద్ద అనుమానంగా ఉన్న కొందరిని



అదుపులోకి తీసుకుని విచారణ చేయగా తీగ లాగితే డొంక కదిలింది. చల్లకచర్లకు చెందిన దాసరి బుడ్డన్న వేటాడిన అలుగును కొత్తూరుకు చెందిన మాండ్ల పెద్దన్న ద్వారా అమ్ముకునేందుకు ప్రయత్నం సాగించారు. మాండ్ల పెద్దన్న ప్రగల్లపాడుకు చెందిన కుడుముల బయ్యన్నను సంప్రదించి అలుగును అమ్మి పెట్టమని అప్పగించాడు. దీంతో కుడుముల బయ్యన్న వద్దకు మంద బాబురావు, చాట్ల దానమయ్యలు వెళ్లి బేరసారాలు కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో అదుపులోకి తీసుకున్న నిందితుల నుండి వారి ఫోన్ కాల్ డేటా ద్వారా అక్రమ రవాణా గుట్టు వ్యవహారం ఫారెస్టు అధికారుల విచారణలో బయట పడ్డట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు. ఇద్దరు నిందితులు పట్టుపడితే గాలి అలుగు ఎక్కడున్నది.. దీని స్మగ్లింగ్ వెనుక ఎవరు ఉన్నది పూర్తి సమాచారం వచ్చే అవకాశం ఉంది. ప్రగళ్లపాడుకు చెందిన వ్యక్తి అలుగును కోసుకుని వండుకుతిన్నట్లు తెలిపాడని, అలుగు తమ స్వాధీనంలో లేదని ఫారెస్టు అధికారులు తెలిపారు. మిగతా ఇద్దరు నిందితులు ఫారెస్టు అధికారులకు పట్టుబడితే అలుగు స్మగ్లింగ్ వ్యవహారం పూర్తిగా బయటపడుతుంది. ఏదీ ఏమైనప్పటికి గత వారం రోజులుగా ఫారెస్టు అధికారులు వన్య ప్రాణాలు వేటాడుతున్న వ్యక్తుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. ఇది లా ఉండగా వైద్య శాస్త్రంలో అలుగుకు ఎంతో ప్రాధాన్యత ఉంది. దీర్ఘకాలిక రోగాలకు, శక్తి సామర్థ్యాలకు అలుగు ఎంతో ప్రయోజనకారి అని, వైద్యం పేరుతో కొందరు వాటిని యధేచ్ఛగా వేటాడుతూ ఆ జాతి ఆనవాలు లేకుండా చేస్తున్నారు. పర్యావరణ సమతుల్యానికి వన్యప్రాంతంలో ఎంతగానో ఉపయోగపతాయి. జీవకోటికి పర్యావరణానికి ఉపయోగపడే వన్యప్రాణులు స్మగ్లర్ల చేతిలో బలి అవడం దురదృష్టం. వన్యప్రాణి సంపదను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో ఆహార భద్రత తనిఖీల కోసం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియాతో ఒప్పంద దృశ్యం

## ఆహారభద్రత కోసం ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐతో

### రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆహార భద్రత తనిఖీల కోసం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.ఈ మేరకు (ఎఫ్ఎస్ఎస్ఏఐ) కార్యాలయంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో రూ.88కోట్లు ఒప్పందం(ఎమ్‌వోయూ) జరిగింది.ఈ ఒప్పం దాన్ని అనుసరించి ల్యాబ్ లు, మౌలిక వసతులు ఏర్పా టుతో పాటు సిబ్బందికి ఎష్ ఎస్ఎస్ఏఐ శిక్షణ ఇవ్వనుంది. రూ. 40కోట్లుతో విశాఖ,తిరుమల, కర్నూలుల్లో ప్రభుత్వం మైక్రో బయాలజీ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో జిల్లాలో 5 ప్రాథమిక ప్రయోగ కేంద్రాలు,15 మొబైల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది., ప్రతి ల్యాబ్‌లో రూ.21కోట్లుతో మౌలిక వసతుల ఏర్పా టుకు ఒప్పందం కుదిరింది. గత అయిదేళ్ళలో ఆహార భద్రత,ప్రమాణాల్లో రాష్ట్ర ర్యాంకు దిగజారిన పరిస్థితుల్లో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ పందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏపీ ఆహార భద్రతా ప్రమాణాల చట్టం అమలుకు పటిష్టమై చర్యలు తీసుకున్నట్లు జరిగింది.ఎఫ్ఎస్ఎస్ఏఐ చీఫ్ ఎగ్జికూటివ్ ఆఫీసర్ జి,కమలవర్దనరావు,ఏపీ ఫుడ్ సెఫ్కిట కమీషనర్ సి.హరికిరణ్, ఎఫ్ఎస్ఎస్ఏఐ ఈ ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలకు ఉచిత ఇసుక అందించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కొల్లు రవీంద్ర

### తక్కువ ధరకే నాణ్యమైన మద్యం సరఫరా

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు ఉచిత ఇసుక అందించాలనే లక్ష్యంతో జులై 8 నుంచి రాష్ట్ర ప్రభుత్వంఉచిత ఇసుక విధానం అమల్లోకి తెచ్చిందని అక్టోబరు 16 నుంచి పూర్తిస్థాయిలో వినియోగదారులకు ఉచిత ఇసుకను అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర గనుల భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం మంత్రి నగరంలోని రహదారులు భవనాల అతిథుల గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం ప్రభావంతో జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంతం నుంచి ఇసుక బయటకు తెచ్చేందుకు అవకాశం లేదని, అయితే అక్టోబరు 16 నుంచి పూర్తిస్థాయిలో వినియోగదారులకు ఉచిత ఇసుకను అందు బాటులోకి తెస్తామని, ఆ లోపుగా ర్యాం పుల నిర్మాణం ఇతర రవాణా సౌకర్యాలను సమకూర్చటం జరుగుతుందన్నారు. జిల్లాల డీసిల్టేషన్ పాయింట్లు 28, మాన్యువల్ 8, సెమీ మేకనైజ్డ్ రీచ్‌లు 48 ఉన్నాయన్నాయని, అదేవిధంగా పట్టా భూములను గుర్తించి వాటి నుంచి సైతం డిమాండ్కు తగ్గ ఇసుకను అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉచిత ఇసుక విధానమును పర్యవేక్షించేందుకు అదేవిధంగా ధరలను నిర్ణయించేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ పర్యవేక్షిస్తుందన్నారు.వినియోగదారుల ఉచిత ఇసుక పొందుటకు కేవలం రవాణా, నిర్వహణ ఖర్చులు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. సొంత వాహనం కలిగిన వారు లోడింగ్ చార్జీలు మాత్రమే చెల్లించి ఇసుకను పొందవచ్చు అన్నారు. వినియోగ దారులకు తక్కువ ధరకే నాణ్యమైన మద్యాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక విధానాన్ని తీసుకొచ్చిందని, దీనిలో భాగంగా ఇటీవల 3336 షాపులకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. షాపు పొందేందుకు దరఖాస్తు ఫీజ్ రెండు లక్షలు చెల్లించి డ్రాలో పాల్గొనవచ్చని, ఇప్పటివరకు దాదాపు 20 వేల దరఖాస్తులు వచ్చాయని మంత్రి తెలిపారు.తర్వాతి దశలో గీత కార్మికులకు 10 శాతం 340 షాపులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎలాంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా డ్రా నిర్వహిస్తామన్నారు. భారతదేశంలోని ఏ ప్రాంతం నుంచైనా ఒక మనిషి ఎన్ని దరఖాస్తు లైన చేసుకొని డ్రాలో పాల్గొనవచ్చని ఆన్లైన్ ఆఫ్లైన్ విధానంలో కూడా ఈనెల 10 వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు బండి రామకృష్ణ తలారి సోమశేఖర్ కుంచె నాని ఇలియాజ్ పాషా, ఖాజావలి, కొట్టే వెంకటరావు పాల్గొన్నారు.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

## సిరులతల్లి శ్రీ మహాలక్ష్మి దేవిగా దుర్గమ్మ

### సిఎం పట్టువస్త్ర సమర్పణకు ఏర్పాట్లు ముమ్మరం

### దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 8, ప్రభాత'వార్త' :** బుధవారం దసరా ఉత్సవాల్లో శ్రీ అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున శ్రీ అమ్మవారిని దర్శించుకుంటారని, ఆమేరకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్రదేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. శ్రీమహాలక్ష్మిదేవిగా దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి ఇంద్రకీలాద్రి దిగువన మోడల్ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మూలా నక్షత్రం సందర్భంగా పెద్దఎత్తున ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అశేషంగా తరలివచ్చే భక్తజనానికి త్వరితంగా దర్శనమయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. సిఎం పట్టువస్త్ర సమర్పణ సందర్భంగా సామాన్యభక్తులకు ఎటువంటి ఇబ్బందులుండవని స్పష్టంచేశారు. మూడు క్యూలైన్లను మాత్రమే దర్శనానికి అనుమతిస్తామన్నారు. అన్ని క్యూలైన్లలోనూ ఉచిత దర్శనం మాత్రమే వుంటుందని, రు.100, రు.300, రు.500ల దర్శన టికట్లు రద్దు చేశామన్నారు. కార్యక్రమంలో దేవదాయ ప్రిన్సిపల్ సెక్రటరి సత్యనారాయణ, కలెక్టర్ జి సృజన, ఇఓ కె ఎస్ రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. మంగళవారం దుర్గమ్మ ఆలయంలోని మీడియా పాయింట్లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పురాణపండ శ్రీనివాస్ రచించిన హరే హరే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దుర్గమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించడానికి బుధవారం రానున్న సందర్భంగా నగరంలో కొన్ని ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తామని, ఆయా సమయాలకు అనుకూలంగా ట్రాఫిక్ నియంత్రణ చేపడతామని విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్ బాబు వెల్లడించారు. కెనకదుర్గ ఫ్లైఓవర్‌పై ఎటువంటి ట్రాఫిక్ ఆంక్షలుండవన్నారు. కాళేశ్వరరావు మార్కెట్ వద్ద వున్న ఫ్లైఓవర్‌పై మాత్రం ట్రాఫిక్ నిలిపివేస్తామన్నారు. ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న 4500 మందితో పాటు మరో 1100 మంది పోలీసులు విధులను 110 హోల్డింగ్ టీంలుగా నిర్వహిస్తార న్నారు. అన్నప్రసాదం కేంద్రాలు, ప్రసాదాలు విక్రయించే కౌం టర్ల వద్ద రద్దీ లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, అన్నదాన కేంద్రాల ఏర్పాట్లు, మంచినీరు, మజ్జిగ, పసిపిల్లలకు వేడిపాలు పంపిణీ వంటివి అందరికి అందేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. భారీ సంఖ్యలో వచ్చే భక్తులవల్ల తొక్కిసలాట జరగకుంటా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే అత్యవసర వైద్య సేవలందించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. అమ్మల గన్నమ్మ బెజవాడ దుర్గమ్మవారికి జరుగుతున్న దసరా ఉత్సవాల్లో తోబుట్టువు అన్నవరం శ్రీసత్యనారాయణ స్వామివారి తరపున శ్రీ అన్నవరం సత్యనారాయణస్వామి వారి దేవస్థానం నుండి ఆలయ అధికారులు పట్టువస్త్రాలను తీసుకొని దుర్గమ్మవారి ఆలయానికి రాగా వారికి మేళతాళాలు, మంగలవాయిద్యాలు, వేదమంత్ర పఠనాలతో పండితులు మంగళకరస్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లారు. శ్రీ అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించిన అన్నవరం సత్యనారాయణ స్వామివారి దేవస్థానం అధికారులకు దుర్గమ్మవారి జ్ఞాపిక, ప్రసాదం, శేషవస్త్రాలను అందించగా వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. జగజ్జనని దుర్గమ్మకు పెద్దకుమారుడు శ్రీ కాణీపాకం వరసిద్ధి వినాయక స్వామివారి తరపను శ్రీ కాణీపాకం వరసిద్ధి వినాయక స్వామివార్ల దేవస్థానం ఇఓ గురుప్రసాద్, పూతలపట్టు ఎమ్మెల్యే కె మురళీమోహన్ , ఆలయ అర్చకులు పట్టు వస్త్రాలను తీసుకొని దుర్గమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. వారికి మేళతాళాలు, మంగల వాయిద్యాలు, వేదమంత్ర పఠనాలతో పండితులు మంగళకరస్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లారు. శ్రీ అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించిన అన్నవరం సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఇఓ పట్టెం గురుప్రసాద్, పూతలపట్టు ఎమ్మెల్యే డా మురళీమోహన్ తదితర బృందానికి దుర్గమ్మవారి జ్ఞాపిక, ప్రసాదం, శేషవస్త్రాలను అందించగా వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.





దుర్గమ్మకు పట్టువస్త్రాలు తీసుకొస్తున్న కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం సిబ్బంది, ఎమ్మెల్యే గురుప్రసాద్

## పెండింగ్ బిల్లులపై ఉద్యమ కార్యాచరణ: ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే ఉద్యమ కార్యాచరణను ప్రకటించాల్సి ఉంటుందని తెలిపారు. పీఆర్‌టీయూ టీఎస్ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం రెండు రోజులపాటు హైదరాబాద్‌లో జరగగా.. సమావేశాల్లో ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తిరిగి రాష్ట్ర అధ్యక్షులుగా పింగిలి శ్రీపాల్ రెడ్డి ఎన్నిక కాగా.. రాష్ట్రన ప్రధాన కార్యదర్శిగా పుల్గం దామోదర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సరెండర్ లీవ్, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, మెడికల్, ఉద్యోగ విరమణ ప్రయోజనాలు మరియు రెగ్యులర్ వేతనాలకు సంబంధించిన సప్లిమెంటరీ బిల్లులు మొత్తం దసరా పండుగలోపు చెల్లించాలని.. లేనిపక్షంలో పెండింగ్ బిల్లుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణను చేపడతామన్నారు. ఉపాధ్యాయులు తాము దాచుకున్న సొమ్మును సైతం తమ అవసరాలకు సరైన సమయంలో పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున వెంటనే పెండింగ్ బిల్లులన్నీ ఏకమొత్తంలో చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను దసరా కానుకగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీ నివేదికను తెప్పించుకొని 50 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీని అమలు చేయాలన్నారు. అలాగే ఉద్యోగులకు సంబంధించిన నగదు రహిత హెల్త్‌కార్డులను జనవరిలోగా అమలు పరచాలని రఘోత్తమ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా మారుస్తాం

## కొత్త ప్రదేశాలను చుట్టేసి మధురానుభూతి పొందండి

### లాస్‌ఏంజెల్స్‌లో తెలంగాణ టూరిజం రోడ్‌షోలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణ చరిత్ర, సంస్కృతి వారసత్వం కేంద్రంగా పర్యాటకాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు తెలంగానలో ప్రపంచస్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు వారసత్వాన్ని కాపాడుకునేందుకు నూతన పర్యాటక విధానాన్ని రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అమెరికాలోని లాస్‌ఏంజెల్స్ లో తెలంగాణ టూరిజం రోడ్ షోలో పాల్గొన్న సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ సంప్రదాయం, ఆధునికత రెండింటి కలబోత తెలంగాణ అని అభివర్ణించారు. రాష్ట్ర నరపజల జీవన విధానాలు, ఆతిథ్య సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, పండుగలు, పర్యాటకుల మనసులను దోచుకుంటాయనీ, కొత్త ప్రదేశాలను చుట్టేసి కొత్త అనుభూతులు, సరికొత్త అనుభవాలు, పోగేసుకోవాలనీ అంతర్జాతీయ పర్యాటకులకు తెలంగాణ రాష్ట్రానికి ఆహ్వానం పలికారు. అలాగే, పర్యాటకంతో పాటు తెలంగాణలో పెరుగుతున్న పెట్టుబడుల అవకాశాలను ప్రస్తావించారు. హైదరాబాద్ నగరం దేశంలో మినీ ఇండియాగా ప్రసిద్ధి పొందిందనీ, ఆ నగరం ప్రపంచ స్థాయి ఐటి ఆరోగ్య సంరక్షణ, ఫార్మాస్యుటికల్స్ పరిశ్రమలకు కేంద్ర బిందువుగా ఎదిగిందని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీని పరిచయం చేస్తూ ఈ ప్రాజెక్టు ద్వారా ఫార్మాస్యుటికల్ పరిశ్రమల్లో అద్భుతమైన పెట్టుబడులకు అవకాశం ఉందన్నారు. ఈ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడిదారుల ఆకర్శణ కేంద్రంగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి ఎన్.ప్రకాశ్ రెడ్డి, శాన్‌ఫ్రాన్సిస్కో, కాలిఫోర్నియా కాన్సుల్ జనరల్ చిట్టిరెడ్డి శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## పోలీసు క్రీడల్లో తెలంగాణ డిఎస్‌పి లక్ష్మికి కాంస్యం

**హైదరబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్‌లో గత నెల 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగిన 73వ అఖిల భారత పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్‌లో సాంప్రదాయ యోగా విభాగంలో తెలంగాణకు చెందిన మహిళా డిఎస్‌పి టి.లక్ష్మి కాంస్య పతకం సాధించారు. 45 యేళ్ల నుంచి 55యే ళ్ల కేటగిరి సీనియర్ సి విభాగం లో ఆమెకు ఈ పతకం లభించింది. డిఎస్‌పి లక్ష్మి అంబర్‌పేట్ పోలీసు శిక్షణా కాలేజిలో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు డిఎస్‌పి లక్ష్మిని డిజిపి జితేందర్ తన కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### డిజిపి కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**హైదరబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** డిజిపి కార్యాలయంలో మంగళవారం నాడు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. డిజిపి జితేందర్‌తో పాటు సిఐడి, సైబర్ సెక్యూరిటీ, మహిళా భద్రతా విభాగం డిజి శిఖా గోయల్, నిఘా విభాగం డిజి, శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, ఆర్గనైజేషన్స్ అదనపు డిజి స్వాతి లక్రా, ఐజిలు సత్యనారాయణ, రమేష్ నాయుడు, డిఐజి గజారావు భూపాల్, మహిళా భద్రతా విభాగం డిఐజి రెమా రాజేశ్వరి తదితరులు పాల్గొన్న ఈ వేడుకల్లో డిజి పి కార్యాలయంలో పనిచేసే మహిళా సిబ్బంది కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా అధికారులు, సిబ్బంది కొంతసేపు తెలంగాణ రాష్ట్రంలో సాంప్రదాయ ంగా వున్న బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు డిజిపి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రులతో ముఖాముఖి కోసం గాంధీభవన్‌కు పొన్నం రాక

**హైదరబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం ఉదయం 9గంటలకు బిసి సంక్షేమశాఖ రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ రానున్నారు. ఇప్పటికే రేపటి కార్యక్రమానికి సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని మంత్రి పొన్నం జిల్లా డిసిసి అధ్య క్షులకు మండల కాంగ్రెస్ అధ్యక్షులకు ముఖ్య కార్యకర్తలకుఅనుబంధల సంఘాలకు లేఖలు రాసారు. ప్రజలు నేరుగావచ్చి తనకు ఫిర్యాదులు అందజేయాలని కోరారు.



## అప్పుడు ఎంతుండేది.. ఇప్పుడు ఎంతుంది!

### సర్వే ఆఫ్ ఇండియా ఆఫీసుకు హైడ్రా బృందం

### 1971 నాటి చెరువులు, నాలాల మ్యాప్‌లు పరిశీలన

### కబ్జాకు గురైన ప్రాంతాలను గుర్తించే పనిలో నిమగ్నం

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో హైడ్రా అంటేనే వణికి పోతున్నారు. ఎప్పుడు, ఏచోటకు హైడ్రా అధికారులు వస్తారోనని టెన్షన్ పడుతున్నారు. ఇక పలు చోట్ల అక్రమ నిర్మాణాలను టార్గెట్ చేస్తూ హైడ్రా ముందుకు సాగుతంది. మరోవైపు కబ్జాలకు గురైన చెరువులను గుర్తించేందుకు భారీ కసరత్తు చేస్తుంది. గొలుసుకుట్టు చెరువులకు ప్రసిద్ది చెందిన నగరంలో అసలు ఎన్ని చెరువులుండేవి..? ఇప్పుడు ఎన్ని ఉన్నాయనే లెక్కలు తేల్చేందుకు సర్వే ఆఫ్ ఇండియాతో కలిసి పనిచేస్తుంది. ఈక్రమంలో తెలంగాణలో చెరువులను గుర్తించేందుకు మంగళవారం సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో హైడ్రా బృందం సమావేశమైంది. హబ్సిగూడలోని సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ బిసి పరీడా సూపరిడెంట్ ఆఫ్ సర్వే డెబబ్రత పాలిట్‌తో పాటు ఇతర అధికారులతో హైడ్రా ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈసందర్భంగా సర్వే ఆఫ్ ఇండియా రూపొందించిన పాత మ్యాప్‌లను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. 1971-72 సర్వే ప్రకారం నగరంలో ఎన్ని చెరువులు ఉన్నాయి. ఎంత విస్తీర్ణంలో ఉండేవి ప్రస్తుతం వాటి పరిస్థితి ఏంటీ ?...నాలాలు ఎలా ..ఎంత విస్తీర్ణంలో ఉండేవి. ఇప్పుడు ఎంతమేర కబ్జా అయ్యాయి అనే అంశాలను మ్యాప్‌ల ద్వారా పరిశీలించారు. దశాబ్దాల క్రితం నాటి మ్యాప్‌లతో పాటు ..నేటిపరిస్థితిని సరిపోల్చుతూ చెరువులు, నాలాల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా కమిషనర్‌కు వివరించారు సర్వే ఆఫ్ ఇండియా అధికారులు. ఇప్పటికే హెచ్ఎండీఏ, ఇరిగేషన్, జిహెచ్ఎంసి నుంచి సేకరించిన చెరువుల జాబితాతో సర్వే ఆఫ్ ఇండియా వద్దఉన్న సమాచారాన్ని క్రోడీకరించి చెరువులు ,నాలాల పరిస్థితి, కనుమరుగైన చెరువులపై అవగాహన కల్పించారు.

## రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ నాగార్జున

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (టిజిఈఆర్సీ) ఛైర్మన్‌గా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దేవరాజు నాగార్జును నియమించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. దీనికి సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. త్వరలో ఈ నియామక ఉత్తర్వులు విడుదల కానున్నాయి. ప్రస్తుతం విద్యుత్ నియంత్రణ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేస్తున్న తన్నీరు శ్రీరంగారావుతో పాటు, ఇద్దరు సభ్యుల పదవీ కాలం ఈ నెల 29వ తేదీతో ముగియనుంది. అదే రోజు సాయంత్రం కొత్త ఛైర్మన్‌గా జస్టిస్ నాగార్జున బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక 1986లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్న ఆయన 1991 మే 1వ తేదీన జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. 2004లో సీనియర్ సివిల్ జడ్జిగా, 2019 సెప్టెంబరు నుండి కామారెడ్డి జిల్లా జడ్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం 2022 అక్టోబరు 18న హైకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. 2023 ఏప్రిల్‌లో మద్రాసు హైకోర్టుకు బదిలీ కాగా, అక్కడే పదవీ విరమణ చేశారు. కాగా తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తికి చెందిన జస్టిస్ నాగార్జున అక్కడే ప్రభుత్వ పాఠశాలలో హైస్కూల్, జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్, గుల్బర్గాలో ఎల్ఎల్‌బీ చదివారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్ఎం చేశారు. అమెరికాలోనూ న్యాయ శాస్త్రంలో పలు కోర్సు లు అభ్యసించారు.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 365

**హైదరాబాద్ (బేగంపేట), అక్టోబరు 8, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 395 ధరఖాస్తులు అందాయి. వీటిలో గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 125 ధరఖాస్తులు, రెవెన్యూ ధరఖాస్తులు 50, విద్యుత్‌శాఖకు సంబంధించి 36, మైనారిటీ శాఖకు సంబంధించి 30, పంచాయితీరాజ్, నగ్రామీణా భివృద్ధి శాఖకు సంబందధించి 28, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 5, ఇతర శాఖలకు సంబంధించి 121 ధరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్యలు కార్యక్రమంలో పాల్గొని ప్రజాభవన్‌కు వచ్చినవారి సమస్యలు తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించారు.

## హోటల్ గదిలో విషం తాగి కుటుంబసభ్యుల ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్ (బేగంపేట), అక్టోబరు 8, ప్రభాతవార్త:** ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కొత్తగూడం భద్రాద్రి జిల్లాలోని చెంచిపల్లి పోలీసుస్టేషన్‌లో భర్తపై భార్య కావ్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. భార్య కావ్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో భయాందోళనకు గురైన భర్త సృజన్, మామ భావన్నారాయణ, అత్త పద్మావతి నగరానికి చేరుకుని తాజ్ త్రీస్టార్ హోటల్ లోని 308 రూంలో దిగారు. తెల్లవారుజామున జ్యూస్‌లో విషపదార్థం కలిపి తాగారు. ముగ్గురూ అపస్మారకస్థితిలో ఉండడంతో హోటల్ సిబ్బందికి అనుమానం వచ్చి వెంటనే 108 ద్వారా సికిందరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసు పత్రికి తరలించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారం భించారు. క్లూస్‌టీం ఆధారాలు సేకరించారు. మహంకాళి ఎసిపి సర్దార్‌సింగ్, ఇన్‌స్పెక్టర్ పరశురాం హోటల్‌కు చేరుకుని గదిని పరిశీలించి వివరాలను సేక రించారు. కుటుంబ వివాదాలే ఈ ఘటనకు కారణమని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ కుటుంబసభ్యులు నాగోల్‌కు చెందినవారు కాగా భార్య పెట్టిన కేసుతో భయాందోళనకు గురై ఈ చర్యకు పాల్పడ్డారని సమాచారం. వీరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# పేదల సంక్షేమం ముఖ్యమా.. సుందరీకరణ ముఖ్యమా?

### కాంగ్రెస్ ప్రభుత్వమంటే గోల్‌మాల్ గ్యారంటీ

### చిరుఉద్యోగులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో బతుకమ్మ..దసరా పండుగ పూట పేదలు ఇబ్బంది పడుతుంటే పట్టించుకోకుండా.. రూ.1 లక్ష 50 వేల కోట్లతో మూసీనది సుందరీకరణ చేస్తానని సిఎం రేవంత్‌రెడ్డి ప్రగల్బాలు పలుకు తున్నారని..పేదల సంక్షేమం ముఖ్యమా..సుందరీకరణ ముఖ్యమా అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసినది సుందరీకరణ పేరిట ప్రభుత్వం చేస్తున్న చర్యలు మూలంగా హైదారాబాల్ కల తప్పిపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే గోల్డెన్ గ్యారంటీ కాదు గోల్‌మాల్ గ్యారంటీ అన్నారు. పండుగపూట వృద్దులు, వితంతువులు, బీడీ కార్మికులు, డయాలిసిస్ పేషెంట్లు, ఒంటరి మహిళలు పెన్షన్ రాక ఇబ్బం దులు పడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే బకాయి ఉన్న పెన్షన్లు విడుదల చేసి పేదలను ఆదుకోవా లన్నారు. అశా కార్యకర్తలు, అంగన్ వాడీలు, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, పార్టటైం ఆధ్యాపకులు సమయానికి జీతాలు రాక పండుగ పూట పస్తులుం డాల్సిన పరిస్థితి నెలకొంద న్నారు. పోలీసు సిబ్బం దికి టిఎలు, 10 నెలల సెలండర్ సెలవులు డబ్బులు చెల్లించకపోవడంతో ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు. హోం గార్డులకు, ఆర్‌పిలకు, వివోఎలకు సరిగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. 9,10 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే కార్మికులకు వేతనాలు, వంట సామాగ్రి డబ్బులు ఇవ్వడం లేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి పాలన అంతా గాడి తప్పి అస్తవ్యస్తంగా మారిందన్నారు. పండుగ పూట చిరు ఉద్యోగులకు వేతనాలు ఇవ్వకుండా ఉసురు పోసుకుంటున్నారని సిఎంపై అగ్రహం వ్యక్తం చేశారు. రెండులక్షల భర్తీ అడ్రస్ లేద న్నారు. గ్రామాల్లో నిరుద్యోగ యువత చర్చ పెట్టాలన్నారు. పంటలు చేతికి అందిన నేటికి రైతు భరోసాకు దిక్కులేదన్నారు. పంటల బోనస్ కాస్త బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎండగట్టాలన్నారు. కాంగ్రెస్ పాలనలో పంచాయతీ కార్యదర్శులు అప్పుల పాలవుతున్నారని తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కడవెర్గు రాజనర్సు, గుండు భూపేష్, కొండం సంపత్‌రెడ్డి, ఎర్ర యాదయ్య, ఎడ్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూలో బిజెపి విజయం చరిత్రాత్మకం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** జమ్ము ప్రాంతంలో బిజెపి విజయం చారిత్రాత్మకం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో కంటే ఎక్కువ సీట్లు, ఓట్లు పొందామని అన్నారు జమ్ము ప్రజలు మాతో ఉన్నారని మరోసారి నిరూపితమైందని, కాంగ్రెస్ ముక్త జమ్ముకశ్మీర్ సాధనలో మేం విజయం సాధించాం అన్నారు. కేంద్ర పార్టీ నాయకత్వం మార్గదర్శనంలో, జమ్ము కశ్మీర్ రాష్ట్ర నాయకులు ఐక్యమత్యంతో అన్ని స్థాయిలో కష్టపడి పనిచేశారన్నారు. జమ్ముకశ్మీర్ అసెంబ్లీ గతంలో ఎప్పుడు కూడా సంపాదించనన్ని ఎక్కువ సీట్లలో బిజెపి పార్టీ ఈ ఎన్నికల్లో విజయం సాధించిందన్నారు. ఇకపై జమ్ముకశ్మీర్ అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి మరింత కష్టపడి పనిచేస్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆత్మవిశ్వాసాన్ని తగ్గించామని, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారన్నారు. మోడిపై ప్రజలకున్న విశ్వాసమేంటో, జమ్ముకశ్మీర్, హరియాణా ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశారన్నారు. ప్రజలు చూపించిన విశ్వాసంతోనే జమ్ము ప్రాంతంలో 43 అసెంబ్లీ స్థానాల్లో బిజెపి 29 స్థానాలు గెలుచుకుందన్నారు. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ కేవలం ఒక్క సీటు మాత్రమే గెలిచిందన్నారు. కాంగ్రెస్ ముక్త జమ్మును ప్రజలు ఈ ఎన్నికల ద్వారా మరోసారి నిరూపితమైందన్నారు.

### హరియాణాలో బిజెపి విజయంపై ఎంపి ఈటల హర్షం

హరియాణాలో బిజెపి విజయం సాధించడంపై మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అలవికాని హామీలు ఇస్తుందని తేలిపోయిందన్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటక,



తెలంగాణ రాష్ట్రాల్లో పరిస్థితి చూస్తే తెలిసిపోతుందన్నారు. హామీలు ఇవ్వడమే తప్ప వాటిని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడం, కాంగ్రెస్ నైజం అన్నారు. ఎన్ని అడ్డదారులతొక్కైనా అధికారంలోకి రావాలనే ప్రయత్నం ఈ ఎన్నికలతో తేలిపోయిందన్నారు. జీతాలు కూడా చెల్లించలేని స్థితిలో హిమాచల్ ప్రదేశ్ చేరిందన్నారు. బిజెపి పని అయిపోయిందని కాంగ్రెస్ చేస్తున్న అబద్దపు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారన్నారు. బిజెపి వస్తే రిజర్వేషన్లు పోతాయని అబద్దపు ప్రచారం చేశారన్నారు. కాంగ్రెస్ చేస్తుంది విష ప్రచారం అని ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. అభివృద్ధి, దేశ సమగ్రత, ప్రశాంతత ఒక్క బిజెపితోనే సాధ్యం అని దేశ ప్రజలు నమ్ముతున్నారన్నారు. అందుకే బిజెపికి పట్టం కట్టారన్నారు.

### హరియాణాలో బిజెపి హాట్రిక్ విజయం మోడీ విజయం: డా.పొంగులేటి సుధాకర్‌రెడ్డి

హరియాణాలో బిజెపి హాట్రిక్ విజయం ప్రధాని మోడి విజయం అని బిజెపి సీనియర్ నేత డా.పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని హర్యాన ప్రజలు తిప్పికొట్టారన్నారు. హర్యాన అభివృద్ధికి ఓటేసింది. జమ్ములో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో జమ్ములో కూడా మార్పులు వస్తాయన్నారు. గత ప్రభుత్వాల ఓటు బ్యాంకు రాజకీయాలు జమ్ములో ఉన్నాయని, ఇసిపై కాంగ్రెస్ వ్యాఖ్యలు అసంబద్ధం అన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు కళ్లు తెరవకుంటే మహిళలతో చీపురు దెబ్బలు

### కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**హైదరబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** అంబర్‌పేట బతుకమ్మ కుంటను బిఆర్ఎస్ లీడరు సుధాకర్‌రెడ్డి నీరు మీరు కార్యక్రమంలో కబ్జ చేశారని బతుకమ్మ ఆడుకోకుండా చేస్తున్నారని ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కండ్లు తెరిచి కబ్జా నుంచి తప్పుకోవాలని లేదంటే మహిళల చీపురు దెబ్బలు తింటారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజ్యసభ మాజీ సభ్యులు వి.హనుమంతరావు తెలిపారు. గాంధీభవన్‌లో మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ ఇందిరాఘాంధీ ఇచ్చిన భూములు బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక దొరల చేతులకు పోయిందని ఆయన అన్నారు. చెరువులు కూడా కబ్జాచేశారని ఆవేదన చెందారు. అంబర్‌పేట బతుకమ్మకుంట చెరువుకు బిఆర్ఎస్ లీడరు సుధాకర్‌రెడ్డి కబ్జాచేసిండని ఆరోపించారు. ఎన్టీఆర్ హయంలో మహ్మద్ ఆజం అనే వ్యకినత బతుకమ్మ కుంట చెరువును ప్రభుత్వంకు అప్పగించాడని ఆయన గుర్తుచేసుకున్నారు. కవిత బతుకమ్మ నిర్వహించింది కానీ బతుకమ్మ కుంటను కాపాడలేదనిఅన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ కుంటను కాపాడాలని కోరారు. డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క బతుకమ్మ కుంటను పరిశీలించారు. సుధాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కబ్జాకు 20 చెరువులతో బతుకమ్మ కుంట మొదటిది మహిళలకు అన్యాయం జరిగితే ఊరుకోను అని అన్నారు. అడ్వేకేట్ జనరల్‌ను కలిసి పూర్తి ఆధారాలు ఇస్తా అన్నారు. వచ్చే సంవ్సరం బతుకమ్మ కుంటను ప్రభుత్వం చెవుచేయాలని ఆయన కోరారు.

# వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### పాల్గొన్న కేంద్రమంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ ఛైర్‌పర్సన్



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడలో ప్రతిఇల్లు పూల పరిమళంగా మారింది. పట్టణ కూడళ్లలో మధురంగా వినిపించిన పాటలకు అందరూ జత కలిసి నారీశక్తి స్పూర్తిగా అడుగులు వేశారు. కులాలకు అతీతంగా జరుపుకున్న పండుగ ఆత్మీయతకు అద్దంపట్టాయి. 7 రోజులపాటు ఎంగిలిపూల బతుకమ్మ నుంచి మొదలైన సంబురాలు సద్దుల బతుకమ్మతో ముగిసాయి. వేములవాడ పట్టణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. 30లక్షల రూపాయలతో మున్సిపల్ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వేము లవాడలో మిగతా ప్రాంతాలకు భిన్నంగా ఏడో రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కేంద్రమంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ ఛైర్ పర్సన్ మాధవిరాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, విమలక్క తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల కోసం బతుకమ్మ వేడుకల కోసం బతుకమ్మ వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు మిరుమిట్లు గొలిపాయి. బతుకమ్మ ఆడే ప్రాంతంలో హైమాస్ట్ లైట్లతో లైటింగ్, సీరియల్ బల్బులు ఏర్పాటు చేశారు. వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బతుకమ్మ ఆడుకునే ప్రాంతానికి వాహనాలు రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. పట్టణంలోని అన్ని కూడళ్లలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తీ తిరిగారు.

# ఒకే గొడుగు కిందికి గోదాములు

### కార్పొరేషన్లను గాడిన పెట్టాలి

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మార్క్‌ఫెడ్, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలోని గిడ్డంగులన్నింటినీ ఒకే గొడుకు కిందికి తీసుకొచ్చేలా ఇంటిగ్రేటెడ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. ఇందుల్ల అన్ని గోదాములను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు, రవాణా ఖర్చులు, ఆర్థిక భారం తగ్గుతుందని చెప్పారు. అలాగే కుంటుపడిన అన్ని కార్పొరేషన్లను గాడిలో పెట్టి తిరిగి పూర్వపు వైభవం తేవాలని ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం వివిధ కార్పొరేషన్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కొత్తగా తెచ్చిన సాఫ్ట్‌వేర్‌లో మార్పుతు చేస్తూ గోదాముల్లో సెన్సార్ల ద్వారా ఉష్ణోగ్రత, తేమను ఎప్పటకప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ ఏడాది కేటాయించిన ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లక్ష్యాన్ని జనవరి కల్లా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా అన్ని జిల్లాలోన పామాయిల్ ఫ్యాక్టరీ, నర్సరీల ఏర్పాటు నిమిత్తం ప్రభుత్వ భూమి కేటాయింపు కోసం చర్యలు తీసుకోవాలన్నారు.

జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, కంది తదితర ఉత్పత్తులను అనుకూల మార్కెట్ ధరకు విక్రయించాలని చెప్పారు. వరితో పాటు, ఇతర పంటలను 100 శాతం మద్దతు ధరలతో కొనుగోలు చేసే విధంగా అనుమతుల కోసం కేంద్రాన్ని కోరాలని పేర్కన్నారు. ఆగ్రోస్ కేంద్రాలను పునరుజ్జీవం చేసే విధంగా ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. అలాగే నేత కార్మికుల సంక్షేమం, దీర్ఘకాలిక ప్రయోజనం కోసం కృషి చేస్తోందన్నారు. ఈ కామర్స్, చేనేత లక్ష్మి తదితర వాటి ద్వారా అమ్మకాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, చేనేత ముఖ్య కార్యదర్శి శైలజాతో పాటు, వివిధ కార్పొరేషన్ల ఎండిలు, ఛైర్మన్లు పాల్గొన్నారు.

# నిద్రిస్తున్న భార్య తలపై సుత్తితో మోది హత్య

### పోలీసుస్టేషన్‌కు వెళ్లి లొంగిపోయిన భర్త

**హైదరాబాద్ (నార్సింగి), అక్టోబరు 8, ప్రభాతవార్త :** కుటుంబకలహాల కారణంగా రాత్రి సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న భార్య తలపై భర్త సుత్తితో మోది దారు ణంగా హతమార్చాడు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం హైదర్షాకోట్ మాధవీనగర్‌కాలనీలో నివసిస్తున్న కృష్ణవేణి(32), శ్రీనివాస్‌సాగర్‌కు 14 యేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఉదయ్(12), వైష్ణవి(10) సంతానం. కొన్నిరోజులుగా భార్యభర్తలు గొడవ పడుతూనే ఉన్నారు. పోలీసుస్టేషన్లలో పరస్పరం కేసులు పెట్టుకున్నారు. అయితే పెద్దలు, పోలీసులు సర్దిచెప్పడంతో కలిసి జీవిస్తున్నారు. కృష్ణవేణి గృహిణి కాగా, శ్రీనివాస్ స్థానికంగా టెంట్‌హౌస్‌ను నడిపిస్తున్నాడు. మంగళవారం తెల్లవారుజామున కృష్ణవేణి నిద్రిస్తుండగా ఆమె తలపై శ్రీనివాస్ సుత్తితో మోది హతమార్చాడు. తర్వాత ఇద్దరు పిల్లలను తీసుకొని నార్సింగి పోలీసుస్టేషన్‌కు వెళ్లి భార్యను హత్య చేశానని పోలీసులకు చెప్పి లొంగి పోయాడు. దీంతో పిల్లలిద్దరూ షాక్‌కు గురయ్యారు. పోలీసులు ఉదయం నాలుగున్నర గంటలకు హత్య జరిగిన ఇంటికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించగా క్లూస్‌టీం వచ్చి ఆధారాలు సేకరించారు. తర్వాత మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని హంతకుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా.. తండ్రి చేతిలోనే తల్లి చనిపోయిన విషయం తెలుసుకున్న కృష్ణవేణి ఇద్దరు బిడ్డలిద్దరూ, తల్లి, తోబుట్టువులు, బంధువులు ఘటనా స్థలానికి వచ్చి కన్నీరుమున్నీరయ్యారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని మృతురాలి బంధువులు డిమాండ్ చేశారు.

## ఆబ్కారీ భవన్‌లో బతుకమ్మ సంబరాలు

**హైదరబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ అనీ, ప్రపంచంలోనే అడబిడ్డలు పువ్వులను పూజించే సంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ అన్నారు. మంగళవారం ఇక్కడి నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆబ్కారీ భవన్‌లో పనిచేసే మహిళా ఉద్యోగులు అందరితో కలిసి బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తొమ్మిది రోజుల పాటు పసుపుతో చేసిన పూలతో ఏర్పాటు చేసిన బతుకమ్మ చుట్టూ ప్రదక్షిణ చేసి గౌరమ్మను పూజిస్తే అమ్మవారు కరుణిస్తుందని మహిళలు నమ్ముతారని పేర్కొన్నారు. అనంతరం బతుకమ్మ పాటలో ఉద్యోగులు ఆటాపాట నిర్వహించి దాండియా ఆడారు. శ్రీలలితా త్రిపుర సుందరి దేవాలయంలో నవరాత్రులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కె.విజయ, లక్ష్మి, విజయలత తదితర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# 'ఓదెల 2' ఫైనల్ షెడ్యూల్ షూటింగ్..

తమన్నా భాటియా, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్ కొలాబరేషన్‌లో హైలీ యాంటిసిపేటెడ్ సీక్వెల్ ఓదెల 2లో మునుపెన్నడూ చూడని పాత్రలో మెస్మరైజ్ చేయడానికి రెడీగా ఉన్నారు. 2021 బ్లాక్ బస్టర్ హిట్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీని అశోక్ తేజ డైరెక్టర్ చేస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్‌లుక్, పోస్టర్, బీహైండ్ ది స్క్రీన్ కంటెంట్‌తో సంచలనం సృష్టించింది. తన కెరీర్‌లో తొలిసారిగా తమన్నా ఈ సినిమాలో శివశక్తి పాత్రలో నటిస్తోంది. ఓదెల 2 చివరి షెడ్యూల్ ఓదెల విలేజ్‌లో జరుగుతోంది. మహాదేవుని ఆశీస్సులతో కాశీలో ప్రారంభమైన ఈ థ్రిల్లింగ్ సీక్వెల్ ఇప్పుడు ఓదెల మల్లన్న క్షేత్రంలో చిత్రీకరణ జరుగుతోంది. టీం ఐకానిక్ ఓదెల మల్లన్న ఆలయం, గ్రామంలోని అందమైన ప్రదేశాలలో కీలక సన్నివేశాలను షూట్ చేస్తోంది. తమన్నా, మురళీ శర్మ, హెబ్బా పటేల్, యువ, ఇతర నటీనటులు, చిత్రీకరణలో పాల్గొంటున్నారు. తమన్నా మొదటి సారి ఓదెల విలేజ్‌లో షూటింగ్ చేస్తున్నారు. ఈ చివరి షెడ్యూల్‌ను రూపొందించడానికి సహకరించిన ఓదెల గ్రామస్తులకు మేకర్స్ కృతజ్ఞతలు తెలిపారు. సంపత్ నంది సూపర్ విజన్‌లో ఓదెల 2 ఎమోషనల్ డెప్త్, అడ్రినలిన్-పంపింగ్ యాక్షన్‌తో నిండిన గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుంది. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రఫర్ సౌందరరాజన్ డివోపి కాగా రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్టర్.



# అందరికీ నచ్చే సినిమా 'జనక అయితే గనక'

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం జనక అయితే గనక. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. ఈ సినిమా దసరా సందర్భంగా అక్టోబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు సందీప్ రెడ్డి బండ్ల జనక అయితే గనక మూవీ గురించి ఆసక్తికరమైన విషయాలను తెలియచేశారు. **జనక అయితే గనక ఎలా స్టార్ట్ అయింది?** జనక అయితే గనక టైటిల్ మీనింగే తండ్రి అయితే ఏంటి అనేదే? ఇప్పటి జనరేషన్‌లో పెళ్లైన కొత్త జంట ఓ పాపనో, బాబునో కనటానికి ఎందుకంత ఆలోచిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితులేంటి? అనే విషయాన్ని మధ్య తరగతి నేపథ్యంలో తీసుకుని సినిమాగా చిత్రీకరించాం. **సినిమాలో కాన్సెప్ట్ ఆలోచన ఎలా వచ్చింది. ఎవరితో ముందుగా షేర్‌చేసుకున్నారు?** జనక అయితే గనక బేసిక్ ఐడియా ఎప్పటి నుంచో మనసులో ఉండింది. ఓ వ్యక్తి కండోమ్ కంపెనీపై కేసు వేస్తే ఎలా ఉంటుందనేదే ఆ ఆలోచన. కాకపోతే ఎలా డ్రైవ్ చేయాలనేది నాకు తెలియలేదు. **జనక అయితే గనక కథను ముందుగా నాగ చైతన్యకి చెప్పారా!** చెప్పానండి. కొన్నాళ్లపాటు ట్రావెల్ కూడా జరిగింది. అయితే అదే సమయంలో ఆయన శేఖర్ కమ్ముల ప్రాజెక్ట్‌తో బిజీగా మారారు. **ఇలాంటి కాన్సెప్ట్ తెలుగు ఆడియెన్స్‌కు ఎంత వరకు నచ్చుతుందని అనుకుంటున్నారు?** సీనియర్ ఎన్టీఆర్, చిరంజీవి వంటి స్టార్ హీరోలు లేడీ గెటప్స్ వేసినప్పుడు ఆడియెన్స్ ఆదరించారు. మాస్ ఇమేజ్ ఉన్న హీరోగా కొత్తగా ప్రయత్నించినప్పుడు ప్రేక్షకులు ఆదరించారు. **విజయ్ బుల్గానిన్ మ్యూజిక్..ఇతర టెక్నికల్ టీమ్ సపోర్ట్ గురించి చెప్పండి?** రీసెంట్‌గానే విజయ్ బుల్గానిన్‌కి ఫిల్మ్ ఫేర్ అవార్డ్ వచ్చింది. ఆయన తన సంగీతంతో సినిమాకు ప్రాణం పోశారు. కెకె లిరిక్స్ అందించారు. ఈ మూవీలోని నాపెళ్లాం పాట ట్రెండింగ్‌లో ఉంది. **మూవీలో అడల్ట్ థీమ్ ఏమైనా టచ్ చేస్తున్నారా?** సినిమాను చూస్తే అడల్ట్ థీమ్ మూవీ అనరు.


దర్శకుడు సందీప్ రెడ్డి బండ్ల


హుమా ఖురేషి నయా లుక్

# 'విశ్వం ప్రీ రిలీజ్ ఈవెంట్

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ విశ్వం. కావ్యా థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. దసరా కానుకగా అక్టోబర్ 11న సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని నిర్వహించారు. హీరో గోపీచంద్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాకి టెక్నీషియన్స్ అందరూ చాలా కష్టపడ్డారు. చాలా రిస్కీ ప్లేసెస్‌లో ఈ సినిమాని షూట్ చేశాం. అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు అన్నారు. డైరెక్టర్ శ్రీను వైట్ల మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. విశ్వం నిజంగా బ్యూటీఫుల్ జర్నీ. ఈ బ్యూటిఫుల్ జర్నీలో నా బెస్ట్ కో ప్యాసింజర్ గోపీచంద్. మా ఇద్దరితో ఈ జర్నీ స్టార్ట్ అయింది. తర్వాత వేణు వచ్చారు. తర్వాత విశ్వప్రసాద్ వచ్చారు. ఈ జర్నీ చాలా ఎంజాయ్ చేశాను అన్నారు. ప్రొడ్యూసర్ టిజి విశ్వప్రసాద్



మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నేను యుఎస్‌లో ఉన్నప్పుడు శ్రీను వైట్ల సినిమాలు ట్రైస్ బస్టర్స్. ఆయనతో కలిసి అసోసియేట్ అవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమాలో అవుట్‌అండ్‌అవుట్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. గోపీచంద్‌తో ఇది మా సెకండ్ మూవీ. ఇలాంటి మూవీస్ చాలా చేయాలని కోరుకుంటున్నాం. అక్టోబర్ 11న అందరూ వచ్చి సినిమాని ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను. థాంక్‌యూ అన్నారు. హీరోయిన్ కావ్య థాపర్ మాట్లాడుతూ, విశ్వం నాకు చాలా స్పెషల్ మూవీ. శ్రీను వైట్ల హీరోయిన్ అనే ట్యాగ్ నాకు చాలా ఆనందం ఇచ్చింది. ఆయన సపోర్ట్‌కి చాలా థాంక్యూ. ఆయన్నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. యాక్టర్‌గా మెరుగయ్యాను గోపీతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ అన్నారు. రైటర్ బివిఎస్ రవి మాట్లాడుతూ, నన్ను డైరెక్టర్‌ని చేసిన హీరో గోపీచంద్, నన్ను రైటర్‌గా నిలబెట్టిన దర్శకుడు శ్రీనువైట్ల వీళ్లిద్దరూ నాకు ఎంతో ప్రత్యేకం. వీళ్లిద్దరూ కలిసి చేస్తున్న సినిమా చాలా పెద్ద హిట్ అవ్వాలి అన్నారు ప్రొడ్యూసర్ వేణు దోనేపూడి మాట్లాడుతూ అందరికీ నమస్కారం. మా కుటుంబం 86 ఇయర్స్ నుంచి సినిమాల్లో ఇన్వాల్వ్ అయింది. నాకు ఇది ఫస్ట్ ఫిలిం. 1936 నుంచి వాళ్లు ఎలా అయితే మంచి సినిమాలు చేశారో అలాంటి మంచి సినిమాలు చేయాలనే ఉద్దేశంతో ఈ జర్నీ స్టార్ట్‌అయింది. శ్రీనువైట్లని తొలిసారి కలిసినప్పుడు మళ్లీ ఆడియన్స్‌ని నవ్వించాలి. హిట్ కొట్టాలి అనే పట్టుదలతో ఉన్నారు. ఈ సినిమా ఇచ్చిన శ్రీను వైట్లకి థాంక్స్ అన్నారు. అనీషా ఆంబ్రోస్ మాట్లాడుతూ, ఇందులో మదర్స్ సాంగ్‌ని మీరంతా చూసే ఉంటారు. ఆ సాంగ్‌లో పార్ట్ కావడం చాలా ఆనందంగా ఉంది.

# 'శ్వాగ్'లో ఆకట్టుకుంటున్న హీరోయిన్ రీతు వర్మ

అందం, ప్రతిభ గల అతి తక్కువ మంది తెలుగు హీరోయిన్స్‌లో ఒకరు రీతు వర్మ. ఆమె తన రీసెంట్ రిలీజ్ శ్వాగ్‌తో మరోసారి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో ద్విపాత్రాభినయం చేసి తన నటనతో మెప్పిస్తోంది రీజు వర్మ. పురుషాధిక్యాన్ని వ్యతిరేకించే వింజామర వంశ మహారాణి రుక్మిణి దేవి, అన్యాయాన్ని ఎదిరించే సివిల్ ఇంజినీర్ అనుభూతి పాత్రల్లో రీతు వర్మ సూపర్బ్ పర్ఫార్మెన్స్ చేసింది. శ్వాగ్ సినిమా గురించి మాట్లాడేవారు రీతు వర్మ పర్ఫార్మెన్స్ గురించి తప్పక



చెబుతున్నారు. రీతు వర్మ నటన హైలైట్‌గా నిలుస్తోందనే ప్రశంసలు వస్తున్నాయి. శ్వాగ్ సినిమాలోని క్యారెక్టర్స్‌ను ఛాలెంజింగ్ తీసుకుని నటించింది రీతు వర్మ. ప్రస్తుతం రీతు వర్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తోంది. హాట్ స్టార్ కోసం ఓ వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. రీతు వర్మకు ఈ సిరీస్ డిజిటల్ ఎంట్రీ కానుంది.

# 'యుఫోరియా' గ్లింప్స్ విడుదల

వైవిధ్యమైన సినిమాలు, భారీ చిత్రాలను తెరకెక్కించడంలో సెన్సేషనల్ డైరెక్టర్ గుణశేఖర్‌కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఆయన డైరెక్షన్‌లో యుఫోరియా అనే యూత్‌ఫుల్ సోషల్ డ్రామాని గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై నీలిమ గుణ నిర్మించారు. ఈ సినిమాకి విఘ్నేష్, లిఖిత, పృథ్వీ, శ్రీనిక ప్రధాన తారాగణం కాగా, భూమిక ముఖ్య పాత్రను పోషించారు. ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, కె.ఎల్ దామోదర ప్రసాద్ రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో దిల్ రాజు మాట్లాడుతూ, గుణ శేఖర్ మొదటి చిత్రం లాఠీ. అది చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. ఆయన ఎన్నో సక్సెస్‌లు చూశారు. ఫెయిల్యూర్స్ కూడా చూశారు. ఫెయిల్యూర్స్ తర్వాత వచ్చే సక్సెస్ ఆ సక్సెస్ ఇచ్చే క్లిక్కు వేరేలా ఉంటుంది. యుఫోరియా గ్లింప్స్ అదిరిపోయింది అన్నారు. కె.ఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, గుణ శేఖర్ వెర్సటైల్ దర్శకుడు. యుఫోరియా గ్లింప్స్ బాగుంది. విజువల్స్ బాగున్నాయి. ఆర్‌ఆర్ బాగుంది. ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు. గుణశేఖర్ మాట్లాడుతూ, యుఫోరియా గ్లింప్స్‌ను లాంచ్‌చేసిన దిల్ రాజు, దాముకి థాంక్స్. అంతా కొత్త వారితో ఈ చిత్రం చేశాను. తొంభై శాతం అంతా కొత్త వాళ్లే కనిపిస్తారు. కథను బేస్‌గా చేసుకుని ఈ ఫిల్మ్ చేశాను. ఏడాదిన్నర క్రితం ప్రాజెక్ట్ అనుకున్నాం. ఆరు నెలలు ప్రీ ప్రొడక్షన్ చేశాం. వీళ్లందరినీ ఆడిషన్స్ చేసి వర్క్ షాపులు చేసి షూటింగ్‌కు వెళ్లాం అన్నారు. నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ వరల్డ్ ఆఫ్ యుఫోరియా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా. మా గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన దిల్ రాజుకి, దాముకి థాంక్స్. చక్కగా తెలుగు మాట్లాడే వాళ్లు, థియేటర్ ఆర్టిస్టుల్ని ఈ సినిమాకు తీసుకున్నాం. ఆడియెన్స్ ఆశీర్వాదాన్ని సినిమాకు అందించాలి అని అన్నారు. విఘ్నేష్ మాట్లాడుతూ, యుఎస్‌లో బ్యాచిలర్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్, యాక్టింగ్ చేస్తున్నాను. సమ్మర్‌లో ఇక్కడికి రావడం, గుణ శేఖర్ లాంటి లెజెండ్ కంట్లో పడడంతో ఈ ఆఫర్ వచ్చింది. మొదటి సినిమాలోనే ఇంత మంచి పాత్ర లభించడం ఆనందంగా ఉంది. గుణశేఖర్ నుంచి ఇలాంటి కంటెంట్ వస్తుందని ఎవ్వరూ ఊహించి ఉండరు అన్నారు. శ్రీనిక రెడ్డి మాట్లాడుతూ, నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన గుణశేఖర్‌కి థాంక్స్ అన్నారు. పృథ్వీ రాజ్ మాట్లాడుతూ, మా ఈవెంట్‌కు వచ్చిన దిల్‌రాజు, దాము, మీడియాకు థాంక్స్ అన్నారు.



# 'అఘాతియా' ఫస్ట్ లుక్ రిలీజ్

అనేక బ్లాక్ బస్టర్ హిట్‌లను నిర్మించిన వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ డా.ఇషారి కె.గణేష్ ఇప్పుడు అనీష్ దేవ్ నేతృత్వంలోని డబ్ల్యూఎఎం ఇండియాస్‌తో కలిసి జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ ప్రధాన పాత్రలో పాన్ ఇండియా ప్రాజెక్ట్ అఘాతియా మూఈని నిర్మిస్తున్నారు. రాశి ఖన్నాతో పాటు యూరోపియన్ నటి మటిల్డా అండ్ అమెరికన్ నటుడు ఎడ్వర్డ్ సోన్నెన్‌బ్లిక్ కీలక పాత్రలను పోషించారు. ప్రొడక్షన్ హౌస్‌లు తమ అప్ కమింగ్ అఘాతియా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. లీడ్ యాక్టర్స్, ఆరి ఇంటెన్స్ ఫేస్‌లతో ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. ఈ పోస్టర్ అఘాతియా మునుపెన్నడూ లేని సినిమా అనుభూతిని అందిస్తుందని సూచిస్తుంది. ప్రముఖ హాస్యనటులు యోగి బాబు, విటివి గణేష్, మొట్టా రాజేంద్రన్ అండ్ రెడిన్ కింగ్స్లీ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం ప్రముఖ లిరిక్ రైటర్ పా. విజయ్, దీపక్ కుమార్ పతి సినిమాటోగ్రఫీని, శాన్ లోకేష్ ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. భారీ స్థాయిలో నిర్మించిన అఘాతియా ఎంటర్‌టైన్‌మెంట్ ఎలిమెంట్స్‌తో కూడిన ఫాంటసీ థ్రిల్లర్. ఈ సాన్ ఇండియా చిత్రం తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. సినిమా కోర్ థీమ్ జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ మధ్య బాండింగ్ చుట్టూ ఉంటుంది. ఇందులో రాశి ఖన్నా, మటిల్డా నటించిన ఫాంటసీ సన్నివేశాలు రివర్టిర్ స్క్రీన్‌ప్లేలో ఉండబోతున్నాయి. ఈ సినిమాలో దాదాపు 90 నిమిషాల పాటు అద్భుతమైన సిజి విజువల్స్ అలరించబోతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కి యువన్ శంకర్ రాజా సంగీతం సమకూరుస్తున్నారు. ఈ చిత్రం గురించి దర్శకుడు పా.విజయ్ మాట్లాడుతూ, అఘాతియా హ్యూమన్ ఎమోషన్స్‌తో ఫాంటసీని బ్లెండ్‌చేసిన డ్రీమ్ ప్రాజెక్ట్. ఇది మ్యాజిక్ గురించి మాత్రమే కాదు, పాత్రల మధ్య బాండింగ్ గురించి, తెలియని ప్రపంచంల గుండా వారి జర్నీని ఆవిష్కరించే అద్భుత చిత్రీకరణ అన్నారు.



# 'పుష్ప-2 ది రూల్ ఫస్టాఫ్ లాక్..

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప-2 ది రూల్. పుష్ప దిరైజ్ సాధించిన బ్లాక్ బస్టర్ విజయమే అందుకు కారణం. ఆ చిత్రంలోని ప్రతి అంశం సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకుంది. ఇప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న పుష్ప-2 గురించి ప్రతి అంశం సన్సెషనే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్



దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. డిసెంబర్ 6న చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన ఓ కీలక అప్‌డేట్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రం ఫస్ట్‌హాఫ్ లాక్ చేశారు. ఈ ఫస్ట్‌హాఫ్ అద్భుతంగా ఉందని, ప్రేక్షకులు ఎంత ఊహించుకున్నా అంకు తగ్గేదేలే లా ఉందని అంటున్నారు చిత్ర యూనిట్ సభ్యులు. ప్రస్తుతం ఈ చిత్రం బ్యాలెన్స్ షూటింగ్‌ను జరుపుకుంటూనే మరోవైపు నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన టీజర్, పాటలు ఎంతటి సంచలనం సృష్టించాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

# హ్యాపీ బర్త్ డే టు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ మారుతి

'తెలుగు ఆడియెన్స్ పల్స్ తెలిసిన దర్శకుడు మారుతి'..ఈ మాట చెప్పింది సాక్షాత్తూ మెగాస్టార్ చిరంజీవి. సరదా సన్నివేశాలు, ఫ్యామిలీ ఎమోషన్స్, చక్కటి హీరోయిజం కలిపి మన తెలుగు ప్రేక్షకులకు కావాల్సిన సినిమాలను అందిస్తున్న డైరెక్టర్ మారుతి రోజురోజుకూ దర్శకుడిగా ఎదుగుతున్నాడు. తన స్థాయిని పెంచుకుంటున్నాడు అంటూ చిరంజీవి గతంలో మారుతిని ప్రశంసించారు. డైరెక్టర్ మారుతి గురించి మెగాస్టార్ చిరంజీవి చెప్పిన మాటలు అక్షర సత్యాలు. ఈ రోజుల్లో అనే చిన్న చిత్రంతో దర్శకుడిగా తన ప్రయాణం మొదలుపెట్టి ఈ రోజు రెబెల్ స్టార్ ప్రభాస్‌తో భారీ పాన్ ఇండియా మూవీ రాజా సాబ్ తెరకెక్కించే స్థాయికి వెళ్లారు మారుతి. ఆయన దర్శకుడిగా ఎదిగిన తీరు చిత్ర పరిశ్రమలోని ప్రతి కొత్త దర్శకుడికి స్ఫూర్తికరం. సినిమా మీద ప్యాషన్‌తో డిస్ట్రిబ్యూటర్‌గా జర్నీ స్టార్ట్ చేశారు మారుతి. మంచి రచన చేయగల సామర్థ్యం ఉన్న మారుతి ప్రేక్షకులకు ఒక మంచిని చెబుతూనే థియేటర్స్‌కు వారిని ఆకర్షించగల కమర్షియల్ మీటర్‌లో స్టోరీలు రెడీ చేసుకున్నారు. అలా గుడ్ సినిమా గ్రూప్‌ను తన మిత్రులతో కలిసి స్థాపించి యూత్ ఫుల్ లవ్ స్టోరీగా ఈ రోజుల్లో తెరకెక్కించారు. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయి, చిన్న చిత్రాల్లో పెద్ద సక్సెస్‌ను అందుకుంది. అక్కడి నుంచి డైరెక్టర్‌గా, ప్రొడ్యూసర్‌గా మారుతి ప్రస్థానం మొదలైంది. బస్ స్టాప్, ప్రేమ కథా చిత్రమ్, భలే భలే మగాడివోయ్, మహానుభావుడు, ప్రతి రోజు పండగే వంటి బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా ఎదిగారు మారుతి. మారుతి సినిమా అంటే అటు ప్రొడ్యూసర్స్ ఇటు ఆడియెన్స్ అది ఖచ్చితంగ మంచి మూవీనే అవుతుంది అనంత నమ్మకాన్ని ఇచ్చారీ టాలెంటెడ్ డైరెక్టర్. సకుటుంబంగా ప్రేక్షకులు చేసే కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ రూపొందిస్తూ అన్ని వర్గాల ప్రేక్షకులకు దగ్గరయ్యారు డైరెక్టర్ మారుతి. మరోవైపు మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తన మిత్రుడు ఎస్‌కె ఎన్‌తో కలిసి సక్సెస్ ఫుల్ సినిమాలు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం రెబెల్ స్టార్ ప్రభాస్ హీరోగా భారీ పాన్ ఇండియా మూవీ ది రాజా సాబ్ రూపొందిస్తున్నారు మారుతి.



## అగరబత్తి అనుభూతి

**ఆస్వాదించే మనసు ఉండాలే కానీ, చుట్టూ పెరిగే ఎన్నో ప్రక్రియలు మనలో అంతులేని ఆనందాన్ని నింపుతాయి. అంతెందుకు..** పడుగలు, శుభకార్యాల వేళ దీపంతో పాటు అగరబత్తులనూ వెలిగించడం మన సంప్రదాయం కదా! చాలాసార్లు వెలిగించామా.. పూజ గది నుంచి బయటకు వచ్చేశామా అనుకుంటాం కానీ, ఆ ధూపాన్ని నిశితంగా గమనిస్తే ఉండే అనుభూతే వేరు. నిశ్శబ్దంగా ఉన్న గదిలో అగరబత్తిని వెలిగించాక వచ్చే ఆ



మొట్టమొదటి సువాసన మనసుకు ఎంతో హాయినిస్తుంది. ఆ పొగ గాల్లో రింగు రింగులుగా అటూ ఇటూ తేలిపోతూ నృత్యం చేస్తున్నట్లుగా అనిపిస్తుంది. ఎర్రగా వెలిగే దాని అంచు ఓ చిన్నసైజు నక్షత్రాన్ని తలపిస్తుంది. అగరుబత్తిని అలా చూస్తూ, సువాసనపీలుస్తుంటే మనసులో అనవసరపు ఆలోచనలు, గందరగోళం లాంటి దూరమవడంతోపాటు గతం తాలూకు జ్ఞాపకాలనూ పోగేస్తుంది. ఏదో తెలియని భక్తి భావాన్నీ అందిస్తుంది. అంతేనా, అర్థం చేసుకోవాలే కానీ, అందులో ఓ నీతిపాఠమూ ఉంది. అగరుబత్తీ కడ్డీ తనని తానే కాల్చేసుకుంటూ, సువాసనలను వెదజల్లుతూ చివరకు బూడిదను విడిచిపెడుతుంది. దీన్నిబట్టి శారీరక అందం శాశ్వతం కాదనీ, దాన్నుంచి వచ్చే సువాసన అంటే గుణం, విలువలు మాత్రమే శాశ్వతంగా నిలిచిపోతాయనే పరమార్థమూ మనకు చెప్పకనే చెబుతున్నట్లు అనిపిస్తుంటుంది. ◻

## ఉద్యోగాల్లో తల్లి, కూతురు పోటా పోటీ

చదువు ఆపేసిన పన్నెండేళ్లకు తిరిగి ప్రారంభించి ఏకంగా లెక్చరర్ ఉద్యోగం సాధించిన ఘనత తల్లిది. చిన్న వయసులో చైల్డ్ డవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉద్యోగం తెచ్చుకున్న ఘనత కూతురిది. ఇద్దరూ ఒకే ఏడు పోటీ పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకున్న తల్లి రైతు పద్మ, కూతురు అలేఖ్య పటేల్ సక్సెస్ ఇది.తల్లీ కూతుళ్లు పోటీ పడి చదువుకోవడం ఈ రోజుల్లో పెద్ద వింతేమీ కాకపోవచ్చు. కానీ ఇద్దరూ ఒకే ఏడు పోటీ పరీక్షలు రాసి, ఉత్తీర్ణత సాధించడం ఒక ఎత్తు అయితే.. విజయవంతంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం మరో ఎత్తు.



**పెద్ద కుటుంబంలో చిన్న కోడలు:** పెళ్లయిన 12 సంవత్సరాల తరువాత తిరిగి చదువును కొన సాగించాలనుకుంది పద్మ. అలా మొదలు పెట్టే..రాసిన ప్రతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది. డిగ్రీ పాసై అటుపైన పోస్టు గ్రాడ్యుయేషన్, బిఇడి, ఎంఇడి, నెట్ అర్హతలు సాధించి అంతిమంగా టిఎస్‌పిఎస్‌సి ద్వారా గురుకుల కళాశాలలో పిజిటిగా ఎంపికైంది. ఇప్పుడు సిరిపిల్ల జిల్లా చిన బోనాలలోని రెసిడెన్షియల్ కాలేజ్‌లో పిజిటిగా బాధ్యతలు నిర్వహిస్తోంది.

పద్మది మంథని దగ్గర రామకృష్ణపూర్. పదో తరగతి పూర్తయ్యాక వివాహం అయింది. ఎనిమిది మంది సంతానం గల పెద్ద కుటుంబానికి చిన్న కోడలుని. మా అమ్మాయి అలేఖ్య ఆరో తరగతి వచ్చే వరకు ఇంటి పనులు చక్కదిద్దడం, పిల్లల్ని స్కూల్‌కి పంపడం, వంటా వార్పుతోనే సరిపోయేది. పాప తన పనులు తాను చేసుకునే స్థితికి చేరుకుంది. ఈ క్రమంలో చూస్తుండగానే 12 ఏళ్లు గడిచిపోయాయి. చాలా సార్లు చదువుపైన నాకు ఇష్టం ఉందని గ్రహించిన మా వారు తిరిగి చదువుకొమ్మని ప్రోత్సహించారు. అలా అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాయలం ప్రవేశ పరీక్ష ద్వారా డిగ్రీ పూర్తి చేశాను. తొలి ప్రయత్నంలోనే పాసవడంతో మరింత ప్రోత్సహం లభించింది. ఆ తర్వాత రెగ్యులర్‌గా బిఇడి, ఆపై ఎంఇడి పూర్తి చేశాను. ఎంఇడిలో నాది రాష్ట్రంలో 9వ ర్యాంకు. జాతీయ పరీక్ష నెట్‌లో కూడా అర్హత సాధించాను. తొలి ప్రయత్నంలోనే రెసిడెన్షియల్ టీచర్‌గా ఎంపికయ్యాను. టిజిటి, పిజిఇ స్థాయి పోస్టుల్లో రెండేసిసబ్జక్టుల్లో తెలుగు, సోషల్‌కు ఎంపికయ్యాను. ఫైనల్‌గా పిజిటి తెలుగు జాయిన్ అయ్యాను అని వివరించింది పద్మ.

**అమ్మతో పోటీ పడిన కూతురు: ..** తనేమీ తక్కువ కాదనుకున్న కూతురు అలేఖ్య మరింత ఎక్కువగా శ్రమ పడి టిఎస్ పిఎస్‌సిలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకును సాధించింది. ఇప్పుడు శిశు సంక్షేమ శాఖలో రాజన్న సిరిసిల్ల జిల్లా సిడిపిఓ (చైల్డ్ డవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్)గా బాధ్యతలు నిర్వహిస్తోంది. తన విజయం గురించి అలేఖ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి చదువులో అమ్మా, నాన్నల ప్రోత్సాహం చాలా గొప్పది. నాన్న బాగా ఎంకరేజ్ చేశారు. పది, ఇంటర్మీడియోట్ 95 శాతం మెరిట్‌తో పాసయ్యాను. అప్పట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో స్మితా సభర్వాల్ అనేఐఎఎస్ ఆఫీసర్ కలెక్టర్‌గా ఉండేవారు. పరిపాలనలో మేడమ్ డైనమిజం చూసి చాలా ఆకర్షితురాలినయ్యాను. నేను కూడా కలెక్టర్ కావాలనుకునేంతగా స్ఫూర్తి పొందాను. అందుకే ఐఎఎస్ అకాడమీలో చేరి మూడేళ్ల డిగ్రీ పూర్తి చేశాను. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉద్యోగం కోసం టిఎస్‌పిఎస్‌సి పరీక్ష రాసి స్టేట్ ఫస్ట్‌లో మెరిట్ సాధించాను. ఉద్యోగంలో చేరేనాటికి 21 ఏండ్ల 10 నెలల వయసు చిన్న వయసులోనే పెద్ద ఉద్యోగంలో చేరిపోయానని ఇంట్లోందరూ మెచ్చుకున్నారు. రాష్ట్రంలోని అతి పెద్ద ప్రాజెక్ట్‌ను మానిటర్ చేసే హోదాలో చేరడం చాలా సంతోషంగా ఉంది. ఇంతటితో ఆగిపోకుండా సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నాను. సాధించగలననే నమ్మకం ఉంది' అని తెలిపింది.

**ఇంట్లో స్నేహితులం :** తల్లీ కూతుళ్లుగా బంధం నిర్ణయించినపనపటికీ ఇంట్లో ఇద్దరం మంచి స్నేహితులం. ప్రతి చిన్న విషయాన్ని షేర్ చేసుకుంటాం. ఇవి పెద్దవాళ్లు మాట్లడుకకునే మాటలు అని అమ్మ అనదు, ఇది నాకు మాత్రమే సంబంధించిన విషయం అని నేను అనుకోను. చదువు, ప్రిపరేషన్ గురించే కాదు ఇంటి పనుల్లోనూ పక్కా ప్లానింగ్‌తో చేసేవాళ్లం. మా చుట్టుపక్కల వీళ్లు తల్లి కూతుళ్లు అనే కన్నా ఇద్దరినీ మంచి స్నేహితులు అంటుండేవారు. ఒక సిస్టమాటిక్ ఆర్డర్‌లో రూపొందించుకున్న టైమ్ టేబుల్‌ను అనుసరిస్తూ తపరస్పరం ప్రోత్సహించుకుంటాం. అదృష్టవశాత్తు ఇదనదరికీ ఒకే జిల్లాలో పోస్టింగ్ రావడం చాలా సంతోషాన్నిస్తోంది. మా ఇద్దరి గురించి అందరూ మాట్లాడుకుంటున్నారని తెలిస్తే చాలా గర్వంగా ఉంటుంది అలేఖ్య. తల్లీ కూతుళ్లుగా తాము సాధించిన విజయాల వెను మా నాన్న కృషి ఉంది. పద్మ భర్త రమేశ్ సింగరేణి కాలనీలో చిరుద్యోగం. పెద్ద కుటుంబంలో చిన్నవారు. అయితేనేం అర్ధాంగి మనస్తత్వాన్ని, ఆమె అంతరంగానినన సరిగా అర్థం చేసుకుని చదువుకోవాలని ప్రోత్సహించాడు. ఈ వయసులో చదువెందుకు అని ప్రశ్నించిన వారికి చిరునవ్వుతో సమాధానస్తూనే ఉన్నత విద్య విషయంలోరాజీ పడలేదు. అందుకే తాము సాధించిన ఈ విజయాలకు సంబంధించిన క్రెడిట్ మొత్తం రమేష్‌కి దక్కుతుందని తల్లీ కూతుళ్లిద్దరూ ఆనందంగా చెబుతారు. ◻

### నేటి అలంకరణ

## శ్రీ సరస్వతి దేవిగా దుర్గమ్మ



"ఘంటాశూల హలాని శంఖమునలే చక్రం
ధనుస్సాయకం హస్తాబ్జైర్దధతీం ఘనాంత
విలసచ్ఛీతాంశు తుల్య ప్రభామ్ గౌరీదేహ సముద్భవాం
త్రిజగతామాధారాభూతాం మహా
పూర్వ మత్ర సరస్వతీ మనుభజే, శుంభాది దైత్యార్దినీమ్ ".

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 7వ రోజు మూలా నక్షత్రానికి ప్రత్యేక విశిష్టత ఉంది. చదువుల తల్లి సరస్వతీ రూపంతో దుర్గాదేవి దర్శనమిచ్చే రోజు. బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతిదేవిని పురాణాలు వర్ణిస్తున్నాయి. శ్వేత పద్మాన్ని ఆసనంగా అధిష్టించి వీణ, దండ, కమండలం, అక్షరమాల ధరించి, అభయ ముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను ఈ దేవి సంహరిస్తుంది. శ్వేత వర్ణంలో వుండే హంస ఈ తల్లికి వాహనం. ఆధ్యాత్మిక పరిభాషలో హంసను ఉచ్ఛ్వాస, నిశ్వాసలకు ప్రతీకగా పేర్కొంటారు. మన ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా ఈ తల్లి మన మనో వికాసం, బుద్ధి, జ్ఞాన చైతన్యం కలిగించి మోక్షమార్గంలో పరమపద సోపానాన్ని కలిగిస్తుంది. వ్యాసుడు, వాల్మీకి, కాళిదాసు మొదలైన లోకోత్తర చరిత్రులకు ఈమె వాగ్వైభవాన్ని వరంగా ఇచ్చింది. శరన్నవరాత్రులంటే శరత్ రుతువు కాలం లో వచ్చే మొదటి 9 రోజులు. అలాగే శారదా మాతను ఆరాధనకు ముఖ్యమైన రోజులు. అలాంటి శారదా మాతకు ప్రియమైన మూలా నక్షత్రం రోజున అమ్మవారు సరస్వతీ దేవిగా మనకు దర్శనమిస్తుంది. సరస్వతీదేవిని కొలిస్తే విద్యార్థులకు చక్కని బుద్ధి వికాశం కలుగుతుంది. త్రిశక్తి స్వరూపాలలో సరస్వతీదేవి మూడో శక్తి స్వరూపం. సంగీత, సాహిత్యాలకు అధిష్టాన దేవత. సకల జీవుల జిహ్వాగ్రంపై ఈమె నివాసం ఉంటుంది.

**అలంకారం:** తెలుపు లేదా క్రీమ్ వర్ణంతో కూడిన పట్టుచీర అంచు మాత్ర ం మెరూన్ రంగు కలిగి వుండాలి.

**మంత్రం:** "ఓం శ్రీం హ్రీం క్లీం మహాసరస్వత్యైనమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. పిల్లలకు పుస్తకాలు పంచుతూ, సరస్వతీదేవి అష్టోతరం పఠించాలి.

**నివేదన:** అమ్మవారికి దద్ధోజనం, పాయసం అమ్మవారికి నైవేద్యంగా సమర్పించాలి.

- భట్టిప్రోలు నటరాజకుమార్

## నేడు వెన్న ముద్దల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో 8వ రోజైన వేపకాయ బతుకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు తదితర పూలను ఎనిమిది ఎత్తుల్లో పేర్చి గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** బెల్లం దంచి, నువ్వులు, వెన్న కలుపుతారు. వాటి ముద్దులు చేస్తారు. ◻

## కాటన్ బాల్స్‌తో..

**కాటన్ బాల్స్..** ముఖానికి రోజ్ వాటర్ రాసుకోవడానికైనా, వేసుకున్న మేకప్ తొలగించుకోవడానికైనా, నెయిల్ పాలిష్‌ని తొలగించుకునే క్రమంలో.. ఇలా అతివల సౌందర్య సంరక్షణలో ఇవి చాలా రకాలుగానే ఉపయోగపడతాయని చెప్పచ్చు. ఇలా కేవలం బ్యూటీ విషయంలోనే కాదు.. ఈ కాటన్ బాల్స్‌ని ఇంట్లో మరిన్ని అవసరాల కోసం కూడా వాడచ్చుంటున్నారు నిపుణులు.



**ఇంటి అవసరాల కోసం...**

◆. ఇంట్లో చీమల బెడదను తగ్గించుకోవాలంటే కొన్ని వేడి నీళ్లలో కొద్దగా చక్కెర వేసి.. అందులో టీస్పూన్ బోరాక్స్ పొడి వేసి కలపాలి. ఇందులో ముంచిన కాటన్ బాల్‌ని చీమలున్న చోట పెడితే అవి చచ్చిపోతాయి.

◆ కొన్ని చుక్కల వెనీలా ఎక్స్‌ట్రాక్ట్‌ని కాటన్ బాల్‌పై వేసి వార్డ్‌రోబ్‌లో ఓ మూల ఉంచితే దుస్తులు సవాసనలు వెదజల్లుతాయి. అలాగే రిఫ్రిజిరేటర్‌లో నుంచి వచ్చే దుర్వాసనలు పోగొట్టడానికీ ఈ చిట్కాను పాటించచ్చు.

◆ .వంటింట్లో అప్పుడప్పుడూ దుర్వాసనలు రావడం మామూలే. ఇలాంటి సమయాల్లో కొన్ని కాటన్ బాల్స్‌ని ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్‌లో కాసేపు ఉంచి.. ఆ గిన్నెను ఓ మూలన ఉంచడం వల్ల ఫలితం ఉంటుంది.

◆ స్విచ్ బోర్డులు, డోర్ నాబ్స్, డోర్ స్టాపర్స్.. వంటి చిన్న చిన్న వస్తువుల్ని శానిటైజ్ చేయడా నికి పెద్ద, పెద్ద క్లాత్స్ కంటేచిన్న కాటన్ బాల్స్ ఉపయోగిస్తే సులభంగా పని పూర్తవుతుంది.

◆ ఎలుకలు, ఉడతలు, వంటివి గార్డెన్‌ను పాడుచేస్తుంటే.. వెనిగర్‌లో ముంచిన కొన్ని కాటన్ బాల్స్‌ని గార్డెన్ అక్కడక్కడా వేయండి. సమస్య ఇట్టే పరిష్కారమ వుతుంది. ◻

## సిలిండర్‌కూ ఓ కవర్ !

గ్యాస్ స్టవ్‌ను తుడిచినంత తరచుగా సిలిండర్‌ను తుడవము. దాంతో దానిపై దుమ్మూ, ధూళి పేరుకుని చూడానడనికి ఇబ్బందిగా ఉంటుంది. అలా కాకుండా ఉండేందుకు ఇప్పుడు సిలిండర్ కవర్లు కూడా మార్కెట్లోకి వచ్చే శాయి. రకరకాల డిజైన్లలో అందుబాటులోకి వస్తున్నాయి. వీటివల్ల సిలిండర్‌పై దుమ్ము



చేరకుండా ఉండడమేకాదు, చూడ్డానికీ అందంగా ఉంటుంది.

## భక్తితో గుడాన్నం..

తమిళనాడులో మధుర మీనాక్షీ, మైసూర్ చామండేశ్వరీ అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో గూడానాన్ని నివేదిస్తారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పరమాన్నం చేయడం మనందరికీ తెలిసిందే. నిజానికి సరైన కొలతలతో చేస్తే రుచి రెట్టింపు అవుతుంది. అదెలాగంటే.. ముందుగా కుక్కర్లో అరకప్పు బియ్యంలో ఒకటిన్నర కప్పుల నీళ్ల పోసి గంటసేపు నాన బెట్టాలి. చిట్టి ముత్యాల బియ్యం వాడితే గూడాన్నం చాలా రుచిగా ఉంటుంది. ఇవిలేకపోతే మనం రోజూవాడే బియ్యంతోనే చేసుకోవచ్చు. నాలుగు విజిల్స్ వచ్చేంతవరకూ ఉడికించి బాగా మెదుపుకోవాలి. రెండు



కప్పుబెల్లంతోనే చేసుకోవచ్చు. నాలుగు విజిల్స్ వచ్చేంతవరకూ ఉడికించి బాగా మెదుపుకోవాలి. రెండు కప్పుల బెల్లంలో పావుకప్పు నీళ్ల పోసి కరిగించాలి. బెల్లం ఎప్పుడూ బియ్యానికి నాలుగు రెట్లు ఉండాలి. పాత బెల్లం అయితే అన్నానికి మంచి రంగు వస్తుంది. కరిగిన బెల్లాన్ని వడకట్టుకోవాలి. దీంట్లో అననం కలిపి తక్కువ మంట మీద పావుగంటపాటు ఉడికించుకోవాలి. టేబుల్‌స్పూన్ చొప్పున నెయ్యివేసుకుంటూ మధ్యలో కలుపుతూ ఉండాలి. దీనికి అరకప్పు వరకూ నెయ్యి అవసరం అవుతుంది. దీంట్లో రెండు చిటికెల పచ్చ కర్పూరం, చిటికెడు యాలకుల పొడి వేసి బాగా కలిపి దించేయాలి. చివరగా కొంచెం నేతిలో గుప్పెడు జీడిపప్పు వేసి ఎర్రగా వేయించి గుడాన్నంలో కలపాలి. తర్వాత గూఆననన ప్రీత మానస అంటూ అమ్మవారిని శ్రద్ధాభక్తులతో ప్రార్థిస్తూ నివేదించడమే.దీన్ని అరటిపండు ముక్కతో కలిపి తమిళనాడు లోని ఆలయాల్లో భక్తులకు ప్రసాదంగా ఇస్తారు. ◻

## సమస్యను పరిష్కరించుకునేలా..

మీ పిల్లలు ఇంటి పనుల్లో మీకు సాయ పడతారా? అని ఎవరైనా అంటే కొందరికి చిర్రెత్తుకొస్తుంది. మా వాళ్లకి ఆ అవసరం లేకుండా చేస్తున్నాం అంటూ గొప్పగా చెబుతారు. కానీ, దీనివల్ల కష్టించే తీరునీ, కలుపుగోలుతనాన్నీ, సామాజిక చొరవనీ వారికి దూరం చేస్తున్నారని తెలుసా అని ప్రశ్నిస్తున్నారు నిపుణులు..

◆. ఏ తల్లిదండ్రులైనా తాము పడిన కష్టం తమ పిల్లలు పడకూడదనుకోవడం సహజమే. అలాగని వాళ్లకు కష్టం తెలియకుండా చేయడం వల్ల వారి భవిష్యత్తుని ప్రమాదంలో పడేస్తున్నారని గ్రహించాలి. దీనివల్ల నిజంగా వారికి ఏదైనా సమస్య వచ్చినప్పుడు పరిష్కరించుకునే విధానం తెలియక కంగుబాటుకు గురవుతారు. అందుకే, తమ పనులు తాము చేసుకోవడం, ఇతరులకు సాయం చేయడం వంటివి జీవనశైలిలో భాగం చేయాలి.

◆.. ఇంటి పనుల్లో సాయం చేయడం అంటే.. ఆరికి బాధ్యత అలవాటు చేయడం,వారి వయసుకి, శారీరక సామర్థ్యానికి తగ్గట్లు తమ గదిని శుభ్రంచేసు కోవడం, మొక్కలకు నీళ్ల పోయడం, దుకాణానికి వెళ్లడం, కడిగగిన గిన్నెలు సర్దడం వంటివన్నీ ఈ తరహానే.



◆.. ఏ ఫలితం కూడా ఊరకనే రాదు. పెద్దలుగా మీకు ఆ విషయం తెలిసి ఉండొచ్చు. పిల్లలకీ నేర్పించండి. వాళ్ల కోరుకున్నవీ, లేనివీ మీరు మీ స్థాయికి తగ్గట్లు తెచ్చివ్వడం గొప్ప విషయమే అయినా వాటి విలువా వారికి తెలియాలి. ఏదైనా సంపాదించాలంటే బోలెడంత శ్రమిస్తేనే కానీ సాధ్యంకాదనే విషయాన్ని ఆచారణలో చూపించాలి. అప్పుడే జీవితంలో కష్టసుఖాలను అర్థం చేసుకుని అడుగులు వేస్తారు.

◆. పిల్లలకి ఎంత సేపూ నాది అనే భావనే కాదు.చుట్టూ ఉన్న ప్రపంచంతోనూ సంబంధాలు ఏర్పరచండి. ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం, తోటివారితో వస్తువుల్నీ, పుస్తకాల్నీ పంచుకోవడం, స్నేహితులతో కష్టసుఖాలను షేర్ చేసుకోవడం వంటివన్నీ వారికి సామాజిక చొరవను అలవరుస్తాయి. ◻

## సాధనం చిన్నది.. సాయం పెద్దది



ఘాటైన పరిమళాలు వెదజల్లే వెల్లుల్లిని అనేక వంటల్లో ఉపయోగిస్తాం. వీటిని వంటకు అనుకూలంగా మెదిపేందుకు వీలుగా ఉండే పరికరం మాన్యువల్ గార్లికన గ్రైండర్. అతి తక్కువ బరువుతో, ఆకర్షణీయంగా కనిపించే ఈ సాధనానికి కరెంట్‌తో పని లేదు. దీంతో వెల్లుల్లి మాత్రమే కాదు పండ్లు, అల్లం, ఉల్లి టొమాటోలు ఇలా అన్నిటికి ఉపయోగించ వచ్చు. ఈ చిన్ని సాధనం వంటలో ఎంతో సాయం చేస్తుంది. సిలికాన్ బేస్ వల్ల స్థిరంగా ఉం టుంది. ఎక్కువ కాలం మన్నుతుంది. ◻

## ఔషధాల తమలపాకు

**ఇంట్లో జరిగే పూజలు, శుభకార్యాలకు, ముత్తైదువులకు వాయనమివ్వడానకి..పూలు పండ్లతో పాటుఎకునకవగా ఉపయోగించేది తమలపాకులే. ఇలా శుభప్రదంగా వాడే తమలపాకులు కొన్ని రకాల అనారోగానయల్నీ దూరం చేస్తాయంటున్నారు నిపుణులు. ఇందుకు వీటిలోని ఔషధ గుణాలే కారణమట!**

✦ కొంతమది తమలపాకులను రోజూ నములుతుంఆరు. దీనివల్ల శరీరంలో ఏవైనా ఆరోగ్య సమస్యలుంటే వెంటనే తొలగిపోతాయి. పెద్ద కప్పు నీటిలో కొన్ని తమలపాకులు వేసి నీళ్ల సగమయేనయంత వరకు మరిగించాలి. ఈ నీటిని ప్రతి రోజూ తాగడం వల్ల వివిధ రకాల అనారోగ్యాలు దూరమవుతాయి.

2. ఇవి నోటి దుర్వాసనను దూరం చేస్తాయి. అలాగే చిగుళ్ల నుంచి వచ్చే బ్లీడింగ్‌ని ఆపి.. దంతాలను దృఢపరిచే గుణం తమలపాకులకు ఉంది. ✦ చర్మంపై అలర్జీ, దురద..మొదలైన సమస్యలను కూడా తమలపాకులు దూరం చేస్తాయి. వీటిలో ఉండే యాంటీసెప్టిక్ గుణాలే ఇందుకు కారణం.

✦. బాలింతల రొమ్ముల్లో పాలు గడ్డకట్టుకునేపోవడం వల్ల భరించలేని నొప్పి వస్తుంది. ఈ సమయంలో తమలపాకులను కొద్దిగా వేడి చేసి ఛాతీ పైన ఉంచితే సత్వర ఉపశమనం కలుగుతుంది. ✦. తమల పాకుల్ని నమిలి, ఆ రసాన్ని మింగడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. అందుకే భోజనం చేశాక తాంబూలం వేసుకోవడం మంచిదంటారు. ✦. గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో తమల పాకులు ఎంతగానో మేలు చేస్తాయి. ఛాతీలో నొప్పి, గుండెలో మంట. మొదలైన సమస్యలతో బాధపడేవారు తమలపాకుల రసాన్ని తాగితే ఉపశమనం లభిస్తుంది. ✦. వెన్నునొప్పితో బాధపడేవారు. తమలపాకులకు కొద్దిగా నూనె రాసి వెన్నునొప్పి ఉన్నచోట మర్ధన చేస్తే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ◻

## ఉద్యోగంలో ఎదగాలా?

**ఉద్యోగం ఆర్థిక వెసులుబాటు కలిగిస్తుంది.** ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. సంతోషాన్నీ, సంతృప్తినీ ఇస్తుంది. గుర్తింపు తెచ్చిపెడుతుంది. ఇన్ని లాభాలు చేకూర్చే ఉద్యోగంలో ఉన్న స్థితిలోనే ఉండిపోలేం కదా! మరింత ఉన్నతి సాధించే క్రమంలో ఈ సూత్రాలు పాటించమంటున్నారు కెరియర్ కౌన్సెలర్లు..

తోటి ఉద్యోగులు మీలాగే ఉండాలని ఆశించొద్దు. ఒకరికి సలహాలివ్వాలని చూడొద్దు. మంచికి పోయినా పెదార్థాలు తీసేవారు ఉంటారని గుర్తుంచుకోండి. మీ వరకూ మీరు ఎంత నాణ్యమైన ఉత్సాదకతను ఇవ్వగలరో ఆలోచించి ప్రణాళితో, నిబద్ధతతో పని చేయండి. . ఏ రంగంలోనయినా ప్రోత్సహించి సాయం అందించేవారితోపాటు నిరుత్సాహపరుస్తూ అవరోధాలు కలిగించేవారూ ఉంటారు. అలాంటివారి మీద కోపతాపాలు వద్దు. అప్రమత్తంగా ఉంటూ లక్ష్యం దిశగా సాగండి. ఉద్యోగం ఇష్టంగా కాకుండా భారంగా అనిపించిందంటే ఎదుగుదల మీద ధ్యాస తగ్గుతుంది. శ్శారీరక, మానసిక ఆరోగ్యమూ దెబ్బతినే ప్రామాద ఉంది. కనుక చేసే పనుల్లో ఎప్పటికప్పుడు సులవైన మర్గాలుకనిపెట్టండి. ◻

## ఆ క్షణం ఆగితే చాలు !

జీవనశైలి మారింది. హార్మోనుల్లో అసమతుల్యత, పిసిఓడి వంటి సమస్య లొచ్చాయి. అంటుంటాం కదా! వీటనిననంటికీ ప్రధానకారణం మనం తినే తిండి కూడా. క్లిక్ దూరంలో కోరు కున్న ఆహారాన్ని అరచేతికి అందిస్తోంది. ఇంకేం. సోషల్‌మీడియా తిరగేస్తూ నోరూరించే వంటకం కనిపించినా.. బోర్ కొడుతోంది అనిపించినా వర్చువల్ కిచెన్ కేసి చూసేస్తున్నాం. పగలు, అర్థరాత్రి అన్న తేడా లేకుండా కావాల్సినవన్నీ తెప్పించేసుకుని సంతోష పడిపోతున్నాం. కానీ ఇలా నోరూరినా.. బోర్‌కొట్టినా వేళకాని వేళల్లోనూ తెప్పించుకుని తింటే బరువు పెరగడమే కాదు.తీవ్ర అనారోగ్య సమస్యలూ వస్తాయి. ఇటీవల 'హౌ ఇండియా ఈట్స్' పేరుతో ఓ పరిశోధన జరిగింది. దానిలో ఎనీటైమ్ బింజింగ్.. అదేదండీ ఏ సమయంలోనైనా కావాల్సినని తినేయడం పెరిగిందట. ఇక ఇప్పుడు బ్రంచ్, ఈవెనింగ్, లేట్‌నైట్ స్నాక్, స్మాల్, బిగ్ క్రేవింగ్స్ అంటూ ఎన్నో పేర్లు పెట్టుకుని మరీ రుచులను ఆస్వాదించేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ యేడు ఇలా తినడం మరీ పెరిగిందట. ఇక అనారోగ్యాలు రాకుండా ఎలా ఉంటాయి చెప్పండి?కాబట్టి,పీరియడ్‌కదా.. చాక్లెట్ తినాలనుంది. బిర్యానీ తిని చాలా రోజులైంది. అబ్బా.. ఈ వీడియోలో ఆ వంటకం ఎంత బాగుందో అంఊ వేళ కాని వేళల్లో తింటూ పోయారో మీకే హాని. అందుకే తినాలి అనిపించగానే ఫ్రిజ్ వంకో..ఫుడ్ డెలివరీ యాప్‌ల వంకో చూస్తే మనసు కట్టడి చేసుకోండి. ఆ క్షణం ఓపిక పడితే.. ఇవన్నీ దూరమవుతాయి. ◻





### జూనియర్ వరల్డ్ ఛాంపియన్ పతకాల పట్టికలో

# భారత్ అగ్రస్థానం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) షూటింగ్ జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ యువ షూటర్లు పతకాల పంట పండించారు. దీంతో పతకాల పట్టికలో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఖాతాలో మొత్తం 24 పతకాలు జమఅయ్యాయి. ఇందులో 13 స్వర్ణ పతకాలు, 3 రజత పతకాలు, 8 కాంస్య పతకాలు ఉన్నాయి. ఆంధ్రా కుర్రాడు నెలవెల్లి ముఖేశ్ పలు ఈవెంట్లలో పాల్గొని ఏకంగా 8 పతకాలను ఒక్కడే సాధించడం విశేషం. తదుపరి రెండవ స్థానంలో 13 పతకాలతో ఇటలీ, మూడవ స్థానంలో 10 పతకాలతో నార్వే ఉన్నాయి. కాగా పెరూలోని లిమాలో జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ టోర్నీ ఆఖరి రోజు పురుషుల 50 మీటర్ల పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో దీపక్ దలాల్, కమల్‌జీత్, రాజ్ చంద్రతో కూడిన భారత్ త్రయం స్వర్ణ పతకం సాధించింది. ఫైనల్లో ఈ ముగ్గురూ 1,616 పాయింట్లు స్కోరు చేస అగ్రస్థానంలో నిలిచారు. కాగా మహిళ 50 మీటర్ల పిస్టల్ ఫైనల్‌లో పరిషా గుప్తా రజత పతకాన్ని దక్కించుకోగా, టీమ్ ఈవెంట్‌లో సెజల్ కాంబ్లీ, కేతన్, కనిష్క, దాగర్ సైతం రతజం నెగ్గింది. మిక్స్‌డ్ టీమ్ ట్రాప్ కాంపిటేషన్‌లో శార్దూల్, సబీర కాంస్యం సాధించారు.

# హాంకాంగ్ సిక్సెస్ టోర్నీకి సిద్ధం

### నవంబరు 1 నుండి క్రికెట్ మ్యాచ్‌లు

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మకమైన హాంకాంగ్ సిక్సెస్ టోర్నీ-2024కు రంగం సిద్ధమైంది. నవంబరు 1వ తేదీ నుండి ప్రారంభమై మూడు రోజుల పాటు జరగనున్నాయి. హాంకాంగ్ వేదికగా జరగనున్న హాంకాంగ్ సిక్స్‌ల క్రికెట్ టోర్నీలో భారత్, పాక్ జట్లు పాల్గొననున్నాయి. ఈ విషయాన్ని క్రికెట్ హాంకాంగ్ చైనా అధికారికంగా ప్రకటించింది. ఇక హాంకాంగ్ క్రికెట్ సిక్సెస్ అనేది అంతర్జాతీయంగా అత్యంత గుర్తింపు పొందిన ప్రతిష్టాత్మక టోర్నమెంట్. 1992లో ఈ టోర్నీని ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో భారత్ చివరిసారిగా 2005లో పాల్గొననుంది. టీమిండియా తరుపున సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ వంటి దిగ్గజ ఆటగాళ్లు ప్రాతినిధ్యం వహించారు. సంవత్సరాలుగా జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, ఇంగ్లండ్ అత్యంత విజయవంతమైన జట్లుగా ఉన్నాయి. ఈ దేశాల క్రికెట్ జట్లు ఒక్కొక్కటి ఐదు సార్లు టైటిల్‌ను గెలుచుకున్నాయి. టైటిల్ రేసులో మొత్తం 12 జట్లు తలపడనున్న ఈ టోర్నీ నవంబరు 1 నుండి 3వ తేదీ వరకూ జరుగుతాయి. ఉదయం 8.30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ మ్యాచ్లఉ జరగనున్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ హాంకాంగ్ లోని టిన్ క్వాంగ్ రోడ్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. కాగా ఈ టోర్నీ కోసం పాకిస్థాన్ ఇప్పటికే తమ జట్టును ప్రకటించింది. ఆసిఫ్ అలీతో పాటు, ఏడుగురు సభ్యులు గల పాక్ జట్టుకు ఆల్ రౌండర్ ఫహీమ్ అష్రఫ్ నాయకత్వం వహించనున్నాడు. ఇక ఐదు ఓవర్లు సాగే ఈ మ్యాచ్‌లో ఒక్కో జట్టులో ఆరుగురు ఆటగాళ్లు ఉంటారు. వికెట్ కీపర్ మినహా ప్రతీ ఆటగాడు తప్పనిసరిగా ఒక ఓవర్ బౌలింగ్ చేయాలి. ముఖ్యంగా ఈ హాంకాంగ్ సిక్స్‌ల క్రికెట్ టోర్నీ లో ఆల్ రౌండర్లదే కీలక పాత్ర.

# పడిపోయిన రన్ రేట్

### పాక్‌పై గెలిచినా మైనస్‌తో చివరి స్థానమే

### భారత్ మహిళా టీమ్ సెమీస్‌కు చేరేనా?

ఆట




**ఢిల్లీ:** ఐసీసీ మహిళా టీ20 వరల్డ్ కప్ టోర్నీలో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 58 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. దీంతో నెట్ రన్ రేట్ -2.90తో చివరి స్థానానికి పడిపోయింది. ఇక ఈ వరల్డ్ కప్ 7వ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై 6 వికెట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసినప్పటికీ, నెట్ రన్ రేట్‌ను మెరుగు పరచడంలో హర్మన్ ప్రీత్ సేన విఫలమైంది. నెట్ రన్‌రేట్ మైనస్ కావడమే ఇందుకు ప్రధాన కారణం. భారత్ మహిళా జట్టు నెట్ రన్ రేట్-1.217తో పాయింట్ల పట్టికలో ప్రస్తుతం 4వ స్థానంలో కొనసాగుతోంది. పాకిస్థాన్ మహిళల జట్టు నిర్దేశించిన 106 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా 11 ఓవర్లలో ఛేదిస్తే +0.084 నెట్ రన్ రేట్ వచ్చేది. కానీ హర్మన్ ప్రీత్ సేన నెమ్మదిగా బ్యాటింగ్ చేయడం భారత్‌కు శాపంగా మారింది. ఎందుకంటే టీమిండియాకు ఇంకా రెండు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. మంచి నెట్ రన్‌రేట్‌తో ఈ రెండు మ్యాచ్‌ల్లో టీమిండియా గెలవాల్సి ఉంటుంది. ఒకవేళ కష్టపడి రెండు మ్యాచ్‌ల్లోను గెలిచినా సెమీ ఫైనల్‌కు వెళ్లడం అనుమానమే. ఎందుకంటే టీమిండియా ఉన్న గ్రూప్-ఎ లోని ఇతర జట్లు మెరుగైన నెట్ రన్ రేట్‌ను గలి ఉండడమే కారణంగా చెప్పవచ్చు. ఇక్కడ గ్రూప్-ఎలోని న్యూజిలాండ్ మహిళా జట్టు +2.900 రన్ రేట్‌తోను, ఆస్ట్రేలియా మహిళా టీమ్ +1.908 రన్ రేట్‌తోనూ, పాకిస్థాన్ మహిళా జట్టు +0.555 రన్ రేట్‌తోను వరుసగా మూడు స్థానాల్లో ఉన్నాయి. ఈ జట్లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా తదుపరి మూడు మ్యాచ్‌లలో రెండు గెలిస్తే 6 పాయింట్లు పొందుతాయి. దీని ద్వారా మంచి నెట్ రన్ రేట్‌తో సెమీ ఫైనల్స్‌లోకి ప్రవేశించే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పరిస్థితుల్లో టీమిండియా శ్రీలంక, ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌ల్లో గెలవడంతో పాటు, నెట్ రన్ రేట్ భారీగా పెంచుకోవడం తప్పనిసరి అయింది. లేకపోయినట్లయితే టీ20 వరల్డ్ కప్ టోర్నీ సెమీ ఫైనల్స్ రేసు నుండి భారత్ మహిళా జట్టు తప్పుకోవాల్సి ఉంటుంది.



# తొలి టెస్ట్‌లో ఇంగ్లండ్‌పై పాక్ భారీ స్కోర్

**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో పాకిస్తాన్ భారీ స్కోర్ చేసింది. మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా ముల్తాన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ మంచి స్కోర్‌ను సాధించింది. అబ్దుల్లా షఫీక్ 102 పరుగులు, షాన్ మసూద్ 151 పరుగులు, అఘా సల్మాన్ 104 పరుగులు చేసి నాటౌట్‌గా సెంచరీలతో కదం తొక్కడంతో పాక్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 556 పరుగులు చేసి తదుపరి ఆలౌట్ అయింది. షాద్ షకీల్ 82 పరుగులు చేసి కొద్దిలో సెంచరీ అవకాశాన్ని చేజార్చుకోగా, సైమ్ అయూబ్ 4 పరుగులు, బాబర్ అజమ్ 30 పరుగులు, నసీం షా 33 పరుగులు చేయగా, మొహమ్మద్ రిజ్వాన్ ఒక్క పరుగు కూడా చేయలేదు. అలాగే అమెర్ జమాల్ 7 పరుగులు, షాహీన్ అఫ్రిది 26 పరుగులు, అబ్రార్ అహ్మద్ 3 పరుగులు చేసి ఔటయ్యారు. ఇక ఇంగ్లండ్ బౌలర్లలో జాక్ లీచ్ 3 వికెట్లు పడగొట్టగా, గస్ అట్కిన్సన్ 2 వికెట్లు, బ్రైడన్ కార్స్ 2 వికెట్లు దక్కించుకున్నారు. రెండో రోజు మూడో సెషన్‌లో తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఆదిలోనే కెప్టెన్ ఓలీ పోప్ వికెట్‌ను కోల్పోయింది. పోప్ ఖాతా తెరవకుండానే నసీం షా బౌలింగ్‌లో అమెర్ జమాల్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. 1.3 ఓవర్ల అనంతరం ఇంగ్లండ్ స్కోర్ 1 వికెట్ నష్టానికి 7 పరుగులుగా ఉంది. జాక్ క్రాలే 4 పరుగులు, జో రూట్ 3 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు.

### నేషనల్ క్రికెట్ టి10 లీగ్‌లో..

# టెక్సాస్‌పై చికాగో జయభేరి


### సంచలన ఇన్నింగ్స్ చేసిన ఊతప్ప

**ఢిల్లీ:** నేషనల్ క్రికెట్ టీ10 లీగ్-2024లో టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 22 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా 27 బాల్స్ ఎదుర్కొని 5 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 66 పరుగులు సాధించాడు. ఈ క్రమంలో అతడి స్ట్రైక్ రేట్ 244.44గా నమోదైంది. అమెరికా వేదికగా జరుగుతున్న ఈ టీ10 లీగ్‌లో యాక్టివ్ క్రికెటర్లతో పాటు, రిటైర్డ్ ప్లేయర్లు కూడా పాల్గొంటున్నారు. టైటిల్ కోసం ఆరు జట్లు పోటీపడుతున్న ఈ పొట్టి లీగ్‌లో రాబిన్ ఊతప్ప చికాగో జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో టెక్సాస్ గ్లాడియేటర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా పరుగుల వర్షం కురిపించాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఊతప్ప ధనాధన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టు కోగా, మరో ఓపెనర్ క్రిస్ లిన్ సైతం 23 బంతుల్లోనే 3 ఫోర్లు, 7 సిక్స్‌ల సాయంతో 60 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. వీరితో పాటు, మైక్ లూయిస్ 10 బంతుల్లోనే 34 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, నిర్ణీత 10 ఓవర్లలో చికాగో కేవలం 2 వికెట్లు నష్టపోయి 173 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో టెక్సాస్ గ్లాడియేటర్‌కు డేవిడ్ మలన్ శుభారంభమే అందించాడు. 16 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 35 పరుగులు చేశాడు. మిగిలిన వాళ్లలో జేమ్స్ పుల్లర్ 13 బంతుల్లో 37 పరుగుతో మెరవగా, ఇతరుల నుండి సహకారం లభించ లేదు. దీంతో 10 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి టెక్సాస్ గ్లాడియేటర్ కేవలం 132 పరుగులే చేయగలిగింది. ఫలితంగా చికాగో 41 పరుగుల తేడాతో జయభేరి మోగించింది.





# తగ్గిద్దామా? వద్దా?

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపిసి) సమావేశం సోమవారం ప్రారంభమైంది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కమిటీ రెపోరేటును తగ్గించాలా? వద్దా అనే నిర్ణయంపై ఈ సమావేశంలో స్పష్టత రానుంది. కమిటీ తీసుకునే నిర్ణయాలను గవర్నర్ శక్తికాంతదాస్ ఈ నెల 9న వివరిస్తారు. కమిటీ కీలక వడ్డీరేట్లను యథాతథ స్థితిలోనే కొనసాగించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం, దాంతో పొంచిఉన్న ద్రవ్యోల్బణం భయాలు ఇందుకు ప్రధాన కారణమని చెబుతున్నారు. అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడరల్ రిజర్వ్, యూరోపి యన్ సెంట్రల్ బ్యాంకులు సరళతర రేటు విధానాన్ని అనుసరి స్తున్నప్పటికీ, దేశీయంగా ఆర్‌బిఐ ఆ తరహా నిర్ణయాలు తీసు కోక పోవచ్చని నిపుణుల అంచనా. 2023 ఫిబ్రవరి నుంచి ఆర్‌బిఐ యధాతథంగా 6.5శాతం రెపో రేటును కొనసాగి స్తోంది. పరిస్థితులు అను కూలిస్తే, డిసెంబర్‌లో జరిగే ఎంపిసి సమావేశంలో రేటు తగ్గింపు ఉండవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఆర్‌బిఐ తాజా ద్రవ్య పరపతి విధాన కమిటీని ప్రభుత్వం ఈ నెలారంభంలో పునర్‌వ్యవస్థీ కరించిన సంగతి తెలిసిందే. ఎక్స్‌టర్నల్ సభ్యులుగా రామ్ సింగ్, సౌగత భట్టాచార్య, నగేష్ కుమార్‌లను కేంద్రం ఈ నెల ప్రారంభంలో నియమించింది. పదవీ కాలం ముగిసిన అషిమా గోయల్, శశాంక్ భిడే, జయంత్ ఆర్ వర్మ స్థానంలో వీరి నియామకం జరిగింది. గత ద్వైమాసిక సమావేశాల్లో అషియా గోయల్, జయంత్ ఆర్ వర్మలు రేటు తగ్గింపునకు ఓటు వేసిన విషయం తెలిసిందే. తాజాగా నియమితులైన వారితో పాటు కమిటీలో అంతర్గత సభ్యులుగా గవర్నర్ శక్తికాంతదాస్, డిప్యూటీ గవర్నర్ మైఖేల్ దేబబ్రత పాత్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ రంజన్‌లు ఉన్నారు.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 8:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుస నష్టాల నుంచి గట్టెక్కాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, క్రూడాయిల్ ధరలు, చైనా ఉద్దీపన చర్యల వంటి పరిణామాలతో ఆరు రోజులుగా వరుస నష్టాలు చవిచూసిన సూచీలు, తిరిగి లాభాల బాటపట్టాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ వంటి ప్రధాన స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు కలిసొచ్చాయి. సెన్సెక్స్ 25వేల మార్కును అందుకుంది. సెన్సెక్స్ ఉదయం 80,826.56 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత లాభాల బాటపట్టింది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,763.28 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 584.81 పాయింట్లు పెరిగి 81,634.81 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 217.40 పాయింట్ల లాభంతో 25,013.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.96గా ఉంది. అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి వంటి లాభపడ్డాయి. టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్‌సర్వ్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79.33 డాలర్ల వద్ద ఇంట్రాడేలో దాదాపు 600 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ మళ్లీ ట్రేడయింది. బంగారం ఔన్సు 2660 డాలర్ల వద్ద కొనసాగింది.




# హీరో ఐపిఒ ఉపసంహరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ఆటో విడిభాగాల సంస్థ హీరో మోటార్స్ కంపెనీ (హెచ్‌ఎంసి) పబ్లిక్ ఇష్యూ ప్రతిపాదన నుంచి వెనక్కు తగ్గింది. కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి దాఖలు చేసిన ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను తాజాగా ఉపసంహరించుకుంది. ఐపిఒ ద్వారా రూ.900 కోట్లు సమీకరించాలని తొలుత భావించింది. ఇందుకు అనుగుణంగా సెబీకిఆగస్టులో ప్రాథమిక పత్రాలను దాఖలు చేసింది. దీనిలో భాగంగా రూ.500 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయడంతోపాటు మరో రూ.400 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ చేసేందుకు ప్రమోటర్లు ఆసక్తి చూపారు. అయితే కారణం వెల్లడించకుండానే ప్రాస్పెక్టస్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు కంపెనీ తాజాగా తెలియ చేసింది. ఐపిఒలో ఒపి ముంజాల్ హోల్డింగ్స్ రూ.250 కోట్లు, హీరో సైకిల్స్, భాగ్యోదయ్ ఇన్వెస్ట్‌మెంట్స్ రూ.75 కోట్లు చొప్పున షేర్లను ఆఫర్ చేయాలని భావించాయి. కంపెనీ ప్రధానంగా ఆటోమోటివ్ దిగ్గజాలకు హైఇంజినీర్డ్ పవర్‌ట్రయిన్ సొల్యూషన్ల తయారీ, సరఫరాలోఉంది. సమీకృత డయాగ్నోస్టిక్ సేవల కంపెనీ సురక్షా డయాగ్నోస్టిక్ పబ్లిక్ ఇష్యూకి రానుంది. ఇందుకు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి తాజాగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కంపెనీ స్టాక్ ఎక్స్చేంజీల్లో లిస్టింగ్‌కు వీలుగా జులైలోనే ప్రాథమిక పత్రాలను సెబీకి దాఖలు చేసింది. ఐపిఒలో భాగంగా 1.92 కోట్ల ఈక్విటీ షేర్లను కంపెనీ ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు. కంపెనీ జులైలో చేపట్టేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ముసాయిదా ప్రాస్పెక్టస్ ప్రకారం ఐపిఒ నిధులు కంపెనీ ప్రమోటర్లు, వాటాదారులకు అందనున్నాయి. వెరసి కంపెనీకి ఐపిఒ నిధులు లభించవు. కంపెనీ పాథాలజీ, రేడియాలజీ టెస్టింగ్, మెడికల్ కన్సల్టేషన్ సర్వీసులు అందిస్తోంది.




# బివైడి నుంచి 'ఇమ్యాక్స్ 7 ఇవి'


**ముంబై, అక్టోబరు 8:** విద్యుత్ వాహన తయారీ సంస్థ బివైడి ఇండియా (బివైడి ఇండియా) దేశీయంగా మరో విద్యుత్ కారును లాంచ్ చేసింది. గతంలో తీసుకొచ్చిన బివైడి ఈ6కి కొనసాగింపుగా ఇమ్యాక్స్7 ఎంపివిని లాంచ్ చేసింది. దీని ధర రూ.26.90 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. హై ఎండ్ వేరియంట్ ధర రూ.29.90 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. ప్రీమియం, సుపీరియర్ వేరియంట్లలో లభిస్తుంది. రెండు వేరియంట్లలోనూ 6, 7సీట్ల ఆప్షన్‌ను అందిస్తోంది. ప్రీమియం వేరియంట్‌లో 55.4 కిలో వాట్‌అవర్ బ్యాటరీని అమర్చారు. ఇది సింగిల్ ఛార్జ్‌తో 420కిలోమీటర్ల దూరం వెళుతుంది. సుపీరియర్ వేరియంట్ 71.8 కిలో వాట్ అవర్ బ్యాటరీతో వస్తోంది. ఇది సింగిల్ ఛార్జ్‌తో 530 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని కంపెనీ పేర్కొంది. ప్రీమియం వేరియంట్ 163 హెచ్‌పి శక్తిని విడుదల చేస్తుంది. 0-100 కిలోమీటర్ల వేగాన్ని కేవలం 8.6 సెకన్లలో అందుకుంటుందని కంపెనీ పేర్కొంది. రెండు మోడళ్ల టాప్ స్పీడ్ 180 కిలోమీటర్లు అని కంపెనీ తెలిపింది. క్వార్జ్ బ్లూ, హార్బర్ గ్రే, క్రిస్టల్ వైట్, కాస్మోస్ బ్లాక్ రంగుల్లో లభిస్తుంది. ఫీచర్ల విషయానికి వస్తే, ఇందులో 17 అంగుళాల అలాయ్ వీల్స్ ఇచ్చారు. 12.8 అంగుళాల ఫ్లోటింగ్ టచ్ స్క్రీన్ ఉంది. పనోరమిక్ గ్లాస్ రూఫ్, 360 డిగ్రీ కెమెరా, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్.



# వాణిజ్యం


# 100 కోట్ల స్పామ్ కాల్స్‌కు చెక్..

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** భారత్‌లో తొలిసారిగా అందుబాటులోకి వచ్చిన యాంటీ స్పామ్ టెక్నాలజీ (ఎఎస్‌టి) సంచలనం సృష్టిస్తోందని టెలికం కంపెనీ భారతీఎయిర్‌టెల్ తెలిపింది. ఎఎస్‌టి వినియోగంలోకి వచ్చిన మొదటి 10 రోజుల్లో దేశవ్యాప్తంగా కంపెనీ 100 కోట్ల స్పామ్ కాల్స్‌ను గుర్తించి కస్టమర్లను హెచ్చరించింది. స్పామ్ కాల్, ఎస్ఎంఎస్‌ను విశ్లేషించి కస్టమర్‌ను అప్రమత్తం చేయడం ఈ టెక్నాలజీ ప్రత్యేకత. 2 మిల్లీ సెకన్లలో ఈ సొల్యూషన్ 150 కోట్ల సందేశాలను, 250 కోట్ల కాల్స్‌ను ప్రాసెస్ చేస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 12.2 కోట్ల స్పామ్ కాల్స్, 23 లక్షల స్పామ్ సందేశాలను గుర్తించినట్లు ఎయిర్‌టెల్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ సర్కిల్ సిఇఒ శివన్ భార్గవ తెలిపారు. కంపెనీ వినియోగిస్తున్న సాంకేతిక వల్ల స్పామ్ కాల్స్ 97శాతం, స్పామ్ ఎస్ఎంఎస్‌లు 99.5శాతం తగ్గాయని వెల్లడించారు. దేశవ్యాప్తంగా 20 లక్షల స్పామర్స్‌ను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఎఎస్‌టి కచ్చితత్వం 97శాతం ఉందన్నారు. స్పామ్ కాల్స్ సంఖ్య పరంగా భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉందని శివన్ భార్గవ వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా స్పామ్ కాల్స్ కారణంగా ఏడాదిలో 3 బిలియన్ డాలర్ల అంటే రూ.25వేల కోట్లు విలువైన బ్యాంకు మోసాలు నమోదయ్యాయి. 2024 ఏప్రిల్-జులై మధ్య భారత్‌లో రూ.1,720 కోట్ల విలువైన మోసాలు జరిగాయి. సైబర్ మోసాలపై నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో రోజూ సుమారు 7వేల ఫిర్యాదులు నమోదవుతున్నాయి. దేశంలో 60శాతం మంది మొబైల్ యూజర్లకు రోజులో కనీసం మూడు స్పామ్ కాల్స్ వస్తున్నాయి. 87శాతం మంది అవాంచిత ఎస్ఎంఎస్‌లుఅందుకుంటున్నారు. స్పామ్‌ముప్పునకు పరిష్కారం కోసం యేడాదిగా శ్రమించి ఎఎస్‌టినిసొంతంగా అభివృద్ధిచేశాం. 100మందికిపైగా డేటా సైంటిస్టులు నిమగ్నమయ్యారు అని వివరించారు.




# ఓలాకు షోకాజ్ నోటీసులు..

**ముంబై, అక్టోబరు 8:** ఓలా ఎలక్ట్రిక్ సంస్థకు సెంట్రల్ కన్జూమర్ ప్రొటెక్షన్అథారిటీ (సిసిపిఎ) షోకాజ్ నోటీసు జారీచేసింది. నేషనల్ కన్జూమర్ హెల్ప్‌లైన్‌కు ఈ కంపెనీ స్కూటర్లకు సంబంధించి 10వేలకుపైగా ఫిర్యాదులు వచ్చినట్లు సిసిపిఎ తెలిపింది. సర్వీసు లోపాలు, నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య పద్ధతులను అనుసరించడం, వినియోగదారుల హక్కుల ఉల్లంఘన వంటి చర్యలకు పాల్పడుతుందని సంస్థపై ఆరోపణలు వస్తున్నాయి ఈ కంపెనీ స్కూటర్లకు సంబంధించి నేషనల్ కన్జూమర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేసిన వివిధ సమస్యలు, అంశాలపై లేవనెత్తిన ఆందోళనలను పరిష్కరించడానికి సిసిపిఎ 15 రోజుల గడువు ఇచ్చింది. ఏ కంపెనీ అయినా కస్టమర్లకు సరైన సర్వీసు అందించకపోతే దానికి ఆదరణ తగ్గుతుంది. ఫలితంగా కంపెనీకి కస్టమర్లు తగ్గి రెవెన్యూ దెబ్బ తింటుంది. కంపెనీలకు అతీతంగా ప్రతి సంస్థ స్పందించి కస్టమర్లకు మెరుగైన సర్వీసులు అందించాలని పలువురు కోరుతున్నారు. ఇటీవల ఓలా ఎలక్ట్రిక్ సిఇఒ భవిష్ అగర్వాల్, కమెడియన్ కునాల్ కమ్రా మధ్య మాటల యుద్ధం సాగింది. సోషల్ మీడియా వేదికగా ఒకరిపైఒకరుకామెంట్లు, ప్రతికామెంట్లతో మాటల దాడి చేసుకున్నారు. ఓలా ఎలక్ట్రిక్ సర్వీసె సెంటర్ ముందు పోగైన వాహానాల ఫోటోను షేర్ చేస్తూ కమ్రా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టడంతో వాగ్వాదం ప్రారంభమైంది. కస్టమర్ల ఇబ్బందులను తెలియ చేస్తూ కమ్రా పెట్టిన పోస్టుకు ఇది పెయిడ్ పోస్టు అని అగర్వాల్ బదులివ్వడంతో నెటిజన్లు తీవ్రంగా స్పందించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.